సూక్తులు

# అమృత బిందువులు



ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్
www.freegurukul.org


సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజి
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస
అమ్మ శారదా దేవి
గురు వివేకానంద
గురు సాయిబాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళ స్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

Free Gurukul

"ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్" ద్వారా విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందించే సేవా కార్యక్రమంలో బాగంగా ఈ పుస్తకాన్ని ఆర్కైవ్ వెబ్ సైట్ నుంచి సేకరించి అందిస్తున్నాము. ఇందుకు మేము వారికి కృతజ్ఞత తెలియచేసుకుంటున్నాము.

సాయి రామ్ వారి సేవల విస్తరణలో బాగంగా ఈ ఫౌండేషన్ స్థాపించబడినది. ఈ స్వచ్ఛంద సంస్థ ద్వారానే అన్ని సేవలు అందించబడును. ఇటువంటి పుస్తకాలు మీరు వ్రాసినట్లయితే (లేక) సేకరిస్తే మాకు తెలియచేయండి. మేము ప్రతి విద్యార్థికి ఉచితంగా అందేలా చేస్తాము, తద్వారా ఉన్నత విలువలు, నైపుణ్యాలు కలిగిన విద్యార్థులను మన దేశానికి అందించవచ్చు. మాతో కలిసి నవ భారత నిర్మాణ కార్యక్రమంలో పనిచేయుటకు, భాగస్వామ్యం అగుటకు ఆసక్తి ఉంటే సంప్రదించగలరు.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) ఆర్కైవ్ వారి వెబ్ సైట్: https://archive.org
2) ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ వెబ్ సైట్ : www.freegurukul.org
3) సాయి రామ్ వెబ్ సైట్ : https://sites.google.com/site/sairealattitudemanagement
4) మొబైల్ ఆప్: Free Gurukul

గమనిక: భక్తి,జ్ఞాన,ధర్మ ప్రచారార్ధం ఉచితంగా eBook రూపంలో ఆర్కైవ్ వారి సహాయంతో ఇవ్వడం జరిగింది. ఇది లాభార్జన దృష్టిలేని ఉచిత సేవ. ఈ సేవలో అంతర్జాలంలోని(ఇంటర్నెట్) లైసెన్సు / కాపీరైటు అభ్యంతరాలు లేనివి అనుకొన్న పుస్తకాలను గ్రహించటం జరిగినది. అనుకోకుండా ఏవైనా అభ్యంతరకరమైనవి ఉన్నచో మాకు తెలుప మనవి, వాటిని తొలగించగలము అని మనవి చేసుకొంటున్నాము.

Website: www.freegurukul.org Mobile App: Free Gurukul email: support@freegurukul.org
Facebook: www.facebook.com/freegurukul Helpline/WhatsApp: 9042020123


" మన లక్ష్యం: విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య అనేది ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందరికి అందించబడాలి "

ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ – Free Gurukul Education Foundation

సర్వం పరమాత్మ పాద సమర్పణమస్తు

స్క్రైబ్డ్ వారి వెబ్ సైట్:

http://www.scribd.com



# అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్న్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.




రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

# అమృత బిందువులు



శ్రీ శుకబ్రహ్మాశ్రమము,

శ్రీ కాళహస్తి.

1989 [వెల: రూ. 12-00

# అమృత బిందువులు

"BE FEARLESS"

అనువాదకులు :

శ్రీ విద్యాప్రకాశానందగిరి స్వాములవారు


శ్రీ శుకబ్రహ్మాశ్రమము,

శ్రీ కాళహస్తి.

1989 [వెల: రూ. 12-00

రెండవ కూర్పు వరకు 5000 ప్రతులు
మూడవ కూర్పు — 5000 "
1989 ———
10,000 "

కాపీరైటు రిజిష్టర్డు

ప్రతులకు :
మేనేజరు, Phone : 239
శ్రీ శుకబ్రహ్మాశ్రమము,
శ్రీ శుకబ్రహ్మాశ్రమము పోస్టు,
శ్రీ కాళహస్తి, (చిత్తూరు జిల్లా), (ఆం. ప్ర.)
Pin : 517 640

ముద్రణ :
శ్రీ కృష్ణచిత్ర ప్రింటర్స్,
4, వాగేశ్వరరావు రోడ్,
టి. నగర్, మద్రాసు - 600 017.
ఫోన్ : 44 12 86

# విషయసూచిక

| | పేజీ |
|---|---|
| దివ్యసూక్తులు | 2 |
| సుభాషితములు | 141 |
| సదుపదేశములు | 207 |
| విజ్ఞాన తరంగములు | 245 |

# దినచర్య

1. ఉషఃకాలముననే నిద్ర లేవవలెను, లేవగనే దైవ ప్రార్థన చేయవలెను.
2. స్నానానంతరము జపము, పారాయణము, ధ్యానము మొదలగునవి ఆచరించవలెను.
3. అనుష్ఠానము చేయనిదే భుజింపరాదు.
4. వ్యవహారమునందు అధర్మమునకు, అవినీతికి తావొసంగరాదు.
5. ప్రియముగను, మితముగను మాట్లాడవలెను.
6. ప్రాణికోట్లకు హితమొనర్చవలెను. అపకారము చేయరాదు.
7. కష్టసుఖములందు సమబుద్ధి గలిగియుండవలెను.
8. సత్సాంగత్యమును అవలంబించవలెను.
9. రాత్రి పరుండుటకు ముందుగా మరల దైవప్రార్థన చేయవలెను.
10. చేసిన తప్పులకై పశ్చాత్తాపపడి ఇకమీదట వానిని చేయరాదు.
11. సాత్త్విక, మితాహారమును సేవించుచు, ఆరోగ్య సూత్రములను జాగ్రత్తగ పాటించుకొనవలెను.
12. తన నిజస్వరూపమగు ఆత్మనుగూర్చి చింతన చేయుచుండవలెను.



## ESSENCE OF ALL RELIGIONS

(Swamy Vivekananda)

Each soul is potentially Divine. The goal is to manifest this divine within, by controlling nature, external and internal. Do this either by work or worship or psychic control, philosophy by one or more or all of these and be free. This is the whole of Religion.

## సర్వమత సారము

—స్వామి వివేకానంద

ప్రతి జీవియు శక్తివంతమైన దివ్యమగు ఆత్మ స్వరూపము. బాహ్య, అభ్యంతర ప్రకృతులను వశపర్చుకొని అట్టి దివ్యత్వమును వ్యక్తపఱచుటయే జీవుని లక్ష్యము. ఇట్టి లక్ష్యమును కర్మచేకాని, లేక ఉపాసనచేగాని లేక మనోనిగ్రహముచే గాని, లేక తత్త్వజ్ఞానముచేగాని, వీనిలో ఒకదానిచేగాని, కొన్నిటిచేగాని లేక అన్నిటిచేగాని సాధించి విముక్తుడవుకమ్ము. సమస్త మతముల యొక్క సారాంశ మిదియే.

Start Early
Drive Slowly
Reach Safely

దైవ సాధన త్వరగా ప్రారంభించుము
శాంతముగ సాధన చేయుము
సురక్షితముగ గమ్యస్థానము (పరమాత్మను) చేరుము

* * *

**A B C of Life**

A - Always ఎల్లపుడు
B - Be ఉండుము
C - Careful జాగ్రత్తగ

**Always be careful**

"ఎల్లపుడు జాగ్రత్తగ నుండుము"
(జీవితముయొక్క ముఖ్య సూత్రము)



Where there is friendship, Enlarge it
Where there is enemity, Remove it
Where there is impurity, Drive it off
Where there is divinity, Accept it

ఎచట మైత్రి యుండునో దానిని వృద్ధి చేయుము
ఎచట విరోధ ముండునో దానిని తొలగించుము
ఎచట అపవిత్రత యుండునో దానిని తరిమి వేయుము
ఎచట దైవత్వ ముండునో దానిని స్వీకరించుము

... ♦ ...

One God - Atman
One Race - Human Race
One Religion - Religion of Truth

ఒకే దేవుడు — ఆత్మ
ఒకే జాతి — మానవజాతి
ఒకే మతము — సత్యమతము

## WATCH

W = Word = Watch your words
A = Actions = Watch your Actions
T = Thought = Watch your Thoughts
C = Character = Watch your Character
H = Heart = Watch your Heart

నీవు ఏమి మాట్లాడెదవో జాగ్రత్తగ కనిపెట్టుచుండుము
నీవు ఏమి చేసెదవో జాగ్రత్తగ కనిపెట్టుచుండుము
నీవు ఏమి ఆలోచించుదువో జాగ్రత్తగ పరీక్షించుము
నీ శీల మెట్లున్నదో జాగ్రత్తగ కనిపెట్టుచుండుము
నీ హృదయ మెట్లున్నదో జాగ్రత్తగ పరీక్షించుము



Do all the good you can
In all the ways you can
In all the places you can
At all the times you can
To all the people you can
By all the means you can
As long as ever you can

మంచి ఎంత చేయగలవో అంత చేయుము
ఎన్ని విధముల చేయగలవో అన్ని విధముల చేయుము
ఎన్ని చోట్ల చేయగలవో అన్ని చోట్ల చేయుము
ఎన్ని సార్లు చేయగలవో అన్ని సార్లు చేయుము
ఎంతమందికి చేయగలవో అంతమందికి చేయుము
ఎన్ని మార్గములద్వారా చేయగలవో చేయుము
ఎంతకాలము చేయగలవో అంతకాలము చేయుము

పట్టుదలయనెడు విల్లునుబూని, జ్ఞానమనెడు వాడి బాణమును సంధించి, వివేకమనెడు కవచమును ధరించి, దృఢచిత్తముతో దుర్గుణములను శత్రువులతో పోరాడి జయించవలయును.

....బుద్ధదేవుడు

త్రాటిని పాముగాభావించి భయపడునట్లు ఆత్మను జీవునిగ, దేహముగ భావించి మనుజుడు భయపడుచున్నాడు. నేను జీవుడను గాను, దేహమును గాను ఆత్మనే–అను జ్ఞానము కలిగినచో నిర్భయుడగును.

....శంకరాచార్యులు

మిమ్ములను ఇతరులు ఏ ప్రకారము చూడవలెనని మీరభిలషించుదురో ఆ ప్రకారము మీరు ఇతరులను చూడుడు. (దయగలిగి వర్తింపుడు).

....ఏసుక్రీస్తు

ఎవడు సత్యప్రవర్తనము, నిరాడంబరత్వము కలిగియుండునో, ఎవడు తన మనోబుద్ధులను భగవంతుని యందు చేర్చి ధ్యానము సల్పుచుండునో అట్టివారిని భగవంతుడు అనుగ్రహించును.

....మహమ్మద్



## UNITY IN DIVERSITY

Find out this one behind the many,
Bodies are many - Self is one ;
Stars are many - Sky is one ;
Nations are many - World is one ;
Religions are many - Truth is one ;
Beings are many - Breath is one ;
Then life shall enjoy peaceful Harmony.

## అనేకమందు ఏకత్వము

శరీరములు అనేకము – ఆత్మ ఒకటే
నక్షత్రములు అనేకము – ఆకాశము ఒకటే
దేశములు అనేకము – భూమి ఒకటే
మతములు అనేకము – సత్యము ఒకటే
ప్రాణులు అనేకము – ప్రాణము ఒకటే

ఈ ప్రకారముగ అనేకమందు ఏకత్వమును వీక్షింపుము. అపుడే జీవితమున శాంతి సుఖములు లభించును.

# రమణ బోధ

(శ్రీ రమణ మహర్షులవారు)

గాఢ నిద్రలోను నీవున్నావు. జాగ్రత్తులోను నీవున్నావు. మనస్సు లేచినచో ప్రపంచము లేచును. మనస్సు అణగినచో ప్రపంచము అణగును. ఈ ప్రకారము లేచునది అణగునది ఆత్మకాదు. ఆత్మలో మనస్సు పుట్టి, పెరిగి, లయించుచున్నది. ఆత్మ అన్నిటికిని మూలమైనది. మనస్సు క్షణక్షణము మారుచుండును. అది అశాశ్వతమైనది. నీవో శాశ్వతుడవు. ఈ ప్రపంచమున ఆత్మ తప్ప అన్యమేమియును లేదు, ఆత్మలో నిలకడ కలిగియుండుటయే నీవు చేయవలసిన పని. మనస్సును లక్ష్యపెట్టకుము. మనస్సునకు మూలమైన ఆత్మను పట్టుకొనినచో మనస్సు దానంతటదియే అదృశ్యమైపోవును.



# ప్రబోధము

(శ్రీ మహర్షి మలయాళ స్వాములవారు)

1. వైరాగ్యమను ప్రమిద, భక్తియను నూనె, చిత్త ఏకాగ్రతయను వత్తి, తత్వవిచారణయను అగ్గిపెట్టె కలిగియుండువారికి జ్ఞానజ్యోతి చక్కగ వెలుగుచుండును.
2. కోపము, అసూయ మున్నగు దుర్గుణములు కలవారి యొక్క అనుష్ఠానములు కళాయిలేని పాత్రలో వండిన పప్పు పులుసువలె వ్యర్థములైపోవును.
3. భగవంతుడొసగిన జీవిత కాలమును ఒక్క క్షణమైనను వ్యర్థపరచక జాగ్రత్త కలిగి ఉపయోగపరచుచుండిన మాత్రమే యీ జన్మలోనే తరించి ఆత్మశాంతిని, దైవప్రాప్తిని పొందగలరు.
4. మనస్సుచేయు చేష్టలను ఏకాంతముగ కూర్చుండి జాగ్రతతో నిరీక్షించుచుండిన మనోజయము త్వరలో సిద్ధించును.
5. దుర్గుణములు మనస్సునందు వచ్చిరాకమునుపే జాగ్రత్తగ కనిపెట్టి వాటిని తరిమివేయవలెను.

Start the day with God
End the day with God
Fill the day with God
This is the way to God

నిద్రలేవకనే దైవప్రార్థన చేయుము
పరుండుటకు ముందుగా దైవప్రార్థనచేయుము
దైవభావముతో రోజంతయు గడుపుము
దేవుని పొందుటకిదియే చక్కని మార్గము

P 3 - Purity, - Patience, - Preservance.
పవిత్రత - సహనము - పట్టుదల
— జీవిత ప్రధాన సూత్రములు

---

Look up - Aim high
ఊర్ధ్వదృష్టి - ఉన్నత లక్ష్యము కలిగియుండుము

---



## THE EXCELLANCE OF GITA
(Mahatma Gandhi)

"When doubts haunt me; When disappointments stare me in the face I turn to Bhagavadgita and find a verse to comfort me and I immediately begin to smile in the midst of overwhelming sorrow. My life has been full of external tragedies and of they had not left any effect on me, I owe it to the teachings of Bhagavadgita."

## గీతా మహిమ
(మహాత్మా గాంధి)

"సంశయములు నన్నావరించినపుడు, నిరాశా నిరుత్సాహములు జనించినపుడు నేను భగవద్గీతను తెఱచి చూచుదును. అందు ఏదోయొక శ్లోకము నన్నూరడించును. తత్ఫలితముగ మహావిపత్కర పరిస్థితియందు గూడ నా ముఖముపై చిరునవ్వు తాండవించుచుండును. నా జీవితములో అనేక ఘోరసంకటములను నేను అనుభవించవలసి వచ్చినను అవి యెవ్వియు నా మనమున లవలేశమైనను అశాంతి కలుగజేయజాలకపోవుట గీతా ప్రభోదముయొక్క సత్ఫలితమే యగును."

# దేవుడనగా ఎవరు?

(స్వామి వివేకానంద)

## WHO IS GOD

The whole universe is a mass of change. But there is one who never changes and that is God.

From whom all beings are projected in whom all return, that is GOD.

The embodiment of freedom, the master of nature is what we call God.

విశ్వమంతయు పరిణామశీలమైయున్నది. కాని ఎన్నడును ఏమాత్రమును పరిణామము నొందని వాడొకడు కలడు. అతడు దేవుడు.

ఎవనినుండి సమస్త భూతకోట్లు ఆవిర్భవించుచున్నవో, తుదకెవనియందవి లయమొందుచున్నవో అతడే దేవుడు.

పరిపూర్ణ స్వతంత్రత కలవాడును, ప్రకృతికి అధిపతియునైన మహాశక్తివంతునే మనము దేవుడనుచున్నాము.



**మహాత్మా గాంధీజీ :** నా చుట్టునున్న ప్రపంచములోని సర్వ చరాచర వస్తువులు పుట్టుట, లయించుట మున్నగు పరిణామములు చెందుతున్నను వీనికాధారమై యెట్టి పరిణామమున్నూ జెందనట్టి చైతన్యశక్తియే దేవుడు. మృత్యు మధ్యమందు అమరత్వమే, అంధకారమున అంతర్జ్యోతియే, అనంత దుఃఖమధ్యమున ఆనందానుభవమే దేవుడు.

భగవంతునియందు నాకు పూర్ణ విశ్వాసము కలదు. నా జీవితములోని అనేక కష్ట సమయములందు దేవుడు నన్ను రక్షించెను. భోజనముచేయుట, నీరు త్రాగుట, కూర్చుండుట మొదలగునవి మన కెట్లు అవసరమో అట్లే పూజ, ప్రార్థన, ధ్యానముకూడ అవసరము. ఇది అంధవిశ్వాసము కాదు. సంపూర్ణమైన సత్యము. స్వానుభవము.

**శ్రీరామకృష్ణ పరమహంస :** అలలకు ఆధారము సముద్రమైనటుల ఈ సగుణ ప్రపంచమునకు ఆధారమైన అనంత చిదాకాశమే, అనంత చిదాత్మయే దేవుడు.

# తత్త్వసారము

(శ్రీ విద్యాప్రకాశానందగిరి స్వాములవారు)

పుణ్యముచే సుఖము
పాపముచే దుఃఖము
జ్ఞానముచే మోక్షము

కలుగునను దైవశాసనమును (Divine Law) బాగుగ గుర్తెఱిగి పాపకార్యములను వదలివైచి పుణ్యమును లెస్సగ సంపాదించవలెను. పుణ్యముచే జ్ఞానము లభించును. జ్ఞానముచే మోక్షము సిద్ధించును.

తాను జడమగు దేహముకాదు
తాను జడమగు మనస్సుకాదు
తాను చైతన్యమగు ఆత్మయే

అను విశ్వాసము కలిగి ఆత్మయందే నిలకడ కలిగి యుండుటకై ప్రయత్నించవలెను.

ఏ కార్యము చేసినను అది జీవితలక్ష్యమగు ఆత్మసాక్షాత్కారమునకు సహాయపడుచున్నదా యని యోచించవలెను.



# Universal Government

## విశ్వ ప్రభుత్వము

| | |
|---|---|
| President | — అధ్యక్షుడు — పరమాత్మ |
| Prime Minister | — ప్రధాని — ఈశ్వరుడు |
| Planning Minisier | — ప్లానింగ్ మంత్రి — బ్రహ్మ |
| Home Minister | — దేశీయాంగ మంత్రి — ఇంద్రుడు |
| Finance Minister | — ఆర్థిక మంత్రి — కుబేరుడు |
| Food Minister | — ఆహారశాఖామంత్రి — వరుణుడు |
| Law Minister | — న్యాయశాఖామంత్రి — యముడు |
| Health Minister | — ఆరోగ్యశాఖా మంత్రి — వాయుదేవుడు |
| Educational Minister | — విద్యాశాఖా మంత్రి — సరస్వతి |
| Radio & Broad-Casting Minister | — రేడియో, సమాచారశాఖా మంత్రి — నారదుడు |

Where there is FAITH there is dovotion.
Where there is DEVOTION there is purity
Where there is PURITY there is God
Where there is GOD there is bliss.

విశ్వాసమున్నచోట భక్తియుండును
భక్తియున్నచోట పవిత్రతయుండును
పవిత్రతయున్నచోట దేవుడుండును
దేవుడున్నచోట పరమానందముండును.

సుఖమును కోరుదువా - శాంతిని బడయుము
శాంతిని కోరుదువా - ఆత్మచింతన చేయుము
ఆత్మచింతన కోరుదువా - నిర్మలబుద్ధిని కలిగియుండుము
నిర్మలబుద్ధిని కోరుదువా - ఇంద్రియ నిగ్రహమును చేబట్టుము

The world is your home
To do good is your religion.

ప్రపంచమే నీ యిల్లు
ఇతరులకు మేలు చేయుటయే నీ మతము



The aim of all religions is the attempt to remove the false 'I' so that the real 'I' the lord will reign.

జీవునిలో అసత్యమగు అహంకారము తొలగినపుడు సత్యమగు దైవము శేషించును. ఇక్కార్యమును సాధించుటయే సమస్త మతములయొక్క ఆశయము.

Leaving off immorality is the way to immortality.

అవినీతిని పోగొట్టుకొనుటయే దేవుని చేరుటకు మార్గము.

## మోక్ష కళ్యాణము

వరుడు - పరమాత్మ
వధువు - జీవుడు
పురోహితుడు - సద్గురువు
తాళి బొట్టు - దైవ చింతన
ఫలితము - జీవబ్రహ్మైక్యము

Know thyself

నీ యథార్థ స్వరూపమగు ఆత్మను తెలిసికొనుము.

Where there is FAITH there is dovotion.
Where there is DEVOTION there is purity
Where there is PURITY there is God
Where there is GOD there is bliss.

విశ్వాసమున్నచోట భక్తియుండును
భక్తియున్నచోట పవిత్రతయుండును
పవిత్రతయున్నచోట దేవుడుండును
దేవుడున్నచోట పరమానందముండును.

సుఖమును కోరుదువా - శాంతిని బడయుము
శాంతిని కోరుదువా - ఆత్మచింతన చేయుము
ఆత్మచింతన కోరుదువా - నిర్మలబుద్ధిని కలిగియుండుము
నిర్మలబుద్ధిని కోరుదువా - ఇంద్రియ నిగ్రహమును చేబట్టుము

The world is your home
To do good is your religion.

ప్రపంచమే నీ యిల్లు
ఇతరులకు మేలు చేయుటయే నీ మతము



The aim of all religions is the attempt to remove the false 'I' so that the real 'I' the lord will reign.

జీవునిలో అసత్యమగు అహంకారము తొలగినపుడు సత్యమగు దైవము శేషించును. ఇక్కార్యమును సాధించుటయే సమస్త మతములయొక్క ఆశయము.

Leaving off immorality is the way to immortality.

అవినీతిని పోగొట్టుకొనుటయే దేవుని చేరుటకు మార్గము.

## మోక్ష కళ్యాణము

వరుడు - పరమాత్మ
వధువు - జీవుడు
పురోహితుడు - సద్గురువు
తాళి బొట్టు - దైవ చింతన
ఫలితము - జీవబ్రహ్మైక్యము

Know thyself

నీ యథార్థ స్వరూపమగు ఆత్మను తెలిసికొనుము.

Fastest off all things - Mind
Best of all things - Good character
Noblest of all things - To know himself
Greatest of all things - Atman

అన్నిటికంటె వేగముగా పోవునది -మనస్సు
అన్నిటికంటె ఉత్తమమైనది -సచ్ఛీలము
అన్నిటికంటె యోగ్యమైనది -తన్ను తెలిసికొనుట
అన్నిటికంటె గొప్పది -ఆత్మ

---

6

# D

Dedication – ఆత్మార్పణము
Devotion – భక్తి
Discipline – క్రమశిక్షణ
Discrimination – విచారణ
Dispassion – వైరాగ్యము
Determination – పట్టుదల
—సాధనకు ఇవి అత్యావశ్యకములు



# ఆహార నియమము

అత్రాహారార్థం కర్మ కుర్యాదనిన్ద్యమ్
కుర్యాదాహారం ప్రాణసంధారణార్థం
ప్రాణాస్సంధార్యా స్తత్వ జిజ్ఞాసనార్థం
తత్త్వం జిజ్ఞాస్యం యేన భూయోనజన్మ
(వసిష్ఠగీత)

ఆహారముకొఱకునింద్యముకానిపదైనపనినిచేసికొనవలెను
జీవించుటకొఱకు మాత్రమే ఆహారమును గైకొనవలెను.
దైవతత్వమును తెలిసికొనుట కొఱకు జీవించవలెను.
మఱలజన్మ లేకుండుటకొఱకు దైవత్వమును
తెలిసికొనవలెను.

తాను భుజించునది —
సాత్త్వికాహారము
మితాహారము
దైవార్పితాహారము
న్యాయార్జితాహారము
—అయివుండవలెను.

భుజించునపుడు ఎవరితోను మాట్లాడరాదు.
దైవభావనతో భుజించవలెను.

Eat to live - Live not to Eat
జీవించుటకై తినుము - తినుటకు జీవించకుము

Fastest off all things - Mind
Best of all things - Good character
Noblest of all things - To know himself
Greatest of all things - Atman

అన్నిటికంటె వేగముగా పోవునది -మనస్సు
అన్నిటికంటె ఉత్తమమైనది -సచ్ఛీలము
అన్నిటికంటె యోగ్యమైనది -తన్ను తెలిసికొనుట
అన్నిటికంటె గొప్పది -ఆత్మ

---

## 6

# D

Dedication — ఆత్మార్పణము
Devotion — భక్తి
Discipline — క్రమశిక్షణ
Discrimination — విచారణ
Dispassion — వైరాగ్యము
Determination — పట్టుదల

—సాధనకు ఇవి అత్యావశ్యకములు



# ఆహార నియమము

అత్రాహారార్థం కర్మ కుర్యాదనిన్ద్యమ్
కుర్యాదాహారం ప్రాణసంధారణార్థం
ప్రాణాస్సంధార్యా స్తత్త్వ జిజ్ఞాసనార్థం
తత్త్వం జిజ్ఞాస్యం యేన భూయోనజన్మ
(వసిష్ఠగీత)

ఆహారముకొఱకు నింద్యముకానిదైనపనిని చేసికొనవలెను
జీవించుటకొఱకు మాత్రమే ఆహారమును గైకొనవలెను.
దైవతత్త్వమును తెలిసికొనుట కొఱకు జీవించవలెను.
మఱలజన్మ లేకుండుటకొఱకు దైవత్వమును
తెలిసికొనవలెను.

తాను భుజించునది —
సాత్త్వికాహారము
మితాహారము
దైవార్పితాహారము
న్యాయార్జితాహారము
—అయివుండవలెను.

భుజించునపుడు ఎవరితోను మాట్లాడరాదు.
దైవభావనతో భుజించవలెను.

Eat to live - Live not to Eat
జీవించుటకై తినుము - తినుటకు జీవించకుము

# దివ్య సూక్తులు

కోపము 4 రకాలు

1. ఉత్తముని కోపము – క్షణకాలము
   (నీటిపై వ్రాతవలె)
2. మధ్యముని కోపము – కొన్ని గంటలు
   (ఇసుకపై వ్రాతవలె)
3. అధముని కోపము 24 గంటలు
   (పలకపై వ్రాతవలె)
4. అధమాధముని కోపము – మరణము వరకు
   (శిలపై చెక్కిన వ్రాతవలె)

నీతి : (కోపమును పారద్రోలుటకు ప్రయత్నించవలెను)

* * *

1. అన్నిటికన్న బరువు – మనస్సులోని దుర్గుణాలు
2. అన్నిటికన్న తేలిక – నిస్సంకల్ప మనస్సు



# ముహూర్తంలేని మృత్యువు

ఆకులు రాలుటకు-ఒక ఋతువు ఉంటుంది
పూవులు వాడిపోవుటకు-ఒక సమయముంది
సూర్యుడు అస్తమించుటకు-ఒక సమయముంది
సూర్యుడు ఉదయించుటకు-ఒక సమయముంది
నక్షత్రాలు మరుగుపడుటకు-ఒక సమయముంది

మృత్యువా! నీ రాక సమయమేదియో తెలియకున్నది. కావున మృత్యువు రాకముందే మృత్యుంజయమగు అమరత్వమును పొందుటకు ప్రయత్నించువారు ధన్యులు.

...♦...

శిష్యుడు: గురువుగారూ! మోక్షానికి చక్కటి ఉపాయం చెప్తారా?

గురువు: ఒకదానిని ఖైదు చెయ్యి – దానిని విడుదల చెయ్యి!

శిష్యుడు: అవేమిటో సెలవిస్తారా?

గురువు: నీ ఇంద్రియాలను ఖైదు చెయ్యి – నీసంపదను విడుదల చెయ్యి.

Reserve unto yourself the power of detaching yourself from everything.

దేనియందు తగుల్కొనక నిస్సంగముగ వ్యవహరించుట అలవాటు చేసికొనవలెను.

...♦...

Mind unemployed is mind unenjoyed.

సోమరి మనస్సునకు సుఖము లేదు.

...♦...

Live in God,
Make others live in God.

దేవునియందు వసింపుము
ఇతరులనుగూడ అట్లు వసించునట్లు చేయుము



రోడ్డు స్థిరం - బండి అస్థిరం
తెరగుడ్డ స్థిరం - బొమ్మ అస్థిరం
నీవు స్థిరం - నీ దేహం అస్థిరం

---

## అసారమందు సారము

అసారే ఖలు సంసారే సారమే తచ్చతుష్టయం
కాశ్యాం వాసః సతాం సంగో గంగాంభః శంభుసేవనమ్.

అసారమైన ఈ ప్రపంచమునందు సారభూతమైనవి నాలుగు కలవు. అవి యేవి యనిన

1. కాశీ నివాసము 2. మహాత్ముల సాంగత్యము
3. గంగాజల సేవనము 4. ఈశ్వర సేవ

---

పుణ్యం చేసకొన్న వారికి గౌరవము లభిస్తుంది
పాపం చేసికొన్న వారికి రౌరవము లభిస్తుంది

Control the sub-conscious, go beyond even consciousness.

మనస్సును నిగ్రహించుము. జాగ్రత్తును దాటి తురీయమందు ప్రవేశించుము. నిస్సంకల్ప స్థితిని బడయుము చిద్రూప ఆత్మయందు నివసింపుము.

---

Censure and praise are mere vibrations of the air.

నిందగాని, స్తుతిగాని వాయువుయొక్క తరంగములు మాత్రమే యని తెలిసికొనుము. (వానిచే ప్రభావితుడవు కాకుము.)

---

An idle man's brain is the workshop of the devil.

సోమరియొక్క మెదడు దయ్యముయొక్క కర్మాగారము.



# లక్ష్యచ్యుతి

లక్ష్యచ్యుతం చేద్యది చిత్తమీషత్
బహిర్ముఖం సన్నిపతేత్తతస్తతః
ప్రమాదతః ప్రచ్యుతకేళి కందుకః
సోపానపంక్తౌ పతితో యథా తథా.

మనస్సు దైవమను లక్ష్యమును మఱచి ఒకింత బహిర్ముఖమైనచో, క్రమ క్రమముగా క్రిందకు దిగజారిపోవు ప్రమాదము కలదు. మేడమెట్లపై ఉన్న బంతి ఒక్క మెట్టు జారినచో క్రమ క్రమముగా ఒక్కొక్క మెట్టు దిగజారి క్రిందకు పడిపోవును గదా!

(కాబట్టి సాధకుడు నిరంతరము బహుజాగరూకుడై దైవమను తన లక్ష్యమును ఏ కాలమందును మఱువక యుండవలెను.)

---

Infinite pleasure cannot be got through the senses.

ఇంద్రియముల ద్వారా అనంతసుఖము పొందబడజాలదు. (ఆత్మస్థితియందే అట్టి సుఖము కలదు.)

శ్లో॥ మృగతృష్ణోపమం వీక్ష్య
సంసారం క్షణభంగురం
సుజనైః సంగతిం కుర్యాత్
ధర్మాయ చ సుఖాయ చ॥

ఈ సంసారము ఎండమావులవలె క్షణభంగురమైనదని తెలిసికొని, ధర్మమునుగూర్చి తెలిసికొనుటకు, పరమ సుఖమునకై మార్గము వెతకుటకు మహాత్ముల సాంగత్యమును గలిగి యుండవలెను.

(చీకటిలో కొట్టుమిట్టాడుచుండువారికి మహాత్ములే శరణ్యులు)

Infinite energy is the birth-right of every man.

అనంతశక్తి ప్రతివానియొక్కయు జన్మహక్కైయున్నది.



# బొమ్మల సేన

1. యథా మృన్మయవేతాలసభా గ్రామ్యస్య భంగదా
యథాభూతార్థ విజ్ఞానాన్మృన్మయ్యేవ న భంగదా.

2. తథా బ్రహ్మమయీ దృశ్యలక్ష్మీ రంగస్య భంగదా
యథాభూతార్థ విజ్ఞానే బ్రహ్మైవాస్తేన భంగదా.

మట్టితో చేయబడిన భేతాళవిగ్రహముల సేన అవి మట్టిమాత్రమేయని తెలియనివారికి భయ, జ్వరాది దుఃఖములను కలుగజేయును. వానిగూర్చిన యథార్థ జ్ఞానము కలవారికి అవి మట్టిగనే కన్పించును. భయాదులను కలుగచేయవు. అట్లే పరమాత్మమయమగు యీ దృశ్యమున్ను అజ్ఞానికి భయమున్ను, దుఃఖమును కలుగజేయుచున్నది. యథార్థజ్ఞానముచే అయ్యది జ్ఞానికి దుఃఖమును కలుగజేయక పరమానందజనకమే యగుచున్నది.

Politics without principles
Wealth without charity
Knowledge wiihout character
Science without humanity
Work without sacrifice
are useless !

సిద్ధాంతములు లేని రాజకీయములు వ్యర్థము
దానధర్మములు లేని డబ్బు వ్యర్థము
సద్గుణములు లేని విద్య వ్యర్థము
మానవత్వము లేని విజ్ఞానము వ్యర్థము
త్యాగము లేని కర్మ వ్యర్థము

Until there is the thirst one cannot get religion.

దైవము కొఱకు పరితపించకుండ యెవరును దైవమును పొందలేరు.



శ్లో॥ విద్యా వివాదాయ ధనం మదాయ।
శక్తిః పరేషాం పరిపీడనాయ।
ఖలస్య సాధోర్విపరీత మేతద్।
జ్ఞానాయ దానాయ చ రక్షణాయ॥

దుష్టునకు విద్య యున్నచో వాదవివాదములు సల్పుచుండును. ధనమున్నచో మదించి పోవుచుండును. బలమున్నచో ఇతరులను బాధించుచుండును.

అదియే విద్య సజ్జనునకున్నచో దాని ద్వారా అతడు జ్ఞానమును సముపార్జించుచుండును. ధనమున్నచో దానధర్మములు నొనర్చుచుండును. బలమున్నచో ఆర్తులను, దీనులను పరిరక్షించుచుండును.

(ఈ ప్రకారముగ ఒకే విద్య, ఒకే ధనము, ఒకే బలము పాత్రతను బట్టి భిన్న భిన్నములుగా ఫలించుచుండును.)

---

Acts speak louder than words
మాటల కంటె చేష్టలు బిగ్గరగా మాట్లాడగలవు.

## అనుపమ సుఖము

యచ్చ కామసుఖం లోకే
యచ్చ దివ్యం మహత్సుఖం
తృష్ణాక్షయ సుఖస్యైతే
నార్హత షోడశీం కలామ్.

ఈ ప్రపంచమునగల కామసుఖముగాని, స్వర్గమునగల దేవతా సుఖముగాని తృష్ణాక్షయము (ఆశారాహిత్యము) వలన లభించు మహాసుఖములో పదునాఱవ వంతునకు కూడ సరితూగదు.

(ఆశలు తొలగినచో మనస్సు లయించును. మనస్సు లయించగా మిగులునది ఆత్మ. అట్టి ఆత్మసుఖమునకు ఏ ఇతర సుఖమున్ను దీటురానేరదు.)

No perfection is going to be attained, one is already perfect.

మోక్షమును క్రొత్తగా పొందుట కాదు. మానవుడు మోక్షస్వరూపుడే అయియున్నాడు.



Truth, purity and unselfishness wherever these are present, there is no power below or above the sun – to crush the possessor there of. Equipped with these. one individual is able to face the whole universe in opposition.

సత్యము, పవిత్రత, నిస్స్వార్థత—అను ఈ సుగుణములు కలవానిని అణగద్రొక్కగల సామర్థ్యము ముల్లోకములందెవనికి లేదు. జగత్తంతయు ఎదురు తిరిగి నిలిచినను యీ సుగుణములు కలవాడు ఒంటరిగా వారినందరిని యెదిర్చి నిలువగలుగును,

If you increase your desires in Arithmetical progression, your miseries will be increased by Geometrical Progression.

నీ కోరికలను ఎంతెంతఅధిక మొనర్చుచుందువో నీ దుఃఖములున్ను రెట్టింపు పెరిగిపోవుచునే యుండును.

All that was good in the past must be preserved and the doors must be kept open for future additions.

భూతకాలపు ఉత్తమ వస్తువును పదిలమొనర్చుకొని, భావికాలపు క్రొత్త క్రొత్త మంచి వస్తువులను దానితో చేర్చుకొనుటకై తలుపులను ఎల్లపుడు తెరచియే యుంచుము.

---

## విచిత్ర కమలము

రామచంద్ర చరణారవిందయో
రంతరంగ చర భృంగలీలయా
తత్ర సన్తి రసాశ్చతుర్విధా
మాకరందరస ఏవ పంకజే.

ఓ మనస్సను తుమ్మెదా! నీవు శ్రీరామచంద్రుని పాదములను కమలములందు తిరుగాడుము. ఆచట ధర్మార్థ కామమోక్షములను నాలుగు విధములైన రసములున్నవి, సామాన్య కమలమునందో మకరంద (తేనె) రసము ఒక్కటియే కలదు.



Heart inspires, head expounds

హృదయము ప్రబుద్ధమొనర్చును, శిరస్సు వివరణము గావించును. (శిరస్సుకంటె హృదయమే ప్రధానము; అది భగవన్నిలయము. కావున దయ, ప్రేమ, కరుణ మొదలగు హార్ధిక గుణములను మనుజుడు చక్కగ అలవాటు చేసికొనవలయును.)

* * *

Sow an action reap a tendency
Sow a tendency reap a habit
Sow a habit reap a character
Sow a character reap a destiny
So destiny is in your own hands.

ఒక కార్యము చేసినచో దానిచే సంస్కారమేర్పడును. సంస్కారముచే అలవాటు బలపడును. అలవాటుచే చరిత్ర ఏర్పడును. చరిత్రచే గమ్యము నిర్ణయింపబడును. కాబట్టి నీగమ్యమునకు నీవే కారకుడవు.

The greatest error, says the Vedanta, is to say that you are weak, that you are a sinner, a miserable creature, and that you have no power and you cannot do this and that.

"నీవు పాపివి, శక్తిహీనుడవు" అని పలుకుటయే దోషము లన్నింటిలోను పెద్ద దోషమని వేదాంతము ఘోషించుచున్నది. కావున అట్టి దుర్భలత్వమును పారద్రోలుము,

---

The end of wisdom is freedom
The end of culture is perfection
The end of education is character
The end of knowledge is love.

వివేకముయొక్క అవధి స్వాతంత్ర్యము.
శీలముయొక్క అవధి నిర్మలత్వము.
విద్యయొక్క అవధి సచ్చరిత్రము.
విజ్ఞానముయొక్క అవధి ప్రేమ.



# తస్మాత్ జాగ్రత్త!

కురంగ మాతంగ పతంగ భృంగ
మీనాః హతాః పంచభిరేవ పంచ
ఏకః ప్రమాదీ సకథం న హన్యతే
యస్సేవతే పంచభిరేవ పంచ.

లేడి శబ్దముచే ఆకర్షింపబడి బోయని వలలో చిక్కుకొని మరణించును. ఏనుగు స్పర్శచే ఆకర్షింపబడి అగాధమైన గోతిలోపడి చిక్కుపడును. మిడుత దీపపు కాంతిచే (రూపముచే) ఆకర్షింపబడి అందులోపడి అసువులు గోల్పోవును. చేప బేస్తవాని గాలమునను తగిలింపబడియున్న మాంసపుముక్కచే (రసముచే) ఆకర్షింపబడి గాలము కంఠమందు గ్రుచ్చుకొనగా మృతిజెందును. తుమ్మెద కమలపుష్పగంధముచే ఆకర్షింపబడి పుష్పము ముడుచుకొనుటచే అందు చిక్కుపడిపోవును. ఈ ప్రకారముగ ఆ జీవరాసులన్నియు ఒక్కొక్క ఇంద్రియ విషయమునకు లోబడి చనిపోవుచుండ, ఇక అన్ని ఇంద్రియ విషయములకు లోబడిన మానవుని అధోగతి విషయమై వేఱుగ చెప్పవలయునా? కాబట్టి మనుజుడు వాటి విషయమై బహు జాగరూకత గలిగి వాటియందు తగుల్కొనక యుండవలెను.

# ధర్మరాజు విదురునితో-

భవద్విధా భాగవతాః
తీర్థభూతాః స్వయంప్రభో
తీర్థీకుర్వన్తి తీర్థాని
స్వాన్తస్థేన గదాభృతా.

మహాత్మా! తమవంటి భాగవతోత్తములు స్వయముగనే తీర్థస్వరూపులు. తమ హృదయమందు అధివసించు నారాయణమూర్తియొక్క సాన్నిధ్య ప్రభావముచే తాము తీర్థములను యింకను పవిత్ర మొనర్చి మహాతీర్థములుగ చేసివైచుచున్నారు.

---

The best method of spreading Vedanta philosophy is to live it, there is no other royal road.

వేదాంతతత్త్వశాస్త్రమును వ్యాపింపజేయుటకు ఉత్తమ మార్గము దానిని ఆచరణయందుంచుటయే. ఇతరమగు రాజబాట ఏదియును లేదు.



# వ్యర్థ జీవితము

అచిన్త్యరూపో భగవాన్నిరంజనో
విశ్వంభరో జ్యోతిమయః పరాత్మా
న భావితో యేన హృది క్షణేన
వృథాగతం తస్యనరస్య జీవనమ్.

అచింత్యరూపుడును, నిరంజనుడును, ప్రపంచమునకు ఆధారభూతుడును, జ్యోతిర్మయుడును అగు పరమాత్మను యెవడు తన హృదయమందు ఒక క్షణకాలమైనను ధ్యానింపడో అట్టివాని జీవితము నిరర్థకమే యగును.

---

Realisation of Atman is the highest pleasure that exists.

ఆత్మసాక్షాత్కారముచే కలుగు ఆనందము ప్రపంచములోని ఆనందము లన్నిటికంటెను గొప్పది.

శేతే సహ శయానేన
గచ్ఛన్తమనుగచ్ఛతి
నరాణాం ప్రాక్తనం కర్మ
ఫలం దత్వా నివర్తతే.

ప్రాణి పరుండియున్నచో కర్మలు వానిలోపరుండి యుండును. లేచి నడచినచో అవియు వానితో లేచి నడచును. పూర్వజన్మ కర్మలు ప్రాణిని యీ రీతిగా వెంబడించి తుదకు ఫలమొసంగి తొలగిపోవును.

---

అకాండపాతజాతానాం
అర్ద్రాణాం మర్మభేదినాం
గాఢశోక ప్రహారాణాం
అచిన్తైవ మహౌషధమ్.

ఎల్లప్పుడు బాణములవలె మీదపడి బాధించు పలు విధములగు కష్టములు, దుఃఖములు తొలగుటకు ఏకైక ఉపాయము—వాటిని గూర్చి చింతించకుండుటయే.



# జపము

జకారో జన్మ విచ్ఛేదః
పకారః పాపనాశకః
తస్మాజ్జప ఇతిప్రోక్తో
జన్మపాప వినాశకః

"జ" అనగా జన్మరాహిత్యము, "ప" అనగా పాపనాశము. కాబట్టి జప మనగా జన్మరాహిత్యమును, పాప వినాశమును గలుగజేయునది అని అర్థము.

Bhakti is no crying, begging or any negative condition. It is seeing of God in all we see.

భక్తి అనగా విలపించుటకాదు, యాచించుట కాదు. విరుద్ధమగు ఏస్థితియు కాదు. మనము చూచు ప్రత్తివస్తువు నందును భగవంతుని దర్శించుటయే భక్తి యగును.

# పొరుగింటి పుల్లకూర

స్వాత్మానమేవ విషయేషు విభావ్య తత్రా
నందం వహామ ఇతి చాత్మని భావయేద్యః
క్షీరం స్వకీయముపగృహ్య పరస్య గేహే
పాతుం స ఇచతి జన్ఛో గురులాఘవాజ్ఞః

ఆత్మానందము బింబము, విషయానందము ప్రతిబింబము. ఆత్మయందలి ఆనందమే చిత్తవృత్తి ద్వారా దృశ్యవిషయములందు ప్రతిబింబించుచున్నది. జీవుడు ఆ విషయానందము ననుభవించుచు "ఆహా! దృశ్యవస్తువు లందెట్టి ఆనందము కలదు" అని మురిసిపోవుచున్నాడు. ఆత్మానందమును వదలి విషయానందమునకై దేవులాడుచున్నాడు. తన యింటి యందలి పంచభక్ష్యపరమాన్నమును వదలి పొరుగింటి పుల్లకూరకై అఱ్ఱులు చాచుచున్నాడు. ఒకడు తన ఇంటియందలి పాలు మఱియొకయింటివానికి కొద్దిగా ఇచ్చి, మఱల సిగ్గులేక ఆతనినే బిచ్చమడిగి ఆ కొద్దిపాలు త్రాగుటకై యత్నించువాని



చందమున నున్నది అజ్ఞానులయొక్క యీ ప్రవర్తన. గురుత్వమేదియో, లఘుత్వమేదియో తెలియక అజ్ఞానియగు మనుజుడు యీవిధముగ ప్రవర్తించుచున్నాడు.

(కాబట్టి విజ్ఞుడగువాడు ప్రతిబింబరూపమగు విషయానందముపై దృష్టినుంచక, బింబభూతమగు నిరతిశయ స్వాత్మానందమునే అనుభవించుగాక!)

...♦...

# సంసారమను తిరుగలి

శ్లో॥ భవదుఃఖఘరట్టేన పిష్యన్తై సర్వమానవాః
దుఃఖముక్తః సదానందః కృష్ణభక్తోహి కేవలః

సంసారదుఃఖమను తిరుగలియందు పడి జనులందరును నలిగి పోవుచున్నారు. కేవలము కృష్ణభక్తుడు (భగవద్భక్తుడు) ఒకడే ఆ దుఃఖమునుండి విడివడి సదా పరమానందమును పొందుచున్నాడు.

# విధి - నిషేధము

స్మర్తవ్యః సతతం విష్ణుర్విస్మర్తవ్యో నజాతుచిత్
సర్వే విధినిషేధాః స్యురేతయో రేవ కింకరాః

భగవంతుని నిరంతరము స్మరింపవలెను. ఏ కాలమందును భగవంతుని మఱువరాదు—అను ఈ బోధలు రెండును మహోత్కృష్టములైనవి. తక్కిన భోధనలన్నియు వీని తరువాతి వే.

[దీనిని చేయుము అని శాసించుట విధి. దీనిని చేయవద్దు అని శాసించుట నిషేధము, శాస్త్రములు ఎన్నియో విధి నిషేధములను ప్రతిపాదించినవి. కాని అన్నిటికంటెను పైన తెలిపిన విధి నిషేధములు చాల గొప్పవి. దేవుని స్మరింపుము-అనునది విధి, దేవుని మరువవద్దు అనునది నిషేధము. ఈ విధి నిషేధములు రెండింటిని జ్ఞాపకముంచుకొనిన చాలును, జీవుడు కడతేరినట్లే.]

---

Let the body become as if it never existed

దేహభావన వదలవలెను. దేహమున్నను, లేనిచందమున అనుభూతిని బడయవలెను.



# దివ్య రథము

Body is the chariot
Soul is the rider
Intellect is the charioteer
Organs are the horses
Mind is the rein

శరీరమే రథము
ఆత్మయే రథికుడు
బుద్ధియే సారథి
ఇంద్రియములే గుఱ్ఱములు
మనస్సే కళ్ళెము.

Happy is he who is drowned in heavenly intoxication.

ఆధ్యాత్మిక చింతనయందు సదా మునిగియుండువాడు పరమ సుఖవంతుడు.

**Biggest of all things -**

అన్నిటికంటె పెద్ద వస్తువు—ఆకాశము

**Fastest of all things -**

అన్నిటికంటె త్వరగా పోవునది—మనస్సు

**Best of all things -**

అన్నిటికంటె ఉత్తమమైనది—శీలము

**Easiest of all things -**

అన్నిటికంటె సులభమైనది-ఇతరులకు బోధించుట

**Difficult of all things -**

అన్నిటికంటె కష్టమైనది—ఆబోధను ఆచరణలో పెట్టుట

**Greatest of all things -**

అన్నిటికంటె గొప్పది—తన్ను తాను తెలిసికొనుట

---

**Laugh and the world laughs with you,**
**Weep, you have to weep alone.**

నవ్వినచో ప్రపంచమంతయు నీతోబాటు నవ్వును.
ఏడ్చినచో నీవొక్కడవే ఏడ్వవలసి వచ్చును.



# భయమేల?

శ్లో॥ రామనామ జపతాం కుతోభయం
సర్వతాప శమనైక భేషజమ్।
పశ్య తాత మమ గాత్ర సన్నిధౌ
పావకోఽపి సలిలాయతేఽధునా॥

సమస్త దుఃఖములను పోగొట్టునట్టి రామనామమును (భగవన్నామమును) జపించువారికి ఇక భయమెచట? నాచెంత అగ్నికూడ చల్లగానున్నది చూడుము!

[ప్రహ్లాదుడు తండ్రితో]

. . . ♦ . . .

జనకుడు:—స్వామీ! జాగ్రత్తునిజమా? స్వప్నం నిజమా?
అష్టావక్రుడు:— రెండూ అబద్ధం.

(యథార్థమగు ఆత్మస్థితిలో జాగ్రత్స్వప్న సుషుప్తులు మూడును కల్పితములేయని భావము.)

# ధర్మ సర్వస్వము

శ్రూయతాం ధర్మసర్వస్వం
శ్రుత్వా చై వావధార్యతామ్
ఆత్మనః ప్రతికూలాని
పరేషాం న సమాచరేత్

సమస్త ధర్మములయొక్క సారమును వినుడు. విని చక్కగ ఆచరించుడు. అది యేదనగా-తనకు ప్రతికూలమైనదానిని ఇతరులకు చేయరాదు.

---

Disciple - Sir. what is the way to immortality?

Master - The removal of immorality is the only way to immortality.

శిష్యుడు:- మహాత్మా! మోక్షమునకు దారియేది?

గురువు:- అపవిత్రతను, అవినీతిని, దుర్గుణములను హృదయమునుండి తొలగించుటయే మోక్షమునకు ఏకైక మార్గము.



# అసారము నుండి సారమును గ్రహించుము

దానం విత్తాదృతం వాచః కీర్తిధర్మౌ తథాయుషః
పరోపకరణం కాయాత్ అసారాత్సారమాహరేత్.

వివేకవంతుడగువాడు తన జీవితములో అసారములైనవాటినుండి సారవంతములైనవాటిని గ్రహించవలయును. అశాశ్వతమైన ధనమునుండి శాశ్వతములైన దానపుణ్యమును, క్షణికమగు వాక్కునుండి శాశ్వతమగు సత్యమును, చపలమగు ఆయుస్సునుండి శాశ్వతమగు ధర్మమును, కీర్తిని, నశ్వరమగు శరీరముద్వారా చిరస్థాయియగు పరోపకార పుణ్యమును సంపాదించవలెను.

To gain the infinite universal individuality the miserable little prison - individuality must go.

అనంతమగు విశ్వవ్యాపక వ్యక్తిత్వమును బడయుటకై అల్పమగు దేహసంబంధ కారాగృహ వ్యక్తిత్వము తొలగిపోవలెను.

# భూస్వర్గ కారకులు

సువర్ణ పుష్పాం పృధివీం
చిన్వన్తి పురుషాస్త్రయః
శూరశ్చ కృతవిద్యశ్చ
యశ్చ జానాతి సేవితుమ్.

ఈ ప్రపంచమును బంగారు పుష్పముగ (మహో జ్వలముగ) నొనర్చువారు ముగ్గురు. శూరుడు, జ్ఞాని, సేవానిరతుడు.

(ధైర్యవంతులు, ఆత్మజ్ఞాన సంపన్నులు, పరోపకార పారీణులు భూతలమును సాక్షాత్ వైకుంఠముగ నొనర్పగలరు. అట్టివారే మహాత్ములు. లోకమునకు ప్రాణము పోయువారు వారే.)

---

Pay as much attention to the means of work as to its end.

లక్ష్యమునుగూర్చి యెంత శ్రద్ధ వహించుదువో లక్ష్యసాధనయెడల కూడ అంత శ్రద్ధ వహించుము.



# మహాశూరులు

తరన్తి మాతంగ ఘటాతరంగం
రణాంబుధిం యే మయితే నశూరాః
శూరాస్త ఏవేహ మనస్తరంగం
దేహేంద్రియాంభోధిమిమం తరన్తి

ఏనుగులు, గుఱ్ఱములు, ఆయుధములు గలిగి యున్న సేనావాహినిని దాటినవారు (జయించినవారు) శూరులు కారు. దేహేంద్రియ మనంబులను తరంగములతో గూడియున్న యీ సంసార కల్లోల సాగరమును దాటినవారే నిజమైన శూరులు.

(ఈ వాక్యమును యోగవాసిష్ఠమందు శ్రీ రామచంద్రుడు విశ్వామిత్ర మునీంద్రునితో చెప్పెను. మనస్సును, ఇంద్రియములను జయించినవాడే యథార్థ వీరుడు, శూరుడు అగును. కావున ముముక్షువులు వారిని నిర్జించి వానిపై ఆధిపత్యమును బడసి జగద్విజయులై వఱగుదురుగాక!)

# తస్మైశ్రీగురవే నమః

యస్యాత్మభూతస్య గురోః ప్రసాదా
దహం విముక్తోఽస్మి శరీరబన్ధనాత్
సర్వోపదేష్టుః పురుషోత్తమస్య
తస్యాంఘ్రిపద్మం ప్రణతోఽస్మి నిత్యమ్.

ఆత్మరూపుడగు ఏ మహామహుని అనుగ్రహము వలన నేను సంసారసాగరము నుండి విముక్తిని బడయ గలిగితినో, సర్వోపదేష్టయు, పురుషోత్తముడునగు అట్టి మహనీయుని పాదపద్మములకు నిరంతరము వందన మాచరించుచున్నాను.

...♦...

March forward! No need of looking behind.

అధ్యాత్మ మార్గమున ముందునకే చనుము. వెనుక చూపు పనికిరాదు.



# గోసర్ప విభేదము

దోషో గుణాయ గుణినాం
మహదపి దోషాయ దోషిణాం సుకృతం
తృణమివ దుగ్ధాయ గవాం
దుగ్ధమివ విషాయ సర్పాణాం

గుణవంతులు ఇతరులందలి దోషములను కూడ గుణములుగనే గ్రహింతురు. గుణహీనులు యితరుల గుణములను కూడ దోషములుగనే స్వీకరింతురు. ఎట్లనిన గోవులు గడ్డి తిని, ఆ గడ్డిని క్షీరముగా మార్చుకొని ఆ క్షీరమును యితరుల కొఱకు ఉపకారము చేయును. సర్పములు పాలు త్రాగి ఆ పాలను విషముగా మార్చుకొని ఆ విషమును ఇతరులకొఱకు అపకారము చేయును.

[కావున వివేకవంతులు గోవువలె గుణగ్రాహులై పరోపకారపరాయణులై యుండవలెనేకాని సర్పమువలె దోషగ్రహణ శీలురై, అపకారయుతులై మెలగరాదు].

## DIVINE INSURANCE COMPANY

Insure Your life with God. You need not pay any premium. Give Him only Your heart. You will acuire the illimitable treasure of Bliss.

నీ జీవితమును దైవముతో ఇన్స్యూరు చేయుము. నీవు ప్రీమియ మేదియు చెల్లించనక్కర లేదు. నీహృదయ మును మాత్రము సమర్పింపుము. అత్తటి బ్రహ్మానంద రూప అపరిమిత ఐశ్వర్యము నీ పాలిట వచ్చిపడును.

Man is the architect of his own destiny.

మనుష్యుడు తన లక్ష్యమును, తన గమ్యస్థానమును తానే నిర్మాణము చేసికొనగల్గిన శిల్పి అయియున్నాడు. (కావున మహోన్నతమగు శాశ్వత దైవ లక్ష్యమునే సాధించుటకు యత్నించవలెనుగాని, క్షణిక వస్తువులను గాదు)



## కర్మసాక్షులు

ఆదిత్యచంద్రావనిలోఽనలశ్చ
ద్యౌర్భూమిరాపో హృదయం యమశ్చ
అహశ్చ రాత్రిశ్చ ఉభేచ సంధ్యే
ధర్మశ్చ జానాతి నరస్య వృత్తమ్.

సూర్యుడు, చంద్రుడు, వాయువు, అగ్ని, ఆకాశము, భూమి, జలము, హృదయము, యముడు, పగలు, రాత్రి, రెండు సంధ్యలు, ధర్మము — ఇవియన్నియు మానవుని ప్రవర్తనను సాక్షీరూపముగ గమనించుచుండును.

(ఎవరును చూచుటలేదుకదా యని పాపకార్యమును చేయరాదు. సదా ధర్మప్రవృత్తి కలిగి జీవితమును పవిత్రవంత మొనర్చుకొనవలెను).

Money comes and goes.
Morality comes and grows.

డబ్బు వచ్చును, పోవును.
నీతి వచ్చును, వర్ధిల్లును.

# కృష్ణా! నా మొర ఆలకింపుము!

యావన్న మే నిఖిలమర్మదృఢాభిఘాత
నిస్సన్ధి బన్ధనముదేతి నవోపతాపః
తావద్విభో భవతు తాపకవక్త్రిచన్ద్రి
చన్ద్రాతపద్విగుణితా మమ చిత్తధారా.

ప్రభూ! యమదూతలు వచ్చి నన్ను చితుక గొట్టక పూర్వమే, నన్ను బాధించి నానాహింసలు పెట్టక పూర్వమే నా చిత్తమునకు నీ ముఖచంద్రుని దర్శనభాగ్య మబ్బునట్లు ఆశీర్వదింపుము.

---

Happiness cannot be purchased by gold and silver. It is not of same kind as material objects. It is a thing to be realised from within by purity and devotion.

సుఖము బంగారముచేగాని వెండిచేగాని కొనదగు వస్తువు కాదు. అది బాహ్యపదార్థము వంటిది కాదు. పవిత్రత చేతను, భగవద్భక్తిచేతను హృదయమునందే అనుభూత మొనర్చుకొనదగిన వస్తువది.



# మమత్వమే దుఃఖకారణము

మార్జాలభక్షితే దుఃఖం యాదృశం గృహకుక్కుటే
న తాదృఙ్మమతాశూన్యే కలవింకేఽథ మూషికే

“ఇది నాది” అను మమత్వముతో పెంచబడు చున్నది కావుననే కోడిపిల్లను పిల్లి తిని వేసినచో మనుజుడు దుఃఖపడుచున్నాడు. అదే పిల్లి ఎలుకనుగాని, పిచ్చుకనుగాని తినినచో వానిపై మమత్వములేని కారణముచే మనుజుడు ఏ మాత్రము దుఃఖపడుటలేదు. కాబట్టి దుఃఖమునకు కారణము మమత్వమే యగును. దానిని ఎంత శీఘ్రముగ పోగొట్టుకొనిన అంత మంచిది.

Cleanliness is the way to Godlinees.

శుద్ధత్వమే దైవత్వమునకు మార్గము

[నిర్మల హృదయముచేతను, పరిశుద్ధ మనస్సు చేతను, దైవసాక్షాత్కారము లభ్యము కాగలదు.]

కామినీ కాంచనంబుల కాంక్షవీడి
తనువుతోడినె లోకవాసనలు ద్రెంపి
హృదయశుద్ధిగ ఎలుగెత్తి ఏడ్చెనేని
వెంటబడుచుండు లేనిచో కంటబడడు.

దేవునికొఱకు పరితపించువారికి, దైవదర్శమునకై వలసిన హృదయశుద్ధిని అవలంబించువారికి, పరప్రాణిపై దయగలిగి వర్తించువారికి, దైవసాక్షాత్కారమునకై అహర్నిశములు పాడుపడువారికి దేవుడు తప్పక కనిపించును. జ్ఞాననేత్రమును సంపాదించుకొనినవారికి దైవదర్శనము అవలీలగ సిద్ధించును. భౌతికదృష్టి కలవారికి, అపవిత్ర హృదయం గలిగి యుండువారికి, స్థూల పదార్థములే శరణ్యములని భావించువారికి అతి సూక్ష్మమగు పరమాత్మ ఎట్లు గోచరించును.

---

Loved divested of all carnality is spiritual illumination.

ప్రేమ కామసంబంధరహితమైనది అగుచో దివ్య అధ్యాత్మ ప్రకాశమే యగును.



# గురు శిష్య సంవాదము

కో దేవో యో మనస్సాక్షీ మనో మే దృశ్యతే మయా
త్వఁర్హి దేవస్త్వమేవాసి ఏకో దేవ ఇతి శ్రుతేః.

శిష్యుడు:– గురుదేవా! దేవుడెచటనున్నాడు?

గురువు:– మనస్సును సాక్షిగా చూచువాడే దేవుడు.

శిష్యుడు:– మఱి మనస్సును నేనే సాక్షిగా చూచుచున్నానే!

గురువు:– అట్లయినచో నీవే దేవుడవు. నీ మనస్సునకు సాక్షిగా నీలోనున్న ఆత్మయే దేవుడు. ఏలయనగా ప్రపంచములో ఇరువురు దేవులు లేరు. ఒకడే దేవుడు. సర్వత్ర వ్యాపించియున్నాడని శ్రుతులు ఉద్ఘోషించుచున్నవి కనుక బాహ్యాంతరము లందంతటను నీ మనస్సాక్షియగు ఆత్మయే విలసిల్లుచున్నాడనియు, అతడే దేవుడనియు యెఱుఁగుము.

. . . ♦ . . .

# రామ నామ మహిమ

భర్జనం భవబీజానాం
ఆర్జనం సర్వసంపదాం
తర్జనం యమదూతానాం
రామరామేతి గర్జనమ్.

రామనామము సంసార దుఃఖముయొక్క బీజమును దహింప జేయును. సమస్త సంపదలను చేకూర్చును. యమదూతలను దూరముగ తరిమివేయును. స్మరించు వారికి పరమానందమును కలుగజేయును.

---

You cannot be a slave of the flesh and at the same time be the master of the universe.

మాంసమయ దేహమునకు, విషయ భోగములకు దాసుడవగుచు అదే సమయమున విశ్వమున కంతకును ప్రభువుగ ఎన్నటికిని నీవు కానేరవు.

(కావున విషయధాసత్వమును పరిత్యజించి దైవసాక్షాత్కారము నందుము.)



# బంధము - మోక్షము

అనాత్మభూతే దేహాదావాత్మబుద్ధిస్తుదేహినాం
సాఽవిద్యా తత్కృతో బన్ధస్తన్నాశో మోక్ష ఉచ్యతే.

అనాత్మరూపములై జడస్వరూపములైనట్టి దేహాది దృశ్యపదార్థములందు నాత్మభావములందు ఆత్మభావము గలిగి, అవియే 'నేన'ని భావించుటయే అవిద్య దాని వలన కలుగు దుఃఖమే బంధము. అట్టి భావము లేక తాను నిత్యశుద్ధ బుద్ధముక్త ఆత్మయేయని తలంచుటయే మోక్షము.

---

Do not place your centre outside your-self; this will make you fail. Place all your in confidence in yourself; remain in your centre; nothing will shake you.

నీ ఆత్మను తప్ప బైట దేనిని నీ కేంద్రముగ చేసికొనకుము. అట్లు చేసికొంటివా, పతనము తప్పదు. నీ నమ్మకమును, విశ్వాసమును అంతను నీ ఆత్మయందే పెట్టుకొనుము. నీ ఆత్మనే నీ కేంద్రముగ చేసికొని అందే స్థితిగల్గి యుండుము. అత్తటి ప్రపంచమున నిన్నేదియు చలింప చేయజాలదు.

# అశోక స్థానము

లోకం శోకహతం వీక్ష్య హాహాకారసమాకులమ్
అశోకం భజరే చేతస్తద్విష్ణోః పరమం పదమ్.

ఓ చిత్తమా! ఈ ప్రపంచము దుఃఖసంతప్తమై హాహాకార నినాదములతోగూడి మిగుల వ్యాకులమై యున్నది. కావున అట్టి స్థితిని బాగుగ గమనించి శోక రహితమైనట్టి పరమాత్మపదముకొఱకే ప్రయత్నింపుము. దుఃఖదావాగ్ని సంతప్తములగు సాంసారిక అరణ్యము లందు కాలము గడుపక శోకము లవలేశముకూడ లేని అట్టి ఆత్మరూప అశోకస్థానమును ఆశ్రయించి సుఖముగ నుండుము.

(జనులు నానావిధ సాంసారిక బాధలు పడలేక హాహాకార ములు సలుపుచున్నారు. ఇట్టి పరిస్థితియందు శోకవర్జితమైన పర మానంద పదవి ఏదియో ఒకంత విచారించి, విజ్ఞుడు అద్దానికొఱకే సతతము కృషి సలుపవలయును. అదియే విష్ణుపదము. అశోక దైవపదము, సచ్చిదానంద ఆత్మపదము).

...♦...



# సజ్జన దుర్జన భేదము

యథా కన్దుకపాతేనోత్పతత్యార్యః పతన్నపి
తథా త్వనార్యః పతతి మృత్పిణ్డ పతనం యథా.

బంతి క్రిందపడినను మరల పైకి లేచును. అట్లే సజ్జనుడు యెప్పుడైన పొరపాటున దిగజారినచో మరల వెంటనే ధైర్యము తెచ్చుకొని పైకిలేచి పవిత్ర జీవిత మును గడపును.

మట్టిముద్ద క్రింద పడినచో మరల పైకి లేవ కుండును. అట్లే దుర్జనుడు హీనస్థితిని నొందినచో మరల పైకి లేవజాలకుండును.

(జీవితములో ఎన్ని అవాంతరములు సంభవించినను, ప్రతి బంధకములు ఏర్పడినను ఉత్తముడగువాడు తన పవిత్రతను గోల్పోవక దైవభక్తిని విడనాడక బహూజాగ్రతగ వ్యవహరించు చుండవలెను. ఒకవేళ ఎపుడైన పొరపాటు సంభవించినచో వెను వెంటనే దానిని సవరించుకొని సన్మార్గయుతుడు కావలయును.)

* * *

Keep your heart as deep as the ocean and as broad as the skies.

నీ హృదయమును సముద్రమువలె గంభీరముగ, ఆకాశమువలె విశాలముగను ఉంచుకొనుము.

...... ♦ ......

Religion is not in doctrines or in dogmas; it is being and becoming.

మతము సిద్ధాంతములలో లేదు, రాద్ధాంతములో లేదు. ఆచరణయే మతము. అనుష్ఠానమే మతము. దైవ సాక్షాత్కారమే మతము.



## సోమరి నావికుడు

ఛిద్రైర్నవభిరుపేతం
జీవో నౌకాపతిర్మహాలవః
ఛిద్రాణా మనిరోధా
జ్జలపూర్ణం పతత్యధః సతతమ్.

దేహము ఒక నావ వంటిది. దానికి తొమ్మిది చిల్లులు కలవు. ఆ నావను నడుపువాడు జీవుడు. అతడు పరమ సోమరిగా నుండి ఆ చిల్లులను అరికట్టనిచో సముద్ర జలము పడవలోనికి ప్రవేశించి పడవను ముంచి వేయగలదు.

(చిల్లులను అరికట్టుట యనగా ఇంద్రియములను నిగ్రహించుట. జీవుడు ఇంద్రియ నిగ్రహము గావించనిచో విషయజలము లోనికి ప్రవేశించి అధఃపతితుని గావించివైచును.)

---

The whole universe serves one as his body when he feels the universal soul as his very self.

విశ్వాత్మను తన ఆత్మగా భావించువారికి విశ్వము తన శరీరముగా ఏర్పడును.

## వైరాగ్యోదయము

సీ॥ ధరణిలో వెయ్యేండ్లు తనువు నిల్వఁగబోదు
ధనమెప్పటికి శాశ్వతంబుగాదు
దారసుతాదులు తనవెంట రాలేరు
భృత్యులు మృతిని దప్పింపలేరు
బంధుజాలము తన్ను బ్రతికించుకోలేదు
బలపరాక్రమేమి పనికిరాదు
ఘనమైన సకలభాగ్యం బెంతగల్గియు
గోచిమాత్రంబైనఁ గొనుచుఁబోఁడు

తే॥ వెట్టికుక్కల భ్రమలన్ని విడచి నిన్నె
భజనఁజేసెడి వారికి పరమసుఖము
భూషణవికాస! శ్రీ ధర్మపురనివాస!
దుష్టసంహార! నరసింహ! దురితదూర!

(ఇట్టి భావములను ప్రతిదినము చక్కగ మననము చేయుచుండినచో భగవద్భక్తి తప్పక కలుగగలవు.)

... ♦ ...



## వేద ఘోష

నిత్యో నిత్యానాం చేతనశ్చేతనానా
మేకో బహూనాం యో విదధాతి కామాన్
తమాత్మస్థం యేఽను పశ్యన్తి ధీరా
స్తేషాం శాన్తిశ్శాశ్వతీ నేతరేషామ్.

(కఠోపనిషత్తు 2-5-33)

నిత్య పదార్థములలో నిత్యుడై వెలయువాడును, చేతనవస్తువులలో పరమ చేతనుడై భాసించువాడును, అద్వితీయుడును, జనులందఱియొక్క వాంఛితములకు ఫలితము నొసంగువాడును నగు పరమాత్మను తమ హృదయమందే యెవరు దర్శించుదురో అట్టి ధీరునకే శాశ్వతమగు శాంతి లభించునుగాని తదితరులకు కాదు.

---

Our work is not to make the soul free but to get rid of the bondage.

ఆత్మకు మోక్షమును కలుగజేయుట మన పని కాదు. బంధమును తొలగించుటయే మన పని.

Ye children of immortality the way is found. There is a way out of all this darkness and that is by perceiving Him who is beyond all darkness. There is no other way.

అమృతాత్మ స్వరూపులారా! మోక్షమునకు మార్గము కనుగొనబడినది. ఈ అంధకారము నుండి బయటపడుటకు ఒక చక్కటిత్రోవ కలదు. అంధకారమునకు ఆవలనున్న పరమాత్మను సందర్శించుటయేఆత్రోవ, అది తప్ప వేఱొక మార్గము లేనే లేదు.

Through the heart the Lord speaks, and through the intellect you yourself speak. Therefore always cultivate the heart.

హృదయము నుండియే దేవుడు పలుకును. శిరస్సు నుండి నీవు పలుకుదువు. కావున యెల్లపుడు హృదయమును విశాలపఱచుకొనుము.



Out of long churning this milk of the world comes butter, and this butter is God. Men of heart get the butter, and the buttermilk is left for the intellectual.

ప్రపంచమను క్షీరమును బహుకాలము మథించుటచే "దేవుడ"ను వెన్న బయటకు వచ్చుచున్నది. హృదయ పవిత్రత గలవారు ఆ వెన్నను స్వీకరించుచున్నారు. భౌతిక పరిజ్ఞానము కలవారు మిగిలిన మజ్జిగను తీసికొని వెళ్ళుచున్నారు.

---

The aim of all religions is the attempt to kill the false 'I' so that the real 'I' the Lord will reign.

అసత్యమగు అహంభావము తొలగింపబడినపుడు సత్యమగు దైవభావము శోభించును. ఇకార్యమును సాధించుటయే మతములన్నిటియొక్క ఆశయము.

---

If animal feelings are washed out divine feelings begin to overflow instead.

తనయందున్న పశుసంస్కారములు కడిగివేయబడినచో తక్షణమే దైవసంస్కారములు ఆ స్థానమందు పొంగి పొరలును.

## FOUR THINGS

Four things a man must learn to do;
If he would make his record true;
To think without confusion clearly;
To love his fellowmen sincerely;
To act with honest motives purely;
To trust in God and heaven securely;

## చతుస్సూత్రములు

జీవితమును ధర్మపథమున నడుపుటకై నాలుగు సూత్రములను మనుజుడు బాగుగ ఎఱింగి యుండవలెను. అవి యేవనగా—

1. ఏమాత్రము కంగారు పడకుండ శాంతముగ, నిర్మలముగ ఆలోచించుట;
2. తన తోడి మానవులను హృదయ పూర్వకముగ ప్రేమించుట;
3. పవిత్రమగు ఉద్దేశ్యములు గలిగి ఆ ప్రకారముగ ఆచరించుట;
4. దైవమందు పరిపూర్ణమగు విశ్వాసము గలిగి యుండుట.



Make your life a rose that speaks silently in the language of fragrance.

నలుదెసల సువాసనను, అద్భుత పరిమళమును వెదజల్లుచు అట్టి సుగంధరూప భాషద్వారా నిశ్శబ్దముగ పలుకునట్టి గులాబి పుష్పమువలె నీ జీవితమును పరోపకారమయముగ గావించుకొనుము.

(గులాబి పుష్పము నోటితో పలుకదు. కాని తన సుగంధమును నలువైపుల వ్యాపింపజేసి జనులకు మహోపకారమొనర్చును. అట్లే ఓ మానవుడా! మాటలు తగ్గించి, ఆదర్శమయ జీవితమును గడిపి, అట్టి ధర్మజీవితముద్వారా లోకమును ఉత్తేజితమొనర్చుము.)

What I gave I have
What I stored I lost

నే నితరులకు యిచ్చినది నాయొద్దనే యున్నది. నేను కూడబెట్టినది మాత్రము నా నుండి తొలగి పోయినది.

ఒకరు : సోక్రటీస్ మహాశయా! తమరు గొప్ప తత్త్వవేత్తలు. తమకు అన్నీ తెలుసు.

సోక్రటీస్ : నాకు తెలిసిందల్లా ఒక్కటే.

ఒకరు : అదేమిటో సెలవిస్తారా ?

సోక్రటీస్ : నాకేమీ తెలియదని.

---

He who adjourns God-thinking to a further date is a post dated cheque with no signature.

దైవచింతనను భావికాలమునకు వాయిదా వేయువాడు ముందు తేదీ వేయబడియున్న చేవ్రాలు లేని (బ్యాంకు) చెక్కు వంటివాడు.

(అది ఎపుడును చెల్లదు. కాబట్టి ఎపుడో మున్ముందు దైవధ్యానము చేసెదమను భావన మార్చుకొని యీ క్షణము నుండియే దైవ చింతనమును గావించుచుండుట శ్రేయస్కరము.)



Idleness is hunger's mother and theft's brother.

సోమరితనము ఆకలియొక్క తల్లి, దొంగతనము యొక్క అన్న.

(సోమరితనము వలన ఏ పని చేయక ఊరకనుండుటవలన, శరీర పోషణ సంభవింపక ఆకలి పుట్టును. కావున ఆకలి యొక్క తల్లి అని చెప్పబడినది. మరియు సోమరి కష్టించి పనిచేయుటకు ఇష్టపడక చోరత్వాది వక్రమార్గములగుండా శ్రమలేక విత్తమును పొంద జూచును. కావున దొంగతనముయొక్క అన్నయని వచింపబడినది. అట్టి హీనగుణమగు సోమరితనమును దులిపివైచి సన్మార్గమున సర్వులు యత్నశీలురగుదురుగాక!)

---

Sow an action, reap a tendency
Sow a tendency, reap a habit
Sow a habit. reap a character
Sow a character, reap a destiny
So destiny is in your own hands.

ఒక కార్యము చేసినచో దానిచే సంస్కారమేర్పడును. సంస్కారముచే అలవాటు ఏర్పడును. అలవాటుచే చరిత్ర ఏర్పడును. చరిత్రచే గమ్యము నిర్ణయింపబడును. కాబట్టి ఓ గమ్యమునకు నీవే కారకుడవు.

# గురుశిష్య సంవాదము

గోవింద భగవత్పాదులు— (శిష్యుడగు శంకరునితో)

క స్త్వమ్ ? (నీవెవరవు?)

శంకరాచార్యులు—

స్వామిన్నహం న పృథివీ న జలం న తేజో
న స్పర్శ నో న గగనం న చ తద్గుణా వా
నాపీన్ద్రియాణ్యపి తు విద్ధితతోఽవశిష్టో
యః కేవలోఽస్తి పరమస్స శివోఽహమస్మి.

మహాత్మా ! నేను భూమినికాను, జలమునుకాను, అగ్నికాను, వాయువుకాను, ఆకాశము కాను, వాని గుణములు కాను. ఇంద్రియములుకాను, దృశ్యపదార్థ మేదియు కాను. కేవలము సర్వసాక్షియై శివస్వరూప మైనట్టి ఆత్మయే నేను.

---

## ధర్మో రక్షతి రక్షితః

తాను ధర్మము నాచరించినచో ధర్మమే తనను రక్షించును.



నమే దేహేన సంబన్ధో మేఘేనేవ విహాయసః
అతః కుతో మే తద్ధర్మా జాగ్రత్స్వప్న సుషుప్తయః

ఆకాశమునకు మేఘముతోటి ఎట్లు సంబంధము లేదో అట్లే ఆత్మ స్వరూపుడనగు నాకు దేహముతో ఏలాంటి సంబంధమున్న లేదు. అట్టిచో ఆ దేహ ధర్మములగు జాగ్రత్స్వప్న సుషుప్తులు నాకెట్లు ఉండ గలవు ? (లేవని భావము).

ఉపాధిరాయాతి స ఏవ గచ్ఛతి
స ఏవ కర్మాణి కరోతి భుఙ్క్తే
స ఏవ జీవన్మ్రియతే సదాఽహం
కులాద్రివన్నిశ్చల ఏవ సంస్థితః

(దేహాదిరూప) ఉపాధి వచ్చుచున్నది, పోవు చున్నది. అదియే కర్మలను చేయుచున్నది, కర్మఫల మును అనుభవించుచున్నది. అదియే పుట్టుచున్నది, చనిపోవుచున్నది. నేనో, ఆ ఉపాధికి సాక్షియై మేరు పర్వతమువలె నిశ్చలముగ, నిర్వికారముగ నున్నాను.

## ఉత్తిష్ఠత! జాగ్రత్త!

కిం నామ రోదిషి సఖే త్వయి సర్వశక్తి
అమంత్రయస్వ భగవన్ భగదం స్వరూపమ్
త్రైలోక్య మేతదఖిలం తవ పాదమూలే
ఆత్మైవ హి ప్రభవతి స జడః కదాచిత్

మిత్రుడా! ఏల ఏడ్చెదవు? సమస్త శక్తులు నీయందే కలవు. నీవు ఆత్మస్వరూపుడవు. సాక్షాత్ భగవంతుడవు. నీయొక్క ఆ మహోత్కృష్ట చిన్మయ స్వరూపమును అనుభూతి మొనర్చుకొనుము. ఈ ముల్లోకము లన్నియు నీ పాదముల చెంతనే అణగియున్నవి. ఆత్మ ఒకటియే సత్యమైనది. అది జడస్వరూపమెప్పటికిని కాదు. అట్టి శాశ్వత చిన్మయ ఆత్మయే నీవు. కావున తమ్ముడా! ధైర్యము వహింపుము. నీయొక్క నిజస్వరూప మెఱిఁగి పరమానందమును బొందుము!

(వివేకానంద స్వామి)



## అపూర్వ కృష్ణభక్తి

శ్రుతిమపరే స్మృతిమపరే భారతమపరే భజన్తుభవభీతాః
అహమిహ నందం వందే యస్యాలిన్దే పరం బ్రహ్మ

సంసార దుఃఖము నెడల భీతిల్లినవారు ఆ దుఃఖమును బాపుట కొఱకై కొందఱు శ్రుతులను ఆశ్రయించిన ఆశ్రయించుదురుగాక! మఱికొందరు స్మృతులను ఆశ్రయించుదురుగాక! ఇంక కొందఱు భారతమును ఆశ్రయించుదురుగాక! నేనో నందుని ఆశ్రయించెదను. ఏలయనగా ఆతని యింటిముంగిట సాక్షాత్ పరబ్రహ్మమగు శ్రీ కృష్ణమూర్తి వెలయుచున్నాడు.

---

Fly from evil, terror and misery, They will follow you. Face them, they will flee.

చెడు, భయము, దుఃఖము–వీనిని చూచి జంకితివా అవి నీ వెంట పడును. ధైర్యముతో వాని నెదుర్కొంటివా అవి పారిపోవును.

## ముక్తిమార్గము

బాహ్యే నిరద్ధే మనసః ప్రసన్నతా
మనః ప్రసాదే పరమాత్మ దర్శనమ్
తస్మిన్ సుదృష్టే భవబన్ధనాశో
బహిర్నిరోధః పదవీ విముక్తేః.

బాహ్యములగు దృశ్యవిషయములపైకి మనస్సును పరుగిడకుండ నిగ్రహించినచో, అపుడు మనస్సు నిర్మలమగును. మనస్సు నిర్మలమైనచో పరమాత్మ యొక్క దర్శనము (సాక్షాత్కారము) కలుగును. పరమాత్మ యొక్క సందర్శనముచే సంసార బంధము నశించును. కాబట్టి దృశ్యవిషయములపైకి మనస్సును పరుగిడకుండ నిరోధించుటయే మోక్షమునకు ఏకైక మార్గము.

---

నిలబడటం తేలిక
పరుగెత్తటం కష్టం
కాని మనస్సుకు పరుగెత్తటం తేలిక, నిలబడటం కష్టం.
(కష్టమైనా నిలబడేటట్లు చేయటమే జన్మసార్థకత్వం)



★

దేవుడు లేని గుడి నిరుపయోగం
పంతులు లేని బడి నిరుపయోగం
దానం చెయ్యని డబ్బు నిరుపయోగం
భగవన్నామం చెప్పని నాలుక నిరుపయోగం

★

# ఓ దుఃఖమా! నీకు నమస్కారము!

త్వదుత్తప్తేన హేదుఃఖ మయాత్మాఽనిష్ట అదరాత్
తస్మాత్త్వదుపదిష్టోఽయం మార్గో మమ నమోఽస్తుతే 1

త్వత్ప్రసాదేన లబ్ధేయం శీతలా పదవీ మయా
దుఃఖనామ్నే దుఃఖతత్త్వ సుఖతత్త్వాన్నమోఽస్తుతే 2

ఓ దుఃఖమా! నీచే బాధితుడనై నేను ఆదరముతో ఆత్మను అన్వేషించితిని. ఈ ఆత్మ మార్గోపదేశమును నీచే నాకొసంగితివి. కావున అట్టి నీకు నా నమస్కారము. నీ కృపచేతనే శాంతమగు ఈ ఆత్మపదము నాకు లభించినది. దుఃఖమను పేరుగల సుఖప్రదమగు ఓ దుఃఖతత్త్వమా! నీకు మరల మరల నమస్కారము.

(దుఃఖములు తటస్థించినపుడు ఎవరును క్రుంగరాదు. వైరాగ్యము ద్వారా సుఖస్వరూప ఆత్మప్రాప్తికి అవి దోహదమును గలుగజేయును. కావున ఆత్మోన్నతికి సోపానములుగ వానిని పరిగణించి ధైర్యముతో ముందునకు కొనసాగిపోవలెను)

. . . . . . ◆ . . . . . .



# ఎవరికివారే యమునా తీరే

న పితుః కర్మణా పుత్రః పితా వా పుత్ర కర్మణా.
స్వయంకృతేన గచ్ఛన్తి స్వయం బద్ధాః స్వకర్మణా.

తండ్రి కర్మ తండ్రి అనుభవించవలసినదే. కుమారుని కర్మ కుమారుడు అనుభవించవలసినదే. ఒకరి కర్మతో ఒకరికి సంబంధము లేదు. ఎవరిదారి వారిదే. ఎవరు చేసుకొనినది వారే యనుభవించుదురు. వారి వారి పాపకర్మలచే వారే బద్ధులగుదురు. వారి వారి పుణ్యకర్మచే, వారి వారి దైవనిష్టచే వారే ముక్తులగుదురు.

(తండ్రి కుమారునియొక్క స్థూలదేహమునకు కారకుడే కాని సూక్ష్మదేహమునకు కాదు. వారు వారు సంపాదించు హృదయ పవిత్రతను బట్టియే తండ్రికాని, కుమారుడుకాని సత్ఫలితములను బడయుచుందురు. కావున ఎవరికివారు చక్కగ కృషిచేసి, సాధనయొనర్చి దైవసాన్నిధ్యమును బడయవలసి యున్నారు.)

---

ఒకరు: మహాత్మా! గురువు అవసరము ఎంతవరకండీ?
శ్రీరమణ మహర్షి: వ్యక్తి లఘువుగా ఉన్నంతవరకు.

## సూక్ష్మంలో మోక్షం

శిష్యుడు: కో దేవః? (దేవుడెవడు?)

గురువు: యో మనస్సాక్షీ
(మనస్సునకు సాక్షియైనవాడే దేవుడు)

శిష్యుడు: మనోమేజ్ఞాయతే మయా
(మనస్సును నేనే సాక్షిగ చూచుచున్నానే)

గురువు: తర్హి దేవస్త్వమే వాసి ఏకో దేవ ఇతి శృతే
(అయితే నీవే దేవుడవు. ఏల యనగా దేవుడొకడే యని శ్రుతి పలుకుచున్నది)

• • • ♦ • • •

Shake off all hatred and jealousy, you will gain realisation this moment.

ద్వేషమును, అసూయను పూర్తిగ దులిపి వేయుము. ఆత్మ సాక్షాత్కారమును యీ క్షణములోనే నీవు పొందగలవు.



## వైరాగ్యోదయము

సీ॥ ధరణిలో వెయ్యేండ్లు తనువు నిల్వగబోదు
ధనమెప్పటికి శాశ్వతంబుగాదు
దారసుతాదులు తనవెంట రాలేరు
భృత్యులు మృతిని దప్పింపలేరు
బంధుజాలము తన్ను బ్రతికించుకోలేరు
బలపరాక్రమమేమి పనికిరాదు
ఘనమైన సకలభాగ్యం బెంతగల్గియు
గోచిమాత్రంబైనఁ గొనుచుబోడు

తే॥ వెఱ్ఱికుక్కల భ్రమలన్ని విడచి నిన్నె
భజనఁజేసెడివారికి పరమసుఖము
భూషణవికాస ! శ్రీ ధర్మపురనివాస !
దుష్టసంహార ! నరసింహ ! దురితదూర !

(ఇట్టి భావములను ప్రతిదినము చక్కగ మననము చేయుచుండినచో వైరాగ్యము, భగవద్భక్తి తప్పక కలుగ గలవు.)

## ఏకశ్లోకి గీత

యత్ర యోగేశ్వరః కృష్ణో యత్ర పార్థో ధనుర్ధరః।
తత్రశ్రీర్విజయోభూతిర్ధ్రువానీతి ర్మతిర్మమ (భ.గీ.18-78)

ఎచట యోగేశ్వరుడగు శ్రీకృష్ణమూర్తియు, ఎచట ధనుర్ధారియగు అర్జునుడును ఉండునో, అచ్చోట లక్ష్మి, విజయము, ఐశ్వర్యము, నీతి తప్పక ఉండునని నా నిశ్చయము.

---

The greater the difficulty, the more glory in surmounting it.

కష్టమెంతెంత తీవ్రముగ నుండునో, దానిని అధిగమించునపుడు: అంతంత ఘనత మానవునకు చేకూరుచుండును.

(కావున కష్టములకు ఏమాత్రము జంకరాదు. భగవంతునిపై పరిపూర్ణ విశ్వాసముంచి వానిని దాటుటకై యత్నింపవలెను.



## జీవుడు—శివుడు

ఆత్మ క్షేత్రజ్ఞ ఇత్యుక్తః సంయుక్తః ప్రాకృతైర్గుణైః
తైరేవతు వినిర్ముక్తః పరమాత్మేత్యుదాహృతః.

ఆత్మ ప్రకృతి సంబంధములైన గుణములతో కూడి యున్నచో జీవుడనబడును. ఆ ఆత్మయే ప్రకృతి గుణముల నుండి విడువబడినచో పరమాత్మ యని చెప్పబడును.

(కాబట్టి జీవుడు తనయందలి దోషములను, వికారములను, ప్రాకృత గుణములను త్యజించివైచినచో చిత్తమును వినిర్మలమొనర్చుకొనినచో, సాక్షాత్ పరమాత్మయే అయి విరాజిల్లగలడు. అదియే మోక్షస్థితి.)

---

Spiritual development does not germinate in the seed sown in the soil of earthly pleasures.

ప్రాపంచిక సుఖములనుబట్టి నేలలో వేసిన విత్తనము నుండి ఆధ్యాత్మికోన్నతి అను మొలక ఎన్నడును విజృంభింప నేరదు.

## విశిష్టాచరణ

క్రుద్ధన్తం న ప్రతిక్రుద్ధ్యేదాక్రుష్టః కుశలం వదేత్
అతవాదాం స్తితిక్షేత నావమన్యేత కంచన.

ఎవరైనా నిన్ను కోపగించినచో తిరిగి నీవాతనిని కోపగించకుము. ఆతనియెడల స్నేహముగనే ప్రవర్తింపుము. మంచిగనే మాట్లాడుము. పరుల కటుభాషణములను ఓర్చుకొనుము. ఎవరిని అవమానించకుము.

(క్రోధాదులను జయించుటకు మానవుడెన్నియో యుక్తులను అవలంబించవలసి యున్నాడు. ప్రతి దుర్గుణమును జయించుటకు ఎంతయో సాధన అవసరము.)

Better to be raised than praised; mere praising is throwing down.

మనుజుని పొగడుటకంటె ఏదో విధముగ వృద్ధినొందించుట మేలు, కేవలము పొగడుట అతనిని క్రిందకు త్రోయుటయే యగును.



## అజ్ఞానమున్నచో...

అష్టాషష్ఠం ద్విషం మిత్రం రజ్జుం సర్పం స్థలం జలం
చన్ద్రౌ ద్వౌ కురుతే చిత్తగతో మోహోఽమృతంవిషం

చిత్తమందు అజ్ఞానమున్నచో-అది

1. ఎనిమిదిని అఱుగ చేయుమ.
2. మిత్రుని శత్రువుగ చేయును.
3. త్రాడును పాముగ చేయును.
4. స్థలమును జలముగ చేయును.
5. ఒక చంద్రుని రెండు చంద్రులుగ చేయును.
6. అమృతమును విషముగ చేయును,

(కావున వివేకముచే చిత్తమందలి అజ్ఞానమును పారద్రోలి జనులు శాంతిని బడయవలెను.)

---

A man of liberation is one who lives in Divinity, in God-head in such a way that the body was never born.

శరీరము అసలు పుట్టనేలేదను భావముతో నిరంతరము దైవమందు, ఆత్మయందు సదా నివసించువాడు ముక్తుడనబడును.

## పరమాశ్చర్యము

శ్లో: అహన్యహని భూతాని।
గచ్ఛంతీహ యమాలయం।
శేషాః స్థిరత్వ మిచ్ఛంతి।
కిమాశ్చర్య మతః పరం॥

ప్రతి దినము, ప్రతిక్షణము యెందరో ప్రాణులు మరణించు చున్నారు. కాని తక్కినవారు మేము మాత్రము శాశ్వతముగ ఇచటనే యుందుము అని తలంచుచున్నారు. ఇంతకంటే ఆశ్చర్యమేదైనయున్నదా?

(ఈ వాక్యములను ధర్మరాజు యక్షునితో పలికెను. దేహమెప్పుడును శాశ్వతము కాదు. పుట్టిన శరీరము ఏనాడైనను గిట్టక మానదు. అది స్థిరమని తలంచుట వెఱ్ఱి. కాని అవివేకులు అది స్థిరమని తలంచుచున్నారు. ఆహా! ఇది ఎంతటి ఆశ్చర్యకరమైన విషయము! కావున దేహము అశాశ్వతమని భావించి దేహాతీతమగు ఆత్మను గూర్చి అన్వేషించుట శ్రేయస్కరము.)



## సఫలేంద్రియములు

సా రసనా తే నయనే తావేవ కరౌ స ఏవ కృతకృత్యః
యా యే యౌ యో భర్గం వదతీక్షేతే సదార్చతః స్మరతి

భగవన్నామ ముచ్చరించు నాలుకే నాలుక! భగవత్స్వరూపమును సందర్శించు కన్నులే కన్నులు! భగవంతుని పూజించు చేతులే చేతులు! సదా భగవానుని స్మరించుచుండువాడే కృతకృత్యుడు!

---

When there is conflict between the heart and the brain let the heart be followed It is the heart which takes one at the highest plane, which intellect can never reach.

హృదయమునకు, బుద్ధికి సంఘర్షణ వచ్చినచో హృదయమునే అనుసరింపుము. ఏలయనగా హృదయము మహోన్నతమగు దైవస్థానమునకు మనుజుని గొనిపో గలదు. బుద్ధి, మనస్సు అచటికి చేరలేవు.

## గ్రోమోర్

## GROWMORE

బయట పంటలను బాగా పండించండి!
లోన సద్గుణాలను బాగా వృద్ధిచేయండి!
నేల దున్ని కలుపు తీయండి!
బుద్ధిని మథించి పాపాలను గెంటివేయండి!
భుక్తికై అన్నివిధాల కృషిచేయండి!
ముక్తికై సర్వవిధాల పాటుపడండి!

True education means learning to look at things through the eyes of God.

దైవదృష్టితో పదార్థములను వీక్షించుటను నేర్చుకొనుటయే నిజమగు విద్య.

---

Hero becames zero if he forgets God,

దేవుని మఱచినచో గొప్పవారుకూడ తలక్రిందులై పోగలరు.



## వేదాంతకేసరి

తావద్గర్జన్తి శాస్త్రాణి జంబుకా విపినే యథా
న గర్జతి మహాశక్తిః యావద్వేదాన్త కేసరీ

అరణ్యమున సింహము గర్జించనంతవరకు యితర మృగములు శబ్దము చేయుచుండును. అట్లే మహాశక్తివంతమగు వేదాంత సింహము గర్జించనంతవఱకు మాత్రమే యితర శాస్త్రములు పలుకుచుండును.

(వేదాంత జీవితముయొక్క చరమ లక్ష్యమగు ఆత్మసాక్షాత్కారమును బోధించును గంభీరమగు ఈ వేదాంత శాస్త్రమును మించిన మఱియొక శాస్త్రములేదు కావుననే దీనిని సింహముగ పోల్చి చెప్పిరి. ఇట్టి మహోన్నత వేదాంతత్త్వమును తమ తమ జీవితకాలములో సర్వులను అనుభూతమొనర్చుకొని తరింతురు గాక!)

## అల్పుడెవడు

కేచిద్వతన్తి ధనహీనజనో జఘన్యః
కేచిద్వదన్తి కులహీనజనో జఘన్యః
వ్యాసో వదత్యఖిల వేదవిశేషవిజ్ఞో
నారాయణస్మరణహీనజనో జఘన్యః.

ఈ ప్రపంచమున అల్పుడెవడు? అను ప్రశ్న పూర్వముదయింప, కొందఱు "డబ్బు లేనివాడు అల్పుడు" అని చెప్పిరి. మఱికొందఱు 'తక్కువ కులము గలవాడు అల్పుడ'ని చెప్పిరి. ఈ ప్రకారముగ జనులు రకరకములుగ వలుకుచుండిరి. కాని సమస్త వేద వేదాంగములను క్షుణ్ణముగ నెఱిగిన శ్రీ వేదవ్యాస మునీంద్రులు భగవన్నామస్మరణ చేయనివాడే లోకమున అల్పుడని వచించి జనుల యీసంశయమును నివారించి వైచెను.

(ధనముగాని, కులముగాని, మనుజుని గొప్పతనమును నిర్ణయింపవు. భక్త్యాది సద్గుణములే నిర్ణయించును. అవి లేనివాడు ఎంత ధనవంతుడైనను, కులవంతుడైనను, బలవంతుడైనను, సౌందర్యవంతుడైనను అల్పుడే యగును.)



## 15. అనర్థములు

స్తేయంహింసాఽనృతందంభః కామఃక్రోధఃస్మయోమదః
భేదో వైరమవిశ్వాసః సంస్పర్ధా వ్యసనాని చ.

ఏతే పంచదశానర్థా హ్యర్థమూలా మితా నృణామ్,
తస్మాదనర్థమర్థాఖ్యం శ్రేయోఽర్థీ దూరతస్త్యజేత్. 2.

1. దొంగతనము 2. హింస. 3. అసత్యము 4. దంభము 5. కామము 6. క్రోధము 7. గర్వము 8. మదము 9. భేదభావము 10. వైరము 11. అవిశ్వాసము 12. స్పర్ధ 13. విషయలోలత్వము 14. జూదము 15. మద్యపానము – అను యీ పదునైదు దుర్గణములు మనుజునకు అనర్థమును గలుగుజేయునవై యున్నవి. కాబట్టి శ్రేయోభిలాషియగువాడు వానిని దూరముగ తొలగించి వేయవలెను,

(ఆత్మసాక్షాత్కారమునకు చిత్తశుద్ధి చాల అవసరము. చిత్తము శుద్ధపడవలెనన్న అందలి దుర్గుణములు, దుర్వాసనలు సమూలముగతొలగిపోవలయును. కాబట్టి దైవానుభూతిని కాంక్షించు వారు మొట్ట మొదట తమ చిత్తమందలి దుర్వృత్తులన్నిటిని ఏరి పారవేయవలసి యుండును.)

## 4. తరగతుల జనులు

1. ఉత్తములు – తప్పుగానక సర్వమొప్పుగా గైకొని శ్లాఘింతు రెంతయు సరసజనులు.
2. మధ్యములు – తప్పును తప్పుగ నొప్పు నొప్పుగ గాంచి ప్రకటింతు రెంతయు ప్రాజ్ఞ జనులు.
3. అధములు – తప్పులేగైకొనియొప్పులదిగ ద్రొక్కి దూషింతు రెంతయు దుష్టజనులు.
4. అధమాధములు – ఒప్పులెల్లను బల్మితప్పులుగా జేసి కలహింతురెంతయు గలుషజనులు.

(మొదటి రెండు తరగతుల అనుసరణీయములు, తక్కిన రెండును త్యాజ్యములు అని గ్రహింపనగును.)

---

It is only when you let go the desire that the desire fructifies.

కోరికను యెపుడు వదలివేయుదువో, అప్పుడే ఆ కోరిక నీకు ఫలించును.



## 6. దోషములు

షడ్దోషాః పురుషేణేహ హాతవ్యా భూమిమిచ్ఛతా
నిద్రా తంద్రా భయం క్రోధ ఆలస్యం దీర్ఘసూత్రతా.

(శ్రేయమును కాంక్షించు మానవుడు యీ క్రింది ఆఱుదోషములను పరిహరించుకొనవలెను.— 1. అతినిద్ర 2. మత్తు 3. భయము 4. కోపము 5. సోమరితనము 6. మందత్వము.

(పై దోషములు తమోగుణ, రజోగుణ జనితములు. వాని నెంత శీఘ్రముగ మనుజుడు పోగొట్టగల్గునో అంత త్వరితముగ మోక్షమార్గమున జనగలడు. కావున విజ్ఞుడు ప్రయత్నపూర్వకముగ వానిని తొలగించుకొనవలెను.)

---

Devotion towards God increases in the same proportion as attachment towards the sense-objects decreases.

దృశ్యపదార్థముల దెంతెంత ఆసక్తి తగ్గుచుండునో, దేవునియందంతంత భక్తి వృద్ధియగుచుండును.

## ప్రాణాయామము

| | | |
|---|---|---|
| కోహం— | (నేనెవరు అని విచారించుట) | —పూరకము |
| సోహం— | (ఆ పరమాత్మయే నేను అని భావించుట) | —కుంభకము |
| నాహం— | (ఈ దేహాదులు నేను కాదు అని నిశ్చయించుట) | —రేచకము |

★

The remedy for weakness is not brooding over weakness but thinking of strength.

దుర్భలత్వమును పోగొట్టుకొనుటకు ఉపాయము దుర్బలత్వమును గూర్చియే పదేపదే చింతించుట కాదు. బలమునుగూర్చి విచారించుటయే దుర్బలత్వ నివారణోపాయమని యెఱుగవలెను.



## పుణ్యము పండినచో...

పుణ్యము పండినచో మనుష్యజన్మ వచ్చును.
ఇంకను పండినచో సత్కులమున జన్మించును.
ఇంకను పండినచో వేదప్రతిపాదితమగు ధర్మములందు అనురక్తి కలుగును.
ఇంకను పండినచో ఆత్మానాత్మవిచారణ సిద్ధించును.
ఇంకను పండినచో అఖండ ఆత్మతత్త్వానుభూతి కలుగును.

ఎన్నికోట్ల జన్మలందు చేసిన పుణ్యము ఫలించినపుడో ఆత్మానుభూతి (బ్రహ్మతత్త్వానుభూతి) జీవులకు సిద్ధించగలదు. అయితే అన్నిజన్మలవరకు వేచియుండక గతించిన జన్మలన్నియు అట్టి పుణ్యజన్మలని భావించి ఈ జన్మయందే ఆత్మ సాక్షాత్కారమును బడయుటకు యత్నించవలెను.

---

A wordly man is a spiritual bankrupt.

ప్రాపంచిక విషయలోలుడు పరమార్థక్షేత్రమున దివాలా తీసినవాడే యగును.

## ఆత్మసింహ విమోచనము

చిత్తతాం శృఙ్ఖలామేతాం స్వరూపజ్ఞానయుక్తితః
బిలాచ్చిత్తాన్మహాబాహో స్వాత్మసింహం విమోచయ.

విషయోన్ముఖచిత్తమను గొలుసుచే హృదయమను గుహాయందు బంధింపబడియున్నట్టి ఆత్మయను సింహమును ధీరుడగు ఓ జీవుడా! స్వస్వరూపజ్ఞానమను యుక్తిచే విడుదల చేయుము.

(స్వస్వరూప విచారణయే బంధవిముక్తికి కారణము కావున అద్దానిని నవలంబించి జీవుడు అజ్ఞానమను శృంఖలమును విచ్ఛిన్న మొనర్చి సింహకిశోరమువలె సంసారబంధమునుండి వినిర్గతుడగు గాక!)

---

**Learn to obey, the command will come by itself.**

మొదట విధేయతను నేర్చుకొనుము. ఆజ్ఞాపించు అర్హత దానంతట అదియే వచ్చును.



## జీవేశ్వర అభేదము

1. జీవశ్శివః శివో జీవః సజీవః కేవలః శివః
   తుషేణ బద్ధో వ్రీహి స్యాత్తుషాభావేన తండులః

2. ఏవం బద్ధస్తథా జీవః కర్మనాశే సదాశివః
   పాశబద్ధస్తథా జీవః పాశముక్తః సదాశివః

జీవుడే శివుడు. శివుడే జీవుడు. పొట్టుతో కూడినచో వడ్లగింజ, పొట్టు ఊడినచో బియ్యపుగింజ. అట్లే కర్మబద్ధుడు జీవుడు. జ్ఞానముచే అజ్ఞానము నశింప అజ్ఞాననాశముచే కర్మనాశము కలుగ ఆ జీవుడే సదాశివుడగుచున్నాడు. అవిద్యాపాశబద్ధుడైనచో జీవుడనబడును. ఆ జీవుడే తత్పాశవిముక్తుడైనచో సదాశివుడని పేర్కొనబడును.

(కావున ప్రయత్నపూర్వకముగ ఆత్మవిజ్ఞానమును సముపార్జించి అజ్ఞానపాశమును విచ్ఛిన్న మొనర్చి జీవుడు! శివుడై వెలయుగాక!)

As a magic lantern throws images upon a screen without in any way tarnishing it. so also all these worldly impressions are merely reflected upon the changeless God.

మ్యాజిక్ లాంతర తెరను కళంకితము చేయకనే దానిపై బొమ్మలను ప్రసరింపజేయునట్లు, ఈ ప్రపంచ భావనలన్నియు, ఈ దృశ్యపదార్థము లన్నియు నిర్వికార పరమాత్మయందు ప్రతిబింబితములై వర్తించుచున్నవి.

## ఇద్దరు సోమరులు

(ఇద్దరు సోమరులు ఒకచోట పడుకొని నిద్రించుచుండిరి. అందులో ఒకనికి ఉదయం 8 గంటలకు మెలకువరాగా వాడు కండ్లు మూసుకొని ప్రక్కవానితో యీ విధముగా అంటున్నాడు....)

ఒకడు : ఒరేయ్! తెల్లవారిందో లేదో దీపం వెలిగించి చూడరా!

ఇంకొకడు : కన్ను తెరవకుండానే నాకు అంతా తెలుస్తూ ఉంది. ఇంకా తెల్లవార లేదు. కాసేపు పడుకో.

(సాధకులు సోమరితనమును ఏ మాత్రము దరిని చేర్చరాదు. ఉషఃకాలమున, బ్రహ్మముహూర్తముననే నిద్రలేచి ధ్యానాదులను చక్కగ శీలించుకొనవలెను.)



## అధర్మనివారణోపాయము

**సర్వమాత్మని సంపశ్యన్నాధర్మే కురుతే మనః**
**తథా హి త్వం విశుద్ధాత్మా స్వదేహం క్షేప్స్యసే కథమ్.**

సర్వము ఆత్మస్వరూపమే యనియు, ప్రతి జీవియు తనవంటి ఆత్మరూపమే కలిగియున్నదనియు తెలిసికొను వాడు యిక అధర్మమెట్లు చేయగలడు? ఒక ప్రాణినెట్లు బాధింపగలడు? అంతయు తన స్వరూపమే అయియుండ ఇక ఇతరలను బాధించుట ద్వారా తన స్వరూపమునకే అపకార మెవడైనా తెచ్చుకొనునా? కావున అట్టి సర్వాత్మ భావము కలవాడెన్నటికి పరులను బాధింపడు. అధర్మము చేయడు. అధర్మ నివారణకీ ఆత్మవిజ్ఞానము చక్కని ఉపాయము!

---

Live and let live.

నీవు హాయిగా బ్రతుకుము. ఇతరులు కూడా అట్లు బ్రతుకుటకు వీలు కల్పించుము.

## దృగ్దృశ్య వివేకము

రూపం దృశ్యం లోచనం దృక్తద్దృశ్యం దృక్తు మానసం
దృశ్యా ధీవృత్తయస్సాక్షీ దృగేవ న తు దృశ్యతే.

రూపము చూడబడునది, కన్ను చూచునది. కన్ను చూడబడునది. మనస్సు చూచునది. మనస్సు (బుద్ధి వృత్తులు) చూడబడునది. సాక్షియగు ఆత్మ చూచునది. అనగా రూపమును కన్ను చూచును. కంటిని మనస్సు చూచును, మనస్సును ఆత్మ చూచును. ఆత్మ సర్వదా చూచునదే, (దృక్కు) కాని చూడబడునది (దృశ్యము) యెన్నటికిని కాదు.

(కావున అట్టి సర్వసాక్షియగు ఆత్మ స్థితియందే సదా విలు కథ కలిగియుండి పరమానందము నొందుట జీవుని కర్తవ్యము.)

---

The easiest way to make ourselves happy is to see that others are happy.

తాను సుఖము నొందుటకు సులభమైన మార్గము యితరులను సుఖపెట్టుటయే.



## విజయోపాయము

జయోఽస్తు పాండుపుత్రాణాం యేషాం పక్షే జనార్దనః
యతఃకృష్ణస్తతో ధర్మోయతేధర్మోస్తతో జయః.

పాండవుల పక్షమున శ్రీకృష్ణపరమాత్మయుండెను. అందుచే వారికి విజయము సంభవించెను. ఎచట కృష్ణు డుండునో అచట ధర్మముండును. ఎచట ధర్మముండునో అచట విజయము సిద్ధించును.

(కావున భక్తి జ్ఞానాదుల ద్వారా శ్రీకృష్ణపరమాత్మను తమ తమ హృదయములందు ప్రతిష్టింపజేసికొనినచో తమ తమ నెలవులందు స్థాపించుకొనినచో అచ్చోట విజయలక్ష్మి తాండవించు చుండును.)

---

When one realises his own Self to be the all, he cannot Desire, but simply enjoys everything as his.

ఎపుడు తన ఆత్మయే యీసమస్తము అని మను జుడు అనుభూతి మొనర్చుకొనునో, అపుడిక పదార్థము లను అతడు వాంఛింపలేడు. అంతయు తానేననియు మాత్రము ఆనందపడుచుండును.

You cannot be a slave of the flesh and at the same time be the master of the universe.

మాంసమయ దేహమునకు, విషయ భోగములకు దాసులవగుచు అదే సమయమున విశ్వము కంతకును ప్రభువుగ యెన్నటికిని నీవు కానేరవు.

(కావున విషయదాసత్వమును పరిత్యజించి దైవసాక్షాత్కారమును బడయుము.)

---

Moderation in temper is a virtue.
Moderation in priniciple is a vice.

కోపతాపములందు మితత్వము వహించుట సుగుణము. నియమపాలనమందు మితత్వము వహించుట దోషము.

(కోపతాపములను క్రమముగ తగ్గించుకొనుచు వచ్చి తుదకు అభ్యాసవశమున వానిని పరిపూర్ణముగ తొలగించివేయవలెను కాని ధర్మాచరణమందు, నియమమును సంపూర్ణముగ పాలించవలెను. అవియే పైవాక్యముల భావము.)



# ముకుంద వనము

కుంద కుంజ మముం పశ్య సరసీరుహలోచనే
అమునా కుందకుంజేన సఖీ మే కిం ప్రయోజనమ్

ఒక గోపిక : పద్మలోచనా! ఈ కుందవనము (మల్లెతోట) యెంత సొంపుగా ఉన్నదో చూడు!

ఇంకొక గోపిక : పిచ్చిదానా! "ము" లేని కుందవనము వలన మనకేమి ప్రయోజనము? "ము" ఉన్న కుందవనము అనగా ముకుందవనము (శ్రీకృష్ణుడు అను వనము) మనకు కావలయును.

[ప్రపంచవిషయములు ఎంత సోంపుగానున్నను, దైవచింతన దైవసాన్నిధ్యము, దైవగంధము లేనిచో అవియన్నియు వ్యర్థము లని భావము.]

---

Cleanliness is next to godliness.
నిర్మలత్వమే దైవప్రాప్తికి మార్గము.

# సర్వసంపదలకు మూలము

స్వర్గాపవరయోః పుంసాం రసాయాం భువిసంపదామ్
సర్వాసామపి సిద్ధీనాం మూలం తచ్చరణార్చనమ్.

స్వర్గమునకు, మోక్షమునకు ఈ ప్రపంచమునగల సమస్త సంపత్తులకు, సకల సిద్ధులకు మూలము భగవంతుని పాదపద్మములను సేవించుటయే యగును.

(భగవదనుగ్రహమువలననే సమస్తము సిద్ధించును, సమస్త శక్తులకును దైవకటాక్షమే మూలకారణము. కావున సమయమును వృథాచేయక దైవధ్యానమందు, భగవత్పాదార్చనయందు అద్దానిని వినియోగించవలెను.)

# ఆధ్యాత్మిక సాధనలు

## R4

Review – విచారణ
Repentence – పశ్చాత్తాపము
Resolution – మనోనిశ్చయము
Reconciliation – సమాధానము



Disciple - Sir ,when shall I be free?
Master – When 'I' shall cease to be.

శిష్యుడు : మహాత్మా! నే నెపుడు మోక్షమును పొందుదును.

గురువు : నేను అనునది తొలగిపోయినపుడు (అహం భావము తొలగిపోయినపుడు.)

. . . ♦ . . .

# రామనామప్రభావము

"రా" శబ్దోచ్చారణాదేవ ముఖాన్నిర్యాన్తి పాతకాః
పునః ప్రవేశభీత్యాచ "మ"కారస్తు కవాటవత్.

"రా" అను పదములోని మొదటి అక్షరమగు "రా" అనుదానిని ఉచ్చరింపగనే లోనగల పాపములన్నియు ముఖమునుండి బయటకు పారిపోవుచున్నవి. మరల "మ" అను అక్షరము నుచ్చరించుటతోడనే నోరు మూయబడుట వలన ఆ పాపములు తిరిగి లోనికి ప్రవేశింపలేక పోవుచున్నవి.

## అహంకారమునకు మచ్చుతునక

ఒకాయన : మా ఊళ్ళో ఐదువేల జనాభా ఉంది. కాని ఏమి లాభం? అంతా ఒట్టి దుర్మార్గులు.

ఇంకొకాయన : మంచివాడు ఒక్కడూ లేడా?

ఒకాయన : ఒక్కడుమాత్రం ఉన్నాడు,

ఇంకొకాయన : ఎవరాయన?

ఒకాయన : నేనే!

## UNO

U. N. O. — United Nation's Organisation.

యు. ఎన్. వో. ఐక్యరాజ్యసభ ప్రపంచ శాంతి యత్నించు సంస్థ. అట్లే U. N. O. అను పేరుగల మఱి యొక సంస్థ గలదు. అది ప్రపంచ శాంతికి యింకను ముఖ్యహేతువు.

అది యేదనగా—

U. N. O. — Ultimate Nameless Ocean of Bliss.

నామరూప రహిత సచ్చిదానందసాగర పరబ్రహ్మము.

**మహోన్నత శాంతిసౌఖ్యముల నిమిత్తము దీని నందరు తప్పక పొందవలెను.**



ఒకడు : మహాప్రభో! నన్ను మీ శిష్యుడుగా చేర్చుకుంటారా?

గురువు : నిన్ను చూస్తే నీలో తమోగుణము, బద్ధకం ఎక్కువగా ఉన్నట్లు తోస్తూంది. అది శిష్యులకు పనికిరాదు. కాబట్టి నిన్ను శిష్యుడుగా చేర్చుకోను.

ఒకడు : అయితే నన్ను శిష్యుడుగా చేర్చుకోరన్నమాట!

గురువు : అవును, చేర్చుకోను.

ఒకడు : పోనీండి: గురువుగా చేర్చుకోండి.

(శిష్యత్వమునకే అర్హుడు కానివాడు గురుత్వమున కెట్లు అర్హుడు కాగలడు? శిష్యునకు వినయ విధేయతలు అత్యావశ్యకము. అహంకారమును, దర్పమును తుడిచివేసి భక్తిశ్రద్ధలతో గూడినవాడై శిష్యుడు గురుసన్నిధియందు చాల అణకువతో ప్రవర్తించవలెను.)

# వాస్తవ కర్మ-వాస్తవ విద్య

తత్కర్మ యన్న బన్దాయ సా విద్యాయా విముక్తయే
ఆయాసాయాపరం కర్మ విద్యాన్యా శిల్పనైపుణ్యమ్

బంధము కలుగజేయని కర్మయే కర్మ. తదితర కర్మలన్నియు ఆయాసప్రదములే యగును. ముక్తిని గలుగజేయు విద్యయే విద్య. తక్కిన విద్యలన్నియు శిల్ప నైపుణ్య ప్రదర్శనమువంటివే యగును.

[పరమార్థకర్మ ఒకటియే బంధనమును తొలగించుననియు ఆధ్యాత్మిక విద్య యొకటియే ముక్తి నొసంగుననియు, కాబట్టి వాటి కొఱకే జనులు ప్రయత్నశీలురు కావలసినదనియు భావము.]

---

Wherever there is limitation, there is no bliss. Unlimited Atman is the store-house of eternal bliss.

పరిమితిగల దేనియందును ఆనందము ఉండదు. అపరిమితమైన ఆత్మయందే అనంతానందము ఉండును.



Impurity is a mere superimposition under which the real nature of man has been hidden.

అపవిత్రత, జీవుని సహజస్వరూపము కాదు, అది ఆగంతుకము. ఆరోపితము దానిలోపల జీవుని యథార్థ స్వరూపము దాగియున్నది. (అదియే ఆత్మ. అవరోధ రూపమగు అపవిత్రతను పారద్రోలుటద్వారా లోనగల నిర్మల దివ్య సహజ ఆత్మస్వరూపము అనుభూతము కాగలదు.)

...♦...

అనర్థం: నాది నాకు ఉండనీ, నీదికూడా నాకియ్యి—అను తలంపు.

స్వార్థం: నాది నాకు ఉండనీ, నీది నువ్వుంచుకో—అను తలంపు.

పరార్థం: నీది నువ్వుంచుకో, నాదికూడ నీవే తీసుకో—అను తలంపు.

పరమార్థం: నాదీలేదు, నీదీలేదు, అంతా పరబ్రహ్మం—అను తలంపు.

# కర్ణుని అభ్యర్థన

దేహీతి వచనం కష్టం నాస్తీతి వచనం
దేహి నాస్తీతి యద్వాక్యం మాభూజ్జన్మని జన్మని

"దేహి" (ఇమ్ము) అని ఒకరిని అడుగుట నాకు కష్టము. అట్లే ఎవ్వరైన అడిగినపుడు "లేదు" అని చెప్పుటయు నాకు కష్టము. కాబట్టి "దేహి, నాస్తి" (ఇమ్ము, లేదు) అను యీ రెండు పదములు జన్మ జన్మాంతరము నాకు లేకుండుగాక!

(కర్ణుడు శ్రీకృష్ణుని ఈ ప్రకారముగ అర్థించెను. కర్ణుని యొక్క అపారదానశీలత్వము, దాతృత్వము పై వాక్యములచే స్పష్టముగ వెల్లడియగుచున్నది)

---

The greatest sin in fear.

భయపడుటయే పాపములలోకెల్ల గొప్ప పాపం

(తాను అభయ ఆత్మస్వరూపుడేయని సదా తలంచుచు పాపమును దరికి రాకుండ చూడవలెను.)



Search the human mind and find out the one who made it.

మనస్సును పరిశోధించి ఆ మనస్సును నిర్మించిన మహానుభావుని (దేవుని) కనుగొనుము.

(మనస్సునుకూడ సాక్షిగా జూచువాడే ఆత్మ, లేక దైవము. కావున మనస్సుతోనూ, ఆమనోగత వికారముతోనూ తాదాత్మ్యము నొందక, ఆ మనస్సును సాక్షిగాజూచు స్థితిలో నిలకడకలిగియున్నచో జీవితము ధన్యమైనట్లే.)

## నల్లుల మంచము

నల్లుల మంచంముపై పరుండువానికి రాత్రి నిద్ర పట్టదు. ఒకవేళ పట్టినా అది సుఖనిద్రకాదు. అతని నిద్రకు నల్లుల పోట్లచే మధ్య మధ్య విఘాతం కలుగుతూ ఉండును. చక్కని నిద్రపట్టే వేళకు ఏదో ఒక నల్లి తీవ్రంగా పోటు పొడిచి అమాంతంగా ఆ నిద్రను చెడగొడుతూ ఉండుట లోకంలో సహజం. కనుకనే నల్లుల మంచంపై పడుకున్నవానికి రాత్రంతా అటో ఇటో దొర్లటం తప్ప మఱియొక కార్యక్రమం ఉండదు.

ఈ సంసారం అట్టి నల్లుల మంచం. దీనిలో ప్రవేశించినవానికి పూర్ణసుఖం శూన్యం. ఒకవేళ ఏదైనా ఒకింతసేపనుభవించినా అది అవిచ్ఛిన్నంగా ఉండదు. దుఃఖమిశ్రితమై యుండును. ఈ సంసారమను మంచంపై హాయిగా నిద్రపట్టే అవకాశం తక్కువ, కావున సుఖనిద్రకై ఉపాయమును అన్వేషించవలసి యున్నది.

అజ్ఞానము, అరిషడ్వర్గము, తదితర దుర్గుణములే నల్లులు. ఆధ్యాత్మిక సాధనలచే వాని నెట్టులైనను తొలగద్రోసుకొని దులిపివైచి బ్రహ్మానంద రసానుభూతి యను నిర్వికల్ప సుఖమును, హాయినిద్రను జీవుడు అనుభవించవలెను.



ఒక స్త్రీ ఒకచేత ధాన్యము దంచుచు, మరొ ప్రక్క బియ్యము బేరము చేయుచు, కాళ్ళతో ధాన్యమును కుప్పచేయుచు, రోకలి కాలికి దగలకుండ జూచుకొనునట్లు, ప్రపంచ కార్యములో నుండియు, భగవంతునిపై మనస్సు నిలుపవలయును.

—శ్రీరామకృష్ణ పరమహంస.

## జగత్తు కలదా?

యది సత్యం భవేద్విశ్వం సుషుప్తావుపలభ్యతామ్
యన్నోపలభ్యతే కించిదతోఽసత్స్వప్నవన్మృషా.

ఈ జగత్తు సత్యమైనది అగుచో సుషుప్తియందును అది పొందబడవలసియుండును. అట్లు పొందబడుటలేదు. కాబట్టి అది అసత్యమైనదే యగును. స్వప్నపదార్థమువలెఅది మిథ్యాభూతయే అయియున్నది. [త్రికాలమందును (జాగ్రదాద్యవస్థలయందు) ఒకే విధముగ నుండునదియే సత్యపదార్థమని యెఱుగవలెను. కావున ఆత్మయొకటియే సత్యము. తదితరమగు దృశ్యజగత్తంతయు అసత్యమే యగును.]

'Whomsoever you may worship with singleness of faith and devotion as the one God of the universe, in whatsover form as Shiva, Rama, Vishnu etc., you will get Moksha, - to that sturdy ancient class I am proud to belong.

"శివుని రూపముగ కాని, రాముని రూపముగ గాని, విష్ణు రూపముగ గాని నీవు యెవరిని అనన్య భక్తితో, విశ్వాసముతో ఈ ప్రపంచముయొక్క ఏకైక దైవముగ ఆరాధించినప్పటికిని మోక్షమును బడయ గలవు" అను విశాలభావమును బోధించిన గంభీర సనాతన మతమునకు చెందినవాడని నేను సగర్వముగా భావించుచున్నాను.

—స్వామి వివేకానంద.

---

The heart of the material world is a mere hollow.

భౌతిక ప్రపంచము లోపల కలది వట్టిగుల్లసుమా!

(నామరూపాత్మక జగత్తు క్షణికమైనదని యెఱుగవలెను.)



Religion is a mysterious process by which the mind or intellect reaches back and loses itself in the inscrutable source of the Great Beyond.

మనస్సులేక బుద్ధి వెనుకకు మఱలి నిగూఢమైన తనయొక్క మూలస్వరూపమందు, అనంతాత్మయందు విలీనమైపోవు అద్భుతమగు పద్ధతియే మత మనబడును.

---

## ధన్యాతి ధన్యుడు

క్షణం వా న వృథా కాలం నయేద్యస్తు స ధన్యవాన్
స ఏవ సుకృతీ లోకే పూర్ణవైరాగ్యభాగ్యవాన్.

ఎవడు ఒక్కక్షణకాలమైనను వృథాచేయక దైవ చింతనయందు గడుపునో అట్టివాడే ధన్యుడు. అతడే యీ ప్రపంచమున మహాసుకృతము నాచరించినవాడు. మఱియు నాతడే పూర్ణవైరాగ్యమును మహా భాగ్యమును బొందినవాడు.

# చతుర్విధ సాధనలు

దేహేఽస్థిమాంస రుధిరేఽభిమతిం త్యజ త్వం
జాయాసుతాదిషు సదా మమతాం విముంచ
పశ్యానిశం జగదిదం క్షణభంగనిష్ఠం
వైరాగ్యరాగరసికో భవభక్తినిష్ఠః.

1. రక్తమాంసములతోను, ఎముకలతోను గూడిన యీ దేహముపై అభిమానమును వీడుము.

2. భార్యాపుత్రాదులపై మమత్వమును సర్వదా విడనాడుము.

3. ఈ జగత్తంతయు క్షణభంగురమనియు, ఈ భోగాదులన్నియు మూణ్ణాళ్ళ ముచ్చట్లనియు చక్కగ తెలిసికొనుము.

4. వైరాగ్యము, భగవద్భక్తి మిక్కుటముగ కలిగి యుండుము.



# సర్వబంధ విమోచనము

జాగ్రత్స్వప్న సుషుప్త్యాది ప్రపంచం యత్ప్రకాశతే
తద్బ్రహ్మాహమితి జ్ఞాత్వా సర్వబన్ధైః ప్రముచ్యతే.

జాగ్రత్తు, స్వప్నము, సుషుప్తి మొదలగు అవస్థలన్నిటిని (దృశ్య ప్రపంచమంతటిని) ఏ చైతన్యము (ప్రజ్ఞ) ప్రకాశింప జేయుచున్నదో, ఆ చైతన్య రూప బ్రహ్మమే నేను అని యెరిగినవాడు సమస్త బంధములనుండి విడివడుచున్నాడు.

(సర్వబంధ విముక్తికి స్వస్వరూప పరిజ్ఞానమే ఉపాయమని గ్రహించి, తాను సర్వజగత్ప్రకాశమగు ఆత్మయే యని నిరంతరము మననము చేయుచుండవలెను.)

# నిరహంకారమునకు మచ్చుతునక

ఒకరు : సోక్రటీస్ మహాశయా! తమరు గొప్ప తత్త్వవేత్తలు. తమకు అన్నీ తెలుసు.

సోక్రటీస్ : నాకు తెలిసిందల్లా ఒక్కటే.

ఒకరు : అదేమిటో సెలవిస్తారా?

సోక్రటీస్ : నాకేమీ తెలియదని.

## వక్త-ప్రవక్త

వక్త: తాను చెప్పునది చేయకపోవచ్చు; తాను చేసినది చెప్పకపోవచ్చు.

ప్రవక్త: తాను చేసినదానినే చెప్పును; తాను చెప్పినదానినే చేయును.

(లోకములో వక్తలు లెక్కకుమించి కలరు. ప్రవక్తలు మాత్రము చాల అరుదు. ఆచరించి ఇతరులకు మార్గదర్శకు డగునట్టి ప్రవక్తస్వభావమే శ్రేయోదాయకమై యున్నది.)

## మూఢత్వమును విడనాడవలెను

తాతస్య కూపోఽయమితి బ్రువాణాః
క్షారం జలం కాపురుషాః పిబన్తి
యథా భవన్తో వివిచారవన్త
స్తథాఽనిశం మా భవతాఽజ్ఞతాప్తై.

'ఇది మా తండ్రి తాతలు త్రవ్వించిన నూయి' అని చెప్పి సమీపముననున్న మంచినీటిని వదలి ఉప్పునీటినే త్రాగువారు పిరికిపందలే యగుదురుగాని ధీరులు కానేరరు. అట్లే 'మా పూర్వీకులు చార్వాకులు, నాస్తికులు' అని తలంచి ఉత్తమ అధ్యాత్మ శాస్త్రమును విడనాడి వారి దుర్మతమునే



అనుసరించుట అజ్ఞత్వమే యగును. అంధత్వమే యగును. కాబట్టి అట్టి అంధత్వమును విడనాడి సచ్ఛాస్త్రమును అవలంబించి ఆత్మజ్ఞానమును బడయవలయును.

---

**Past modified by the present is the future.**

వర్తమానకాలముచే సంస్కరింపబడిన భూతకాలమే భవిష్యత్కాలము.

(ఇప్పటి సదాచరణచే పూర్వపు దురాచరణను మానుకొని తద్ద్వారా భవిష్యత్ పవిత్ర జీవితమును రూపొందించుకొనవలెనని భావము.)

---

**The only religion that ought to be taught is the religion of fearlessness.**

నిర్భయత్వ మతమే జనులకు బోధింపదగిన ఏకైక మతము.

(భయమే సమస్త పాపములకును మూలము, తన సహజమగు ఆత్మస్వరూపమును మఱచుటయే భయమునకు కారణము. కావున స్వస్వరూపము నెఱిగి భయమును పారద్రోలవలెను. మఱియు అట్టి నిర్భయత్వమునే జనులకు బోధించవలెను.)

## పాముకాటుకు మందు

సంసార సర్పదష్టానాం జన్తూనామవివేకినామ్
చన్ద్ర శేఖరపాదాబ్జస్మరణం పరమౌషధమ్.

సంసార సర్పముచే కరవబడినవారును, అవివేకులు నగు జనులకు భగవత్పాదారవింద సంస్మరణమే పరమౌషధము.

(కాబట్టి భగవన్నామమును నిరంతరము స్మరించుచు సంసార దుఃఖము నుండి జనులు విడివడుదురుగాక !)

## మహాలాభము

న ఏష పరమో లాభః సైషాస్య పరమా గతిః
స ఏష పరమానన్దో యా స్థితిః కేవలాత్మనా.

కేవలము ఆత్మయందు స్థితిగల్గియుండుట యేది కలదో, అది ప్రపంచములోని అన్నిలాభముల కంటెను, గొప్ప లాభము. అన్నిగతులకంటెను గొప్పగతి. అన్ని ఆనందముల కంటె గొప్ప ఆనందము.

(దృశ్యపదార్థముల నుండి మనస్సును మరలించి, అంతర్ముఖ మొనర్చి ఆత్మయందు స్థాపించినచో అత్తరి కలుగు ఆనందము ప్రపంచములోని అన్ని సుఖములకంటెను గొప్పదని



శాస్త్రములు, మహనీయులు ఉద్ఘోషించుచున్నారు. కావున వివేకవంతుడు ప్రాపంచిక విషయములయెడల వైరాగ్యమును జేబట్టి అట్టి మహోన్నతి ఆత్మసుఖముకొఱకై అన్వేషించుగాక !)

---

Wage war against your animalistic instincts and come out Victorious.

నీ పాశవిక వికారములపై యుద్ధమును ప్రకటించి వానితో తెగించి పోరాడి జయమును వరింపుము.

## ఓ మనస్సా! వినుము

మనోమాస్తుతే క్లేశదః క్రోధలేశో!
మనోమాస్తు కామో వికారస్యమూలమ్॥
మనో నోమదం దుష్ట మంగీకురుత్వమ్।
మనోమాస్తుతే మత్సరో మాచ దంభః ॥

క్రోధ మెప్పటికిని ఖేదమును కల్గించును. కామము లనేక వికారములను కల్గింపజేయును. మద మత్సర దంభములు అతినింద్యములు. కావున నో మనసా! వాటిని వదలి వేయుము.

... ♦ ...

## ధర్మ చతుష్టయము

త్యజ దుర్జన సంసర్గ భజ సాధుసమాగమం
కురు పుణ్యమహో రాత్రం స్మర నిత్యమనిత్యతాం.

1. దుర్జన సాంగత్యమును విడనాడుము.

2. సజ్జన సాంగత్యమును గలిగియుండుము.

3. అహోరాత్రములు పుణ్యసంపాదనమును గావింపుము.

4. శరీరాది దృశ్యపదార్థముల యొక్క అనిత్యత్వమును గూర్చి బాగుగ స్మరించుచుండుము.

## కర్మసాక్షులు

ఆదిత్యచంద్రా వనిలోఽనలశ్చ
ద్యౌర్భూమిరాపో హృదయం యమశ్చ
అహశ్చ రాత్రిశ్చ ఉభేచ సంధ్యే
ధర్మశ్చ జానాతి నరస్య వృత్తమ్.

సూర్యుడు, చంద్రుడు, వాయువు, అగ్ని, ఆకాశము, భూమి, జలము, హృదయము, యముడు, పగలు, రాత్రి



రెండు సంధ్యలు, ధర్మము-ఇవియన్నియు మానవుని ప్రవర్తనను సాక్షి రూపమున గమనించుచుండును.

(ఎవరును చూచుటలేదుకదా యని పాపకార్యమును చేయరాదు. సదా ధర్మప్రవృత్తి కలిగి జీవితమును పవిత్రవంత మొనర్చుకొనవలెను.)

Expansion is life, contraction is death. Love is expansion, selfishness is contraction.

వికాసమే జీవితము, సంకుచితత్వమే మృత్యువు
ప్రేమయే వికాసము, స్వార్థపరత్వమే సంకుచితత్వము.

(ప్రేమ, దయ, కరుణ గలిగి, స్వార్థపరత్వమును పారద్రోలి జీవితమును వికాసవంతముగ నొనర్చుకొనుటయే జనుల కర్తవ్యము.)

## మహా శస్త్రము

క్షమా శస్త్రం కరే యస్య దుర్జనః కిం కరిష్యతి
అతృణే పతితో వహ్నిః స్వయమేవోపశామ్యతి.

క్షమ (ఓర్పు) అను ఆయుధము యెవని చేతులయం దుండునో ఆట్టి వానిని దుర్జను లేమి చేయగలరు! గడ్డి లేని చోట పడిన నిప్పు దానంతట అదే చల్లారిపోవును గదా!

(ఓర్పు) అనునది ఒక చక్కని సుగుణము, శత్రువులైన అసుర గుణములను ఎదుర్కొనుటయం దిది గొప్ప ఆయుధము వలె పని చేయును.)

---

ఒకడు :- ఏమండీ! ఏ ఉద్యోగం చేస్తున్నారు?

ఇంకొకడు :- ఉద్యోగమంటే అర్థమేమిటో తెలుసునా? ఉత్ + యోగం - ఉత్ అనగా ఊర్ధ్వము. యోగ మనగా కలయిక. పరబ్రహ్మముతోటి కలయికయే వాస్తవమగు ఉద్యోగం - ఇపుడు ఆ ఉద్యోగమే చేస్తున్నా! దైవచింతనలో కాలం గడుపుతున్నా!

## సర్వశాస్త్రార్థ సంగ్రహము

1\. శ్లో॥ శుభాశుభాభ్యాం మార్గాభ్యాం వహన్తీ వాసనా సరిత్
పౌరుషేణ ప్రయత్నేన యోజనీయా శుభే పథి.



2\. అశుభేషు సమావిష్టం శుభేష్వేవావతారయేత్
ప్రయత్నాచ్చిత్తమిత్యేష స్సర్వశాస్త్రార్థ సంగ్రహః.

వాసనాస్రవంతి (చిత్తసంస్కారము) శుభమార్గము, అశుభ మార్గము—అను రెండు మార్గముల గుండా ప్రవహించు చున్నది. అశుభమార్గము గుండా పోవు వాసనలను, చిత్త సంస్కారములను నిరోధించి ప్రయత్నపూర్వకముగ శుభ మార్గమునందే నియోగించవలెను. ఇదియే శాస్త్రముల యొక్క సారము.

---

భగవన్మార్గము శూరవీరులకె
పిరికిపందలకు కాదన్నా!
తెగువతో ప్రాణములొడ్డియైనను
పేరు నిలుపుకోవలేనన్నా!

## చిత్తపక్షి

విషయాణాం స్మృతిశ్చాసా
పక్షౌ ద్వౌ చిత్తపక్షిణః
తాభ్యా ముడ్డీయతే చిత్తం
తదుచ్ఛేదేన శామ్యతి.

శబ్దస్పర్శాది విషయములను గూర్చిన స్మృతి (సంకల్పము), వానియందలి ఆశ — అను యీ రెండును పక్షికి రెండు రెక్కలవంటివి ఆ రెండు రెక్కలతోనే అది యెగురుచుండును. వానిని తొలగించినచో యిక ఆ మనస్సు నిశ్చలముగ పడియుండును.

కాబట్టి విచారణచేతను, వైరాగ్యముచేతను, దృశ్య విషయములందు విరాగమును కలుగజేసికొని, విషయచింతనమును, విషయాశను తొలగించుకొనినచో, మనస్సు యిక బయటకు పరుగులిడక ఆత్మయందే నిలకడ కలిగియుండును.)

## మరల తల్లిపాలు త్రాగనివారు

యే మానవా విగతరాగ వరావరజ్ఞా
నారాయణం సురగురుం సతతం స్మరన్తి.
ధ్యానేన తేన హతకిల్బిష చేతనాస్తే
మాతుః పయోధరరసం న పునః పిబన్తి.

ఏ మానవులు రాగద్వేషరహితులును, ఇహపరముల తత్త్వమును తెలిసినవారును, దేవగురుడగు శ్రీమన్నారాయణుని యెల్లపుడు స్మరించువారును, అట్టి నిరంతర భగవద్ధ్యానముచే పాపమును భస్మీపటల మొనర్చుకొనిన వారును



అయియున్నారో, అట్టి మహనీయులు మరల తల్లిపాలు త్రాగకుందురు. (మరల జన్మింపకుందురు.) జన్మరాహిత్యరూప శాశ్వత కైవల్యమును బొందుదురని భావము.

---

Activity of the mind is the manifestation of inferior strength, calmness of the superior.

మనస్సు కదలునపుడు వ్యక్తమగునది అల్పభౌతిక శక్తి. మనస్సు నిశ్చలముగా నుండునపుడు వ్యక్తమగునది అపార దైవశక్తి.

## నిర్భయత్వ మెట్లు చేకూరును?

రజ్జుసర్పవదాత్మానం జీవం జ్ఞాత్వా భయం వహేత్
నాహం జీవః పరాత్మేతి జ్ఞాతశ్చే న్నిర్భయో భవేత్.

రజ్జుసర్పమువలె (తాటియందు పామువలె) తాను జీవుడని తలంచినచో భయము కలుగును. 'నేను జీవుడను కాను. సర్వోత్కృష్టమగు ఆత్మను' అని యెఱిగినచో మనుజుడు నిర్భయుడై చెన్నొందును.

(కావున తాను పంచకోశాత్మకమగు ఉపాధి కాదనియు, ఆ ఉపాధికి సాక్షియై విలసిల్లుచున్న ఆత్మయే యనియు నిరంతరము భావించుచు నిర్భయుడై మెలగవలయును.)

## సోమరి శిష్యుడు

గురువు :- శంభూ ! ఆశ్రమం లోపలికి మేకలు ప్రవేశించి పూలమొక్కలన్నీ తినివేస్తుంటే తోలకుండా అట్లా చూస్తున్నావేమి ?

శిష్యుడు :- అవి ఏవైపునుండి వచ్చినవా అని ఆలోచిస్తున్నా.

## భక్తుల సాన్నిధ్యమహిమ

తత్రైవ గంగా యమునా చ వేణీ
గోదావరీ సింధు సరస్వతీ చ
నద్యః సమస్తా అపిదేవ ఖాతా
వసన్తి యత్రాచ్యుతసత్కథాపరాః.

ఎచట భగవంతుని దివ్యచరిత్రను వర్ణించుట యందు తత్పరులైయుండు భక్తవరేణ్యులుందురో, అచ్చోటనే గంగ యమున, కృష్ణవేణి, గోదావరి, సింధు, సరస్వతి మున్నగు సమస్త పుణ్యనదులు, సముద్రములు వచ్చి చేరును. (ఆ చోటు మహా పవిత్రమై యలరారుననియు, కావున అట్టి మహనీయుల సాంగత్యము గలిగి యుండవలయుననియు భావము.)

* * *



ఒకరు :- మహాత్మా ! విగ్రహారాధన మంచిదంటారా?

శ్రీరమణమహర్షి :- విగ్రహారాధన చెయ్యనివాడెవడు? పొద్దున లేచింది మొదలు యెవరి విగ్రహానికి వారు పళ్ళు తోమడమూ, స్నానం చేయించడమూ, జుట్టు దువ్వడమూ, మూడు పూటలూ నైవేద్యం సమర్పించడం జరుగుతూంది గదా !

## కలికాల ఏకైక సుగుణము

కలేర్దోషనిధే రాజ న్నస్తి హ్యేకో మహాన్ గుణః
కీర్తనాదేవర కృష్ణస్య ముక్తబన్ధ పరం వ్రజేత్.

కలికాలమున అనేక దోషములున్నప్పటికిని ఒక్క మహత్తర సుగుణము మాత్రము కలదు. అది యేదనగా శ్రీకృష్ణపరమాత్మయొక్క సంకీర్తన మాత్రముచే (భగవన్నామస్మరణచే) మనుజుడు సంసారబంధరహితుడై మోక్షము నొందును.

(కాబట్టి భగవన్నామ సంకీర్తనము గావించుచు జీవితమును సార్థకపఱచుకొనుట శ్రేయస్కరము.)

If you tell me what you eat
I will tell you who you are

నీవు ఏమి తినెదవో చెప్పినచో
నీవు యెవరివో చెప్పెదను.

(ఆహారమును బట్టి మానవుని స్వభావ మేర్పడును. కాబట్టి ఆహారము సాత్త్వికముగ, మితముగ, దైవార్పితముగ, న్యాయార్జితముగ నుండులాగున చూడవలెను.)

## సుడిగుండము

| | |
|---|---|
| కర్మచే | ఫలము |
| ఫలముచే | భోగము |
| భోగముచే | వాసన |
| వాసనచే | జన్మ |
| జన్మచే | కర్మ |
| కర్మచే | ఫలము |

ఇదియొక మహా 'సుడిగుండము', ఆత్మజ్ఞానముచే కర్మసమూహామును దగ్ధమొనర్చివైచి జన్మరాహిత్యము నొందుటయే యీ సుడిగుండము నుండి తప్పించుకొను ఏకైక ఉపాయము. అట్లుకానిచో 'పునరపి జననం, పునరపి మరణం' ఇదే గతి.



Realise the Heaven within you and at once all the desires are fulfilled and all the misery and suffering are put an end to.

నీ యందలి స్వర్గమును (ఆత్మను) సాక్షాత్కరించుకొనుము. అపుడు వెంటనే నీ కోరికలన్ని ఫలించుటయే గాక, దుఃఖమంతయు శమించిపోవును.

## లెక్కింపదగిన సమయము

ఏష ప్రవాహేషు స ఏవ మన్యే
క్షణోఽపి గణ్యః పురుషాయుషేషు
అస్వాద్యతే యత్ర కయాపి భక్త్యా
నీలస్య బాలస్య నిజం చరిత్రమ్.

కాలప్రవాహమున కొట్టుకొనిపోవుచు పెక్కు జన్మలెత్తుచున్న మనుజుని యొక్క జీవితకాలమున లెక్కింపదగిన సమయమేది? భక్తితోగూడి ఏ క్షణమందు శ్రీకృష్ణునియొక్క (భగవంతుని) యొక్క దివ్యచరిత్రమును అతడు విని ఆనందించునో ఆ క్షణమే జీవితములో లెక్కింపదగినది, మఱియు సార్థకమైనది. తక్కిన జీవితమంతయు నిరర్థకమైనదేయగును.

శిష్యుడు—మహాత్మా! ఇటీవల భూకంపం రావటానికి కారణమేమైయుండునో సెలవిస్తారా?

గురువు—జనులలో అనుకంప(దయ)తగ్గిపోతున్నది కాబట్టి భూదేవివాళ్ళను కుదిపి కుదిపి వదిలిపెట్టుతున్నట్లు తోస్తున్నది

# అజేయుడు

ఆరూఢస్య వివేకాశ్వం
తీవ్ర వైరాగ్య ఖడ్గినః
తితిక్షావర్మయుక్తస్య
ప్రతియోగీ న దృశ్యతే.

వివేకమను గుఱ్ఱము నెక్కినవాడును, తీవ్ర వైరాగ్యమను ఖడ్గమును ధరించినవాడును, ఓర్పు అను కవచమును తొడిగికొనినవాడును అగు మనుజునకు ఇక ఎదిరి యెవరును ఉండబోరు. అట్టివాడు అజేయుడై వర్తించును.

[కాబట్టి వివేక వైరాగ్య తితీక్షాది సద్గుణములు కలిగియుండులాగున సర్వదా యత్నించవలెను.

---

Rise above the body, and then only your desires will be fulfilled, then only you will realise the divinity.

దేహభావమును దాటివేయుము, దేహమునకు అతీతుడవై వర్తింపుము. దేహస్ఫురణ లేకయుండుము. అపుడే నీయొక్క కోరికలన్నియు ఫలించును. అపుడే నీవు దైవత్వమును సాక్షాత్కరించుకొనగలవు.



# దివ్య ఔషధము

సంసారసర్ప దష్టానాం
జంతూనా మవివేకినాం
చంద్రశేఖర పాదాబ్జ
స్మరణం పరమౌషధమ్.

సంసారమను సర్పముచే కరవబడినవారికి, అజ్ఞానమను వ్యాధిచే పీడితులైనవారికి, పరమేశ్వరుని యొక్క పాదపద్మముల స్మరణమే గొప్ప ఔషధమైయున్నది.

[ఔషధ సేవనముచే రోగము నివారణమగునట్లు, భగవన్నామ స్మరణము, భగవచ్చింతనంయనుదివ్యౌషధముచే భవరోగము సమూలముగ తొలగిపోగలదు. కావున ఎల్లరు అట్టి పరమౌషధమును సేవించి సంసారదుఃఖమును తొలగించుకొందురుగాక !]

---

Man travels from lesser truth to higher truth, not from untruth to truth.

మనుజుడు చిన్న సత్యము నుండి పెద్ద సత్యమునకు ప్రయాణము చేయునే కాని. అసత్యము నుండి సత్యమునకు గాదు.

(విగ్రహారాధనను సమర్థించుచు ఒక మహనీయుడు పై వాక్యమును బల్కెను).

# యముని చండశాసనము

జిహ్వా న వక్తి భగవద్గురునామధేయం
చేతశ్చ న స్మరతి తచ్చరణారవిందం
కృష్ణాయ నో నమతి యచ్ఛిర ఏకదాపి
తానానయధ్వమసతోఽకృతవిష్ణుకృత్యాన్.

ఓ యమభటులారా! యెవరియొక్క నాలుక భగవన్నామమును ఉచ్చరింపదో, భగవద్గుణగణములును గానము చేయదో, యెవరి చిత్తము భగవంతుని చరణారవిందములను ధ్యానింపదో, యెవరి శిరస్సు ఒక్కసారియైనను శ్రీకృష్ణ మహాత్మకు వంగి నమస్కరింపదో, భగవత్సేవావిముఖులగు అట్టివారిని నా యొద్దకు తీసికొనిరండు!

(ఇది భాగవతమందలి శ్లోకము. యముడు ఈ ప్రకారముగ తన కింకరులకు చండశాసనమును గావించెను. కావున జనులు నాస్తికభావమును విడిచిపెట్టి భగవత్సేవాపరాయణులై యమ బాధను తప్పించుకొని సద్గతిని బడయుదురుగాక!)

Learn to be a servant and then you will be fit to be a master.

సేవకుడవై ఉండుటను మొదట నేర్చుకొనుము. ఆ పిదపనే అధికారపదవికి అర్హత చేకూరగలదు.



దారిద్ర్య రోగ దుఃఖాని
బన్ధన వ్యసనాని చ
ఆత్మాపరాధవృక్షస్య
ఫలాన్యేతాని దేహినామ్.

దారిద్ర్యము, రోగము, దుఃఖములు, బంధనము, కష్టములు మున్నగునవన్నియు తాను పూర్వము చేసిన పాపకర్మలను వృక్షముయొక్క ఫలములేయగును.

[కాబట్టి ఇకనైనను పాపకర్మలను విరమించి మానవుడు పుణ్య కార్యతత్పరుడు కావలయును.]

Help the hungry with food, the naked with cloth, the poor with money, and the fallen with spirit.

ఆకలిగొన్న వానికి అన్నమిడుము. దిగంబరులును, అర్థనగ్న శరీరులునగు దీనులను వస్త్రములనిచ్చి సహాయము చేయుము. బీదవారికి ధనసహాయము గావింపుము. అజ్ఞానులకు జ్ఞానమును ప్రసాదింపుము.

## భాగ్యవంతుడు

క్షణం వా న వృథాకాలం
నయేద్యస్తువ స ధన్యవాన్
స ఏవ సుకృతీ లోకే
పూర్ణవైరాగ్య భాగ్యవాన్

ఒక్క క్షణకాలమైనను వ్యర్థముచేయక దైవచింతన యందు కాలము గడుపువాడు ధన్యుడు. అతడే పుణ్యశీలుడు. మరియు పూర్ణవైరాగ్యమను భాగ్యమును బడసినవాడు.

———

The more you identify yourself with the moral coil the greater the fear, the greater the detachment, the lesser the fear.

ఎంతెంత అధికముగ ఈ దేహముతో నీవు తాదాత్మ్యమును (ఐక్యము) బొందుచుందువో, అంతంత అధికముగ నీకు భయము కలుగుచుండును. అట్టి దేహభ్రాంతి యెంతెంత తగ్గుచుండునో, భయమున్ను అంతంత సన్నగిల్లుచుండును.



## ముక్తి మార్గము

హృదయకమల మధ్యే దీపవద్వేదసారం
ప్రణవమయమతర్క్యం యోగిభిర్ధ్యానగమ్యమ్
హరిగురుశివయోగం సర్వభూతస్థమేకం
సకృదపి మనసా వైచిన్తయేద్యః స ముక్తః

హృదయకమల మధ్యమున దీపమువలె వెలుగునదియు వేదసారమైనదియు, ప్రణవ స్వరూపమును, తర్కసాధ్యము కానిదియు, యోగులచే ధ్యానముద్వారా పొందబడునదియు, హరి గురు శివుల సమ్మేళనా స్వరూపమును, సర్వ ప్రాణుల యందు వెలయునదియు, ఏకమైనదియునగు ఆత్మస్వరూపమును ఒక్కసారియైనను మనస్సుతో చింతన జేసినచో మనుజుడు మోక్షమును బడయగలడు.

———

## అహం

వర్ణక్రమములో 'అ'కారము మొదటిది. 'హ'కారము చివరిది. అనగా 'అహం'లో (ఆత్మలో) అన్నీ ఉన్నవని అర్థము. ఆ 'అహాం'ను తెలిసికొనినచో, సమస్తమును తెలిసికొనినట్లే యగును.

సాధకుడు :- ఓ కామక్రోధములారా! ఓ రాగద్వేషము లారా! దయచేసి నా శరీరమునుండి దయ చేయండి.

కామాదులు :- అయ్యా! మేము అంత సులభంగా తప్పుకునే వారం కాదు. అనేక జన్మలనుండి మాకిచట హక్కు భుక్తాలు ఏర్పడి ఉన్నాయి.

# సుభాషితములు

అస్థిరం జీవనం లోకే
అస్థిరం యౌవనం ధనం
అస్థిరం దారపుత్రాద్యాః
ధర్మః కీర్తిర్ద్వయం స్థిరమ్.

ఈ ప్రపంచమున జీవితకాలము స్థిరమైనది కాదు. యౌవనం, ధనము స్థిరములు కావు. భార్యాబిడ్డలు స్థిరమైన వారు కాదు. తాను చేసిన ధర్మము, తాను పొందిన కీర్తి మాత్రము స్థిరమైనవి.

దూషకశ్చ క్రియాశూన్యో
నికృష్టో దీర్ఘకోపనః
చత్వారః కర్మచండాలా
జాతిచండాల ఉత్తమః.

పరులను దూషించువాడు, సోమరిపోతు, పిసినిగొట్టు, దీర్ఘకాలము కోపము కలిగియుండువాడు — ఈ నలుగురు చండాలురతో సమానులు.

అర్థాగృహే నివర్తన్తే
శ్మశానే మిత్రబాన్ధవాః
సుకృతం దుష్కృతం చైవ
గచ్ఛన్త మనుగచ్ఛతి.

మనుజుడు మరణించిన పిదప అతని సంపదలు అతని వెంటరావు. ఇంటిలోనే నిలచిపోవును. స్నేహితులు, బంధువులు శ్మశానమువఱకు వత్తురు. తానుచేసిన పుణ్యము, తాను చేసిన పాపము మాత్రము తన వెంట వచ్చును.

దివా పశ్యతి నోలూకః కాకో నక్తం న పశ్యతి
అపూర్వః కోఽపి కామాన్ధః దివా నక్తం న పశ్యతి.

గ్రుడ్లగూబ పగలు చూడలేదు. కాకి రాత్రి చూడలేదు. కామాంధుడు పగలు, రాత్రి రెండువేళల చూడలేడు. (వివేకరహితుడై యుండునని భావము.)

ఖనన్తు పప్తపాతాలం భ్రమత్వాకాశమణ్డలే
ధావన్తు సకలాం పృథ్వీం నాదత్తముపతిష్ఠతే.

పాతాళలోకము వఱకు భూమిని త్రవ్వుచు పోయినను, ఆకాశమండల మంతయు సంచరించినను, భూతలమంతయు తిరుగాడినను పూర్వపుణ్యము లేనివానికి ఒకింతైనను సంపద లభించ నేరదు.



న వైరాగ్యాత్పరం భాగ్యం న బోధాదపరస్సఖా
న హరేరపరస్త్రాతా న సంసారాత్పరో రిపుః

వైరాగ్యమును మించిన భాగ్యము లేదు. జ్ఞానమును మించిన మిత్రుడు లేడు. (శ్రీహరిని (భగవంతుని) మించిన రక్షకుడు లేడు. (జనన మరణరూప) సంసారమును మించిన శత్రువు లేడు.

దూరస్థోఽపి సమీపస్థో యో వైమనసి వర్తతే
యో వైచిత్తేన దూరస్థః సమీపస్థోఽపి దూరతః.

మనస్సునందు మెలగువాడు దూరమున నున్నప్పటికిని దగ్గర నున్నవాడే యగును. మనస్సునందు మెలగనివాడు సమీపమున నున్నప్పటికిని దూరమున నున్నవాడగును.

ఈశ్వరత్వంచ జీవత్వం ఉపాధిద్వయ కల్పితం
ఉపాధ్యభావే త్వాత్మైవ స్వయం బ్రహ్మైవ కేవలమ్

ఉపాధుల తోటి సంబంధము వలననే ఈశ్వరుడని, జీవుడని భేదము కల్పింపబడుచున్నది. ఈ ఉపాధులు లేని యెడల ఆత్మ స్వయముగ బ్రహ్మమే యగుచున్నది.

స్వసుఖ నిరభిలాషః ఖిద్యతే లోకహేతోః
ప్రతిదినమథవా తేవృత్తిరేవం విధైవ
అనుభవతి హి మూర్ధ్నా పాదపస్తీవ్రముష్ణం
శమయతి పరితాపం ఛాయయా స్వాశ్రితానామ్.

మహాత్ములు తమ సుఖమును ఏమాత్రము లక్ష్యపెట్టక ప్రతిదినము ఇతరులకొఱకే కష్టపడుచుందురు ఇది వారి సహజవృత్తి. తీవ్రమైన యెండనంతను తానే భరించుచు తన్ను ఆశ్రయించినవారికి తాపోపశాంతి నొసంగి, నీడ నిచ్చి సుఖపెట్టుట చెట్టునకు నిత్యకృత్యమే కదా!

యథా చిత్తం తథావాక్చ తథాక్రియా
చిత్తే వాచి క్రియాయాం చ సాధూనామేకరూపతా.

తాను తలంచిన విధముగ చెప్పుట, చెప్పిన విధముగ ఆచరించుట — ఈ ప్రకారముగ మనస్సునందు, వాక్కునందు క్రియ యందు ఒకే రూపము గలిగియుండుట మహనీయుల యొక్క లక్షణము.

వారయతి వర్తమానా మాపదమాగామినీం చ సత్సంగః
తృష్ణాం చ హరతి పీతం గంగాయా దుర్గతిం చ సద్యోఽమ్భః

సత్సాంగత్యము ప్రస్తుతమున్న ఆపత్తులనే కాక రాబోవు ఆపత్తులనుగూడ తొలగించివేయును. గంగా జలమును త్రాగినచో అది దాహమును పోగొట్టుటయే గాక జనుల యొక్క దుర్గతిని గూడ నివారించును!



ప్రథమవయసి పీతం తోయమల్పం స్మరన్తః
శిరసి నిహితభారా నారికేళా నరాణాం
సలిల మమృతకల్పం దద్యురాజీవితాన్తం
న హి కృతముపకారం సాధవో విస్మరన్తి.

చిన్నప్పుడు తనకు మనుజుడుపోసిన కొద్దినీటిని త్రాగి, ఆ మేలును మఱవనిదై కొబ్బరిచెట్టు తన నెత్తిన యెంతో బరువుగల కాయలను మోయుచు జీవితపర్యంతమును మనుజునకు తీయని నీటిని యిచ్చుచున్నది. ఆహా! మహాత్ములు యెంతటి చిన్న ఉపకారమును గూడ మఱవక ప్రత్యుపకారపరులై యుందురు గదా!

యత్సముత్పతితం క్రోధం క్షమయైవ నిరస్యతి
యథోరగ స్త్వచం జీర్ణాం సవై పురుష ఉచ్యతే.

పాము శిథిలమైన చర్మమును (కుబుసమును) వదలి వేయునట్లు యెవడు పొంగివచ్చుచున్న కోపమును ఓర్పుచేత తొలగించి వేయగలడో అట్టివాడే మనుజుడని చెప్పదగును.

శ్రోత్రం శ్రుతేనైవ న కుండలేన
దానేన పాణి ర్నతు కంకణేన
విభాతి కాయః ఖలు సజ్జనానాం
పరోపకారేణ న చందనేన.

సజ్జనులు కుండలములను ధరించుటేగాక వేదశాస్త్రాదులను శ్రవణము చేయుటచేత నే చెవులను సార్థక మొనర్చుకొందురు. అట్లే చేతులను కంకణాదులచేగాక దాన మొనర్చుటచేతను, శరీరమును చందనాదుల లేపనముచేగాక పరోపకారము చేతను ప్రకాశవంత మొనర్చుకొందురు.

ప్రియవాక్యప్రదానేన సర్వే తుష్యన్తి జన్తవః
తస్మాత్తదేవ వక్తవ్యం వచనే కా దరిద్రతా.

ప్రియముగ మాట్లాడుటవలన సమస్త ప్రాణికోట్లును సంతోషించుచున్నవి. కావున ప్రియముగనే మాట్లాడవలయును. మాటలలో కూడ దారిద్ర్యమెందులకు ?

చిన్తనీయా హి విపదా మాదావేవ ప్రతిక్రియా
న యుక్తం కూపఖననం సందీప్తే వహ్నినా గృహే.

ఆపదలకు ప్రతిక్రియ ముందుగనే ఆలోచించి యుంచుకొనవలెను. అంతేకాని ఇల్లు తగులబడిపోవుచుండ బావి త్రవ్వుటకై యత్నించుట సరికాదు.

ఆపత్సు మిత్రం జానీయాత్ యుద్ధే శూరం ఋణే శుచిం
భార్యాం క్షీణేషు విత్తేషు వ్యసనేషు చ బాంధవాన్.



ఆపత్తులలో ఆదుకొనువాడే నిజమైన మిత్రుడు. కావున మిత్రుడెవడో ఆపత్తులందు తేలిపోవును. అట్లే శూరుడెవడో యుద్ధమందును, చిత్తశౌచము గలవాడెవడో ఋణములు తీర్చుటయందును, భార్యయెవ తెయో దారిద్ర్యము సంభవించినపుడును, బంధువు లెవరో కష్టములు సంప్రాప్తించినపుడును తెలిసిపోవును.

(సాధారణ సమయములలో వారివారి యోగ్యతలను తెలిసికొనజాలమని అర్థము.)

1. బయట కనుపించునదంతయు లోపలిదే తనలోపలనే యీ ప్రపంచమున్నది.
2. ఆనందముకొఱకు బయటకు పరుగులెత్తక తానే ఆనందమని తెలిసికొనవలెను.
3. ఇంద్రియములు ప్రబల శత్రువులు. కావున నిరంతర జాగరూకత అవసరము.
4. తాను కాని దేహాదులు తానని తలంచుటయే బంధము. తాను అయిన ఆత్మలో నిలకడ గలిగి యుండుటయే మోక్షము.
5. అందఱిది పరబ్రహ్మ గోత్రము. అందఱి పేరు స్వయప్రకాశము. అందరి స్వరూపము చిదాకాశము.

6. నీవు సాక్షాత్ విశ్వనాధుడవు, విశ్వము నీ యొక్క శరీరము.

7. ప్రాణికోట్లకు ఉపకార మొనర్చుటయే పుణ్యము. అపకార మొనర్చుటయే పాపము.

8. దేహము బుడగవంటిది. కాబట్టి సమయమును పోగొట్టు కొనక ఆధ్యాత్మిక సాధనలను చేయుచుండవలెను.

... ♦ ...

సతాం ధనం సాధుభిరేవ భుజ్యతె
దురాత్మభిర్దుశ్చరితాత్మనాం ధనం
శుకాదయ శ్చూతఫలాని భుంజతే
భవన్తి నింబాః ఖలు కాకభోజనాః.

మంచివారి సొత్తు సాధుసత్పురుషుల నిమిత్తమే ఉపయోగపడుచుండును. దుష్టుల ధనము దుర్మార్గుల కొరకే వినియోగపడుచుండును. మామిడిపండ్లు చిలుకలకు ఉపయోగ పడుచుండును. వేపపండ్లు కాకులకు వినియోగపడుచుండును.

మత్తః ప్రమత్తశ్చోన్మత్తః శ్రాన్తః క్రోధీ బుభుక్షితః
లుబ్ధో భీరుః త్వరాయుక్తః కాముకశ్చ న ధర్మవిత్.

మత్తుడు, ప్రమత్తుడు, పిచ్చివాడు, అలసిపోయి ఉన్నవాడు, కోపముతో ఉన్నవాడు, ఆకలిగొన్నవాడు, లోభి, పిరికివాడు, ఏదియో తొందరలో ఉన్నవాడు, కాముకుడు— ఇట్టివారు ధర్మమును సరిగా తెలిసికొనలేరు.



దీనాంధపంగు బధిరా నోపహాస్యాః కదాచన
నాకార్యే తు మతిం కుర్యాద్ధార్యిత్సుకార్యం ప్రసాదయేత్.

దీనులు, గ్రుడ్డివారు, కుంటివారు, చెవిటివారు—వీరి నెన్నడును వేళాకోళము చేయగూడదు. చేయరాని పనులందు బుద్ధిని ప్రవేశించనీయగూడదు. మంచి పనులను వెంటనే చేయుట కుపక్రమించవలెను.

అలాభే న విషాదీస్యాత్ లాభేచైవ న హర్షయేత్
ప్రాణ యాత్రిక మాత్రఃస్యాత్ మాత్రా స్సర్వాద్వినిర్గతః.

లభించనివానికై విచారించక, లభించినవానిని చూచి పొంగిపోక, లాభా లాభములు, సుఖదుఃఖములు—వీటిని సాక్షిగా ఉండి అనుభవించుచు, సాంసారిక విషయముల యందు తగుల్కొనకుండా జీవించవలెను.

జాతమాత్రం న యః శత్రుం వ్యాధిం వా ప్రశమం నయేత్
అతిపుష్టాంగ యుక్తోఽపి స పశ్చాత్ తేన హన్యతే.

శత్రువును ఆరంభముననే తొలగించుకొనవలెను. రోగమును ఉత్పన్నమయిన తక్షణమే కుదుర్చుకొనవలెను.

శత్రువును గాని, రోగమును గాని ముదరనిచ్చినచో తానెంతటి బలసంపన్నుడైనను వానిచే పలు బాధలకు లోను గాక తప్పదు.

(చిత్తమందు విషయ సంకల్పములు ఉదయించిన వెంటనే విచారణచే వానిని తొలగించుకొనవలెను.)

అనేకే ఫణినః సన్తి భేకభక్షణ తత్పరాః
ఏక ఏవ హి శేషోఽయం ధరణీభరణ క్షమః.

లోకమున కప్పలను తినుటలో ప్రజ్ఞగల పాములు యెన్నియో కలవు. కాని భూమినంతను వహింప సమర్థమైన సర్పము ఒక్క ఆదిశేషుడే అయియున్నాడు.

(తుచ్ఛములగు దృశ్య విషయములను అనుభవించు వారెందరో కలరు. కాని వానియందు విరక్తి కలిగి ఆత్మానుభూతిని బడసి లోకమునకు శ్రేయమొనగూర్చువారు చాల అరుదుగా నున్నారు. అట్టి జ్ఞానస్థితిని బడయుటకే జనులు యత్నించవలెనుగాని అల్పములగు విషయములవైపు పరుగిడుటకు కాదు.)

కాష్ఠాదగ్నిర్జాయతే మథ్యమానాత్
భూమిస్తోయం ఖన్యమానా దదాతి
సోత్సాహానాం నాస్త్యసాధ్యం నరాణాం
మార్గారబ్ధాః సర్వయత్నాః ఫలన్తి.



మథించుటచే కొయ్యనుండి అగ్ని పుట్టుచున్నది. త్రవ్వుటచే భూమినుండి జలము ఉత్పన్నమగుచున్నది. అట్లే ఉత్సాహవంతులగువారికి అసాధ్యమైన పని యెద్దియును లేదు. శ్రద్ధతో, పట్టుదలతో ప్రారంభించినవారియొక్క సమస్త యత్నములున్ను ఫలించుచున్నవి.

యాత్యధోఽధో ప్రజత్యుచ్చైర్నరః స్వైరేవ కర్మభిః
కూపస్య ఖనితా యద్వత్ప్రాకారస్యేవ కారకః.

బావి త్రవ్వువాడు క్రిందికి క్రిందికి పోవుచుండును. గోడ కట్టువాడు పైకి పైకి పోవుచుండును. అట్లే మానవులు తమ తమ కర్మల వలననే అధోగతికి, ఊర్ధ్వగతికి జనుచుందురు. ఉత్తమ కార్యములచే ధర్మాచరణచే ఉన్నతిని, నీచకార్యములచే, అధర్మాచరణచే పతనమును బొందుచుందురు.

యద్దదాసి విశిష్టేభ్యో యచ్చాశ్నాసి దినే దినే
తత్తే విత్తమహం మన్యే శేషం కస్యాపి రక్షసి.

సత్పాత్రులకు నీవిచ్చునదియు, దేహయాత్రకై నీవు వినియోగించునదియు మాత్రమే నీధనమని నేను తలంచెదను. తక్కిన నీ సంపదంతయును యెవరికొరకో నీవు కావలా కాచి రక్షించుచున్నది మాత్రమే యగును.

అవశేన్ద్రియచిత్తానాం హస్తిస్నానమివ క్రియా
దుర్భగాభరణప్రాయో జ్ఞానం భారః క్రియాం వినా.

తమ తమ ఇంద్రియములను, మనస్సును స్వాధీనము నందుంచుకోలేనివానికి ఎంత విద్యయున్నను, జ్ఞానమున్నను కురూపికి ఆభరణము పెట్టిన చందమునను, ఏనుగుకుస్నానము చేయించిన చందమునను వ్యర్థమే యగును.

ప్రత్యాఖ్యానే చ దానేచ సుఖదుఃఖే ప్రియాప్రియే
ఆత్మౌపమ్యేన పురుషః ప్రమాణమధిగచ్ఛతి.

విధి నిషేధములందును, దానమునందును, సుఖ దుఃఖము లందును, ప్రియ అప్రియములందును తనను దృష్టాంతముగా తీసికొని కార్యముల నాచరించువాడు ఉత్తముడై నఅగును. అనగా తనవలెనే పరులను భావించి ఉపకారము సలుపువాడు లోకులకు ఆదర్శప్రాయుడై యున్నాండును.

ఉత్సాహో బలవానార్య నాస్త్యుత్సాహాత్పరం బలమ్
సోత్సాహస్య హి లోకేషు న కించిదపి దుర్లభమ్.

ఆర్యా! ఉత్సాహమే బలము, ఉత్సాహమునకు మించిన శక్తి యింకొకటిలేదు సుమా! అది కలవానికి యీ లోకమున దుర్లభమైనది యేదియును లేదు.



ఉద్యమః సాహసం ధైర్యం బుద్ధిశ్శక్తిః పరాక్రమః
షడేతే యత్ర వర్తన్తే తత్ర దేవస్సహాయకృత్.

ప్రయత్నము, సాహసము, ధైర్యము, సమృద్ధి, మనో బలము, పరాక్రమము — అను యీ ఆరుగుణములు యెచట ఉండునో అచట దైవమే ఉండి కార్యసాఫల్యమును గావించును.

యతీనాం ప్రశమో ధర్మః నియమో వనవాసినాం
దానమేవ గృహస్థానాం శుశ్రూషా బ్రహ్మచారిణామ్.

సన్యాసులకు ఇంద్రియ నిగ్రహము, వానప్రస్థులకు నియమపాలనము, గృహస్థులకు దానము, బ్రహ్మచారులకు గురుశుశ్రూష అనునవి ప్రధానములు.

అజ్ఞేభ్యో గ్రంథినః శ్రేష్ఠాః గ్రంథిభ్యో ధారిణో వరాః
ధారిభ్యో జ్ఞానినః శ్రేష్ఠాః జ్ఞానిభ్యో వ్యవసాయినః.

అజ్ఞానులకంటె గ్రంథము చూచి చదువగలవారు శ్రేష్ఠులు. గ్రంథమును చూచి చదువగలవారికంటె గ్రంథమును కంఠస్థము చేసినవారు శ్రేష్ఠులు. గ్రంథమును కంఠస్థము చేసినవారికంటె గ్రంథమందలి అర్థమును తెలిసికొనినవారు శ్రేష్ఠులు, అర్థమును తెలిసికొనినవారికంటె ఆచరించువారు శ్రేష్ఠులు.

శీలం శౌర్యం అనాలస్యం పాండిత్యం మిత్రసంగ్రహః
అచోరహరణీయాని పంచైతాన్యక్షయో నిధిః

శీలము, శౌర్యము, చురుకుతనము, పాండిత్యము, స్నేహశీలత్వము అను యీ ఐదున్ను దొంగల పాలుగాని అక్షయ నిధులు. (కావున వాని నభ్యసించవలెను.)

అపూజ్యా యత్ర పూజ్యన్తే పూజ్యా యత్రావమానితాః
తత్ర త్రీణి భవిష్యన్తి దుర్భిక్షం మరణం భయమ్.

ఎచ్చట అయోగ్యులు పూజింపబడుచుందురో, పూజ్యులు అవమానింపబడుచుందురో అచట కరువు, మరణము, భయము అను యీ మూడున్ను సంభవించుచుండును.

యథా కందుకపాతే నోత్పతత్యార్యః పతన్నపి
తథా త్వనార్యః పతతి మృత్పిండపతనం యథా.

బంతి క్రిందపడినను మరల లేచును. అట్లే ధీరుడు పతనము చెందినను మరల పట్టుదలతో కార్యసాధనకు పూనుకొనును. మట్టిముద్ద క్రిందపడినచో మరల లేవదు, అట్లే పిరికివంద కార్యము విఫలమైనప్పుడు దాని సాఫల్యమునకై తిరిగి యత్నింపడు.



వేదశాస్త్రపురాణేన కాలోగచ్ఛతి ధీమతాం
వ్యసనేన చ మూర్ఖాణాం నిద్రయా కలహేన చ.

వేదశాస్త్ర పురాణాదుల అధ్యయన విచారణములందే మహాత్ముల కాలము గడచిపోవుచుండును. ఇక అజ్ఞానుల యొక్క కాలమో విషయవ్యామోహములందు, నిద్రయందు కలహములందు గడచిపోవును. (కావున మహాత్ములనే అనుసరించవలెను.)

మోక్షస్య నహి వాసోఽస్తి న గ్రామాంతరమేవ వా
అజ్ఞానహృదయగ్రంథినాశో మోక్ష ఇతి స్మృతః.

మోక్షమునకు ఒకచోటు అనునది ఏదియు లేదు. గ్రామాంతరము, లోకాంతరము అనునవియు మోక్షమునకు లేవు. తన హృదయమందున్న అజ్ఞానగ్రంథి నశించుటయే మోక్షమని పెద్దలు వక్కాణించిరి.

యచ్చ కామసుఖంలోకే యచ్చ దివ్యం మహత్సుఖం
తృష్ణాక్షయ సుఖస్యైతే నార్హతష్షోడశీం కలామ్.

ఈ లోకమునగల కామసుఖము గాని, స్వర్గమున ఉండు మహాసుఖము గాని తృష్ణాక్షయము వలన (ఆశను త్యజించుటవలన) లభించు మహత్తర సుఖములో పదునారవ భాగమునకు కూడ సరితూగదు.

వర్షార్థమష్టౌ ప్రయతేత మాసాన్
నిశార్థమర్థం దివసే యతేత
వార్థక్య హేతో ర్వయసా నవేన
పరత్రహేతో రిహ జన్మనా చ.

వర్షాకాలమును హాయిగ గడుపుటకొరకై మిగిలిన ఎనిమిది నెలలు కృషి చేయవలెను. రాత్రి నిశ్చింతగ గడుపుటకై పగటిపూట కష్టించి పనిచేయవలెను. ముసలితనమున హాయిగ కాలము గడుపుటకొరకై యౌవనమంతయు కృషి చేయవలెను. అన్నిటి పరమునకై యీ జన్మయందే పుణ్యమును, జ్ఞానమును ఆర్జించవలెను.

ప్రాణం వాఽపి పరిత్యజ్య
మాన మేవాభి రక్షతు
అనిత్యో భవతి ప్రాణో
మాన మాచంద్రతారకమ్

ప్రాణమునైనను పరిత్యజించి మానమును (ధర్మప్రవర్తనమును) కాపాడుకొనవలెను. ప్రాణము అనిత్యమైనది. మానము ఆచంద్రతారార్కమైనది.



అనిత్యాని శరీరాణి
విభవో నైవ శాశ్వతః
నిత్యం సన్నిహితో మృత్యుః
కర్తవ్యో ధర్మసంగ్రహః.

శరీరములు అశాశ్వతములు. సంపదలు శాశ్వతములు కావు. మృత్యు వెప్పుడును కాచుకునే యున్నది. కాబట్టి నిరంతరము ధర్మమునే సంపాదించుకొనవలెను.

మాత్రా స్వస్రా దుహిత్రా వా
న వివిక్తాసనో భవేత్
బలవానింద్రియగ్రామో
విద్వాంస మపి కర్షతి.

తల్లి, సోదరి, కుమార్తె - వీరలతోనైనను ఏకాంత ప్రదేశమున ఒకే ఆసనముపై ఉండరాదు. ఇంద్రియములు బలవత్తరములైనవి. అవి మహా మహా పండితులను గూడ ఓడించగలవు సుమా!

నాస్తి విద్యాసమం చక్షుః నాస్తి సత్యసమం తపః
నాస్తి రాగసమం దుఃఖం నాస్తి త్యాగసమం సుఖమ్.

విద్యకు సమమైన నేత్రము లేదు. సత్యమునకు సమమగు తపస్సు లేదు. రాగమునకు సంసక్తి సమమగు దుఃఖము లేదు. త్యాగమునకు సమమైన సుఖము లేదు.

జ్ఞానం ప్రధానం న తు కర్మహీనం
కర్మ ప్రధానం న తు బుద్ధిహీనం
తస్మాదుభాభ్యాం తు భవేత్ప్రసిద్ధిః
న హ్యేకపక్షో విహగః ప్రయాతి.

జ్ఞానము ముఖ్యమైనదే కాని కర్మహీనమైన (కర్మజనిత చిత్తశుద్ధిరహితమైన) జ్ఞానము నిరుపయోగమైనది. కర్మ మంచిదే కాని జ్ఞానము కూడని కర్మ నిష్ప్రయోజనమైనది కాబట్టి జ్ఞాన, కర్మలు రెండును అవసరములే. ఆ రెండింటి సముచ్చయము వలననే మానవుడు తరించగలడు. ఒక్క రెక్కతోనే పక్షి యెగురలేదు కదా!

శాస్త్రాణ్యధీత్యాపి భవన్తి మూర్ఖా
యస్తు క్రియావాన్ పురుషః స విద్వాన్
సుసంచితం ఔషధ మాతురాణాం
న నామమాత్రేణ కరోతి శాంతిమ్.

శాస్త్రములను అధ్యయనము చేసినను కొందరు మూర్ఖులుగనే (ఆచరణరహితులుగనే) యుండుచున్నారు. ఆచరణగలవాడే నిజముగ విద్వాంసుడు కాని కేవలము శాస్త్ర పాండిత్యము కలివాడు కాదు. మంచి ఔషధమైనను దాని పేరు చెప్పినంత మాత్రమున రోగులబాధ తొలగునా! (కాబట్టి శాస్త్రోపదేశములను అనుష్ఠించువాడే దుఃఖశాంతిని బడయగలడు,)



న విద్యయా న శౌర్యేణ ధనేనాభిజనేన చ
న బలేన ప్రమత్తః స్యాత్ చాభిమానీ కదాచన.

తాను విద్యావంతుడని, శౌర్యవంతుడని, ధనవంతుడని కులీనుడని బలవంతుడని యెవరును గర్వించరాదు, ఆయా గుణములను గూర్చి అభిమానమును ఎన్నడును పొందరాదు.

బన్ధు స్త్రీ భృత్యవర్గస్య బుద్ధేః సత్త్వస్య చాత్మనః
ఆపన్నికష పాషాణే నరో జానాతి సారతామ్.

ఆపత్తులను గీటురాతిమీదనే మనుజుడు తన బంధువుల యొక్కయు, భార్యయొక్కయు, సేవకులయొక్కయు, స్వకీయ బుద్ధి యొక్కయు సత్త్వను తెలిసికొనుచున్నాడు.

స్వభావం న జహాత్యేవ సాధురాపద్గతోఽపి సన్
కర్పూరః పావకస్పృష్టః సౌరభం లభతేతరామ్.

ఉత్తములగువారు ఆపదలలో నున్నప్పటికి తమ సహజ శాంతస్వభావమును విడకుందురు. కర్పూరము అగ్నియందు దగ్ధమగునపుడుకూడ తన పరిమళమును ఇతరులకు వ్యాపింప జేయుచునే యున్నది.

మక్షికా వ్రణమిచ్ఛన్తి ధనమిచ్ఛన్తి పార్థివాః
నీచాః కలహమిచ్ఛన్తి శాన్తి మిచ్ఛన్తిసాధవః

ఈగలు పుండును కోరును. రాజులు ధనమును కోరుదురు, నీచులు కలహమును కోరుదురు. సాధువులు (సత్పురుషులు) శాంతిని కోరుదురు.

మనీషిణస్సన్తి న తే హితైషిణో
హితైషిణస్సన్తి న తే మనీషిణః
సుహృచ్చ విద్వానపి దుర్లభో నృణాం
యథౌషధం స్వాదుహితంచ దుర్లభమ్

పండితుల నేకులు కలరు కాని వారిలో పరులహితమును కోరువారు చాల అరుదు. పరులహితమును కోరువార నేకులు కలరు. కాని వారిలో పాండిత్యము కలవారు చాల అరుదు. రుచికరమైనది. హితకరమైనదియునగు ఔషధము దుర్లభమైనట్లు పాండిత్యము, పరహితత్వము రెండును కలిసిన మనుజులు లోకములో చాల దుర్లభులై యున్నారు.



కోతి మ్రాను కొమ్మను పట్టుకొని క్రిందపడకుండు లాగున నిద్రించునట్లు, విజ్ఞుడగువాడు ప్రపంచమున వ్యవహరించు చున్నను, మోక్షప్రయత్న మొనర్చవచ్చును.

నాలుక ఎంత నెయ్యి తిన్నను గూడ తిలాంశమైనను జిహ్వకు జిడ్డు అంటనట్లు వివేకియైనవాడు ప్రపంచ వ్యవహారములందు మనస్సు వ్యవహరించినను గూడ ఆ వ్యవహార వాసనను మనస్సున నుంచుకొనరాదు.

అద్దె ఇంటి యందున్నవాడు ఇంటికి వెల్ల వేయుట, అలుకుట, ముగ్గులచే యలంకరించుట గావించుచున్నను 'నా యిల్లు' యనెడు యభిమానము లేనట్లు, బుద్ధిమంతుడైన వాడు శరీరమందు తానుండియు గూడ దాని యోగక్షేమములు చూచుకొన్నను అది (దేహము, శరీరము) నేననెడి యభిమానమును విడువవలయును.

కండ్లకు ఆభరణ లుంచుకొనకున్నను వాటి యోగ్యత తగ్గవట్లు జ్ఞానియైనవాడు (ఆత్మసాక్షాత్కార మొనర్చుకొన్న వాడు) ఈ లోకమునందు కటిక దరిద్రుడైనను యాతని ఘనత తగ్గదు.

1. పరమశివుని పూజగావింపుము. 2. లౌకిక వ్యామోహమును వదలుము. 3. ఋజుమార్గమున నడువుము 4. విషయములనుండి అంతరింద్రియములను నిగ్రహింపుము. 5. నేనెవరనని ఎరుంగుము. ఈ యైదంశములే సకల శాస్త్రముల సారాంశము.

1. విషయత్యాగముచే భగవద్దర్శనము లభించును.
2. అనురాగరహితునకు గృహమే తపోవనము.
3. నీ వెవరవో ముందు తెలిసికొనుము.
4. ఆత్మస్వాతంత్ర్యమే జీవిత లక్ష్యము.
5. పరమాత్మ ప్రాప్తియే మానవ జన్మోద్దేశము.
6. అన్నిటియందు భగవంతుడున్నాడని తలంచి ప్రాణులన్నిటియెడల దయకలిగియుండుట నిజమైన భక్తి యనబడును.
7. మోహము భయంకరమగు అగ్నిజ్వాల వంటిది.
8. అన్యమతములను కొంచమైనను ద్వేషింపకుము.
9. భగవంతుని సాక్షాత్కరించుకొనుటకు నీకు తోడ్పడునేని ఏ మతమైనను సమ్మతమే.
10. మానవుడు సర్వదా జ్ఞానసంపాదనకే పాటు పడవలయును.



11. సుఖము దుఃఖమనెడి కిరీటము దాల్చి మానవుని యొద్దకు వచ్చును. సుఖమునకు స్వాగతము చెప్పువాడు దుఃఖమునకు కూడా స్వాగతము చెప్పకోవలసినదే.
12. పుస్తకమును చదువుటతోపాటు మస్తకమును గూడ చదువవలయును.
13. విద్యను ఆర్జించుటతోపాటు అవిద్యనుకూడ దూరము చేయువలయును.
14. దేహబలమునకై వ్యాయామము చేయునట్లు ఆత్మబలమునకై యత్నింపవలెను.
15. ధనమును సమకూర్చుటకు శ్రద్ధ వహించినట్లు ఆత్మబలమునకై యత్నింపవలెను.
16. మానవుని ఆత్మకు మరణము లేదు. జననము లేదు. దేహము నశించును. కాని అతని ఆత్మకు నాశనము లేదు.
17. ఇప్పుడు ఈ జన్మలో పరిపూర్ణులము కాజాలమేని మరొక జన్మలో కాగల మనుటకు రుజువు లేదు.
18. ఎప్పుడైనను ఐహిక పరత తొలగిననేకాని పారమార్థిక పరత కలుగదు.

19. తన హృదయ గ్రంథమును తెరచుకొనిన వారికి ఇతర గ్రంథములు అక్కరలేదు.

20. ఫలవాంఛ లేని సత్కర్మలు పరమపద సోపానములు. కష్టములు మానవునికి నీతిధర్మములు బోధించును.

21. చిత్తైకాగ్రత లేనిది దేనిని సాధించలేము.

22. సాధనముల ఉద్దేశ్యము సాధకుని చిత్తశుద్ధి కలిగించుట కొరకే.

23. చిత్తైకాగ్రత, యోగవిద్య అభ్యాసానికి జీవకఱ్ఱ లాంటిది.

24. వాదము అలజడిని ఉత్పత్తిని చేయును, వృథాతర్కము అజ్ఞానమునకు చిహ్నము.

25. కామ ఉపాసకుడైన వానికి కాలపాశము వెంటనే యుండును.

26. అడుగడుగున ఆత్మజ్ఞానము నలవరుచుకొనుము.

27. అజ్ఞాన మావరించినపుడు తక్షణమే నీ నిజస్వరూపమును భావించుము.

28. యథార్థమనగా కేవలమున్నదున్నట్లు చెప్పుటయే కాదు. సత్యమగు ఆత్మను సాక్షాత్కరించుకొనుట కూడను.



29. భవబాధలను బాపుటకు జ్ఞానమే దివ్యౌషధము.

30. జ్ఞానము నిరంతర సాధనవల్లగాని చేకూరదు.

31. ద్వేషము భక్తిమార్గాన్ని అధోగతికి మరలించును.

32. ద్వేషరహితుడైన మానవుడే దైవసాన్నిధ్యమును పొందగలుగును.

33. మతవైషమ్యము మానవజాతి మనుగడకే మహా విరోధాలు, కావున సర్వమత సారమును సద్గురువుల నాశ్రయించి సాధించుటకు ప్రయత్నింతురుగాక.

# ఈశ్వర పూజ

యేన కేన ప్రకారేణ యస్య కస్యాపి దేహినః
సంతోషం జనయేత్ప్రాజ్ఞస్తదేవేశ్వర పూజనమ్.

విజ్ఞుడగువాడు ఏదియో ఒక విధముగ ఒకానొక ప్రాణికి సంతోషమునే కలుగ జేయవలెను. అదియే నిజమగు ఈశ్వరపూజయగును.

(ప్రపంచములోని సమస్త ప్రాణులు భగవంతుని విశ్వరూపముయొక్క వివిధ అంగములే యగును. కాబట్టి జీవకారుణ్యము, సర్వభూతహితము వాస్తవమగు భగవదర్చనయే కాగలదు. ఈ సత్యమెరింగి జనులు దయార్ద్ర హృదయులై, పరోపకార పరాయణులై మెలగుదురుగాక!)

నారదుడు :— (వైకుంఠమునకుబోయి విష్ణుభగవానునితో-)
—మహాప్రభో! తమరు ఎల్లప్పుడు వుండుచోటు ఏదియో తెలిసికొనదలచినాను. దయచేసి సెలవిస్తారా?

విష్ణుభగవానుడు :— నారదా! భక్తుల హృదయమే నేను శాశ్వతముగ వుండుచోటు. ఎచట భక్తులు నన్ను గూర్చి గానము చేయుచుందురో అచటనే నేనెల్లప్పుడును ఉందును.

"మద్భక్తాయత్ర గాయన్తి తత్ర తిష్ఠామి, నారద."



# నల్లుల మంచము

దృశ్యప్రపంచ మొక నల్లుల మంచము. నల్లుల మంచంపై ఎవరికీ సుఖనిద్ర పట్టదు. నిద్రపోయినా, నిద్ర పోవటానికి ప్రయత్నించినా వెంటనే నల్లులు కుట్టి లేపి నిద్రా భంగం కలుగ చేస్తవి. దుస్సంకల్పములు, దుర్వాసనలు, దుర్వికారములు, దుర్వ్యసనములు-ఇవియే ఆ పాడు నల్లులు. ఇవి బయట కాదు. హృదయంలోనే కాపురముండుచు జనులను బాధిస్తున్నవి. వివేకవంతుడగువాడు పట్టుదలతో వానిని ఏరి పారవెయ్యాలి. అపుడే ఆత్మసాక్షాత్కారమను సుఖనిద్ర పట్టగలదు.

* * *

ఒకప్పుడు నేను కాశీ, బృందావనములలో నడచియే నన్ని చోట్ల కేగెడు దానను, ఇప్పుడు పల్లకీ సహాయము కావలసివచ్చినది. కాబట్టి వార్ధక్యములో యేమియు చేయజాలమనియు, యౌవనములోనే తపోనిష్ఠ, భగవత్సేవ, తీర్థయాత్రలు చేయవలయుననియు మరువరాదు.

. . . ♦ . . .

భగవంతుని సంకల్పములేనిదే గడ్డిపరక కూడా చలించదు. మంచికాలము వచ్చినప్పుడే భగవాధ్ధ్యానము చేయవలయునని సంకల్పములు కలుగును. చెడ్డకాలములో దుష్కర్మలు చేయుటకే బుద్ధి పుట్టుచుండును. (శ్రీ శారదాదేవి)

# ఓ మనస్సా! వినుము

ప్రభాతేతు యశ్చింతయే ద్రామచంద్రమ్
తతః కీర్తయేత్తద్గుణాం శ్చారువాచా
సదాచారమేనం త్యజెన్నైక చిత్తో
జగత్యాం న ఏవాతి ధన్యత్వ మేతి.

ఓ మనస్సా! ప్రభాత కాలమున శ్రీ రాముని ధ్యానించి అటు తర్వాత రామకీర్తన గావింపుము. ఈ సదాచారమును వదలక అనుష్ఠించువాడే మానవులలో ధన్యతముడు.

ఏహ్యేహి బుద్ధే భవభీతిశాన్త్యై
గచ్ఛాశు గోవిన్ద పదారవిందం
యద్యన్తరా త్వాం విషయా నిహన్యుః
క్రోశత్వ మంభోరుహలోచనేతి.

ఓ మనస్సా! సంసారభయ వినాశము కొఱకై శీఘ్రముగ నీవు గోవిందుని పాదారవిందములను ఆశ్రయించుము. ఒకవేళ మధ్యలో ఎప్పుడైన నిన్ను ప్రాపంచిక విషయములు బాధించినచో అపుడు వెంటనే 'ఓ కమలలోచనా!' అని ఆక్రోశింపుము. (భగవంతుని కేకవేయుము.)



మనోధార్య మార్యేషు మార్గేషు ధైర్యం
మనోహీనపుంసో వచః క్షామ్యమేవ
మనోజ్ఞైస్త్వయాశీతలైర్వాక్ప్రబంధైః
మనః సర్వదా సజ్జనాస్తోషణీయాః

ఓ మనస్సా! శ్రేష్ఠమగు ధైర్యము నవలబించి, పరులాడెడు నిందావాక్యములను శాంతముగ సహించుకొని వినయభావమున నితరులతో సంభాషించుచు సజ్జనులందరిని సంతోషపెట్టుచుండుము!

శివ శివేతి శివేతి శివేతి వా
భవ భవేతి భవేతి భవేతి వా
హర హరేతి హరేతి హరేతి వా
భజ మనః శివమేవ నిరంతరమ్.

ఓ మనస్సా! శివ శివ శివ యనిగాని, భవ (ఈశ్వర) భవ భవ భవ యనిగాని, హర హర హర యనిగాని భగవన్నామమును నిరంతరము జపించుచుండుము.

మనోవాసనాం దుఃఖదాం సంత్యజాఽఽశు
మనఃసర్వదా పాపబుద్ధిం జహీహి.
మనో మా త్యజ జ్ఞానతో ధర్మమార్గం
మన స్త్విష సత్సారభూతే విచారే॥

ఓ మనస్సా! దుష్టవాసనలకును, కామములకును చోటొసఁగకుము. పాపబుద్ధులను వదలుము, నీతియు ధర్మమును వదలక ఎల్లప్పుడు అంతరంగమువ సారాసార విచారణను జేయుచుండుము.

మనో రామభక్తేః పథా యాస్యసి త్వం
తదా శ్రీహరిం ప్రాప్స్యసే సత్స్వభావాత్
జనైర్నిందితం యత్త్వయా తన్నకార్యమ్
నరైః శ్లాఘితం కర్మ యత్నేన సేవ్యమ్.

తే. సాధుజనగర్హితవ్యప్రసంగ ముడిగి
మునివినుత సత్క్రియాచారమును గఱించి
యమలభక్తి గ్రహించిన హరిపథంబుఁ
జేరెదవు నీవు చిత్తమా! చీకుఁదక్క.

సజ్జనులు నిందించెడి కార్యములను వదలి సజ్జనులు శ్లాఘించెడి కార్యముల నాదరముతో చేయుచు భక్తిమార్గ



మును బట్టి ప్రవర్తించినచో ఓ సజ్జనమగు మనమా! సులభముగ హరిని పొందగలవు.

మనః పాపకర్మాదర స్త్యాజ్య ఏవ।
మనః సత్య సంకల్ప ఏవాను సేవ్యః
మనః కల్పనాం ముంచ శబ్దాదికానామ్।
వికారాశ్రయేణేహ ధీర్దిక్త్వమేతి॥

ఓ మనస్సా! పాపసంకల్పములను వదలి సత్యసంకల్పములనే గావించుచుండుము. విషయ కల్పనములచే వికారములకు లోనై ప్రపంచమున నిందలు బొందవలసి యుండును. కావున విషయసంకల్పముల మానుము.

క్రోధస్తోయ హృతశ్రమేణ
పథికశ్ఛాయాం తరోర్వృష్టితో
భీతస్స్వస్థగృహం గృహస్థ
మతిథిర్దీనః ప్రభుం ధార్మికమ్.

దీపం సంతమసాకులశ్చ
శిఖినం శీతావృతస్త్వం తథా
చేతస్సర్వభయాపహం వ్రజ
సుఖం శంభోః పదాంభోరుహమ్.

ఓ మనస్సా! నీటివేగమున కొట్టుకొనిపోవువాడు తీరము నాశ్రయించును. బాటసారి అలసటవలన చెట్టునీడ నాశ్రయించును. వర్షమువలన భీతిల్లినవాడు సుఖమైన ఇంటిని ఆశ్రయించును. అతిథియగువాడు గృహస్థు నాశ్రయించును. దరిద్రుడు ధర్మాత్ముడగు రాజు నాశ్రయించును. చీకటియందున్నవాడు దీపము నాశ్రయించును. చలితో బాధపడువాడు అగ్నిహోత్రము నాశ్రయించును. (ఓ మనస్సా!) నీవో సమస్త భయములను పోగొట్టునదియు, సుఖదాయకమైనదియు నగు పరమేశ్వరుని పాదకమలమునే ఆశ్రయింపుము!

రేరే మానసభృంగ మాకురు ముధా ఝుంకార కోలాహలం
నిశ్శబ్దం హరిపాదపుల్లకమలే మాధ్వీక మాస్వాదయ
తస్మిన్ సర్వతృషాపహారిణి చిదానందేమరందే సకృత్
నిష్పీతే క్వమతే ప్రయాస్యతి లయం సాహంకృతిర్ఝంకృతిః.

ఓ మనస్సను తుమ్మెదా! ఎందులకు వ్యర్థముగ నీవు లేనిపోని కోలాహలము చేయుచున్నావు? అనవసరముగ నోరెండులకు పారవేసికొనుచున్నావు? భగవంతుని పాదపద్మములను ఆశ్రయించి ఆనందమను మకరందమును నిశ్శబ్దముగ గ్రోలుము. సమస్త దుఃఖములను. దాహములను అంతరింపచేయు ఆ చిదానందరూప మకరందమును నీవు ఒక్కసారి పానముచేసితివా నీ తాపములన్నియు నమసిపోగలవు.



నీ అహంకారము రూపుమాసిపోవును. నీ కోలాహలము అంతరించును. పరమానందరూప మహద్భాగ్యమును నీవు బడయగలవు. కావున ఓ మనస్సా! హరి పాదసేవమునకై శీఘ్రముగ గడంగుము.

బుద్ధే సుఖైకరసికాసి వివేకయుక్తా
సంచిన్తయస్యహహ కిం విషయానభిజ్ఞః
కిం ప్రాప్స్యవత్యసి సుఖం విషయానుషఙ్గా
ద్దుఃఖం వినా తదలమీశ్వరమాశ్రయ త్వమ్.

ఓ మనస్సా! నీవు సుఖమునే కోరుచున్నావు. వివేకమును కలిగియున్నావు. కాని నిరంతరము దృశ్యవిషయములను గూర్చియే చింతనచేయుచున్నావేమి! దానివలన నీకేమైన పూర్ణసుఖము లభించినదా? లేదు. పైగా దుఃఖమును కొని తెచ్చుకొనుచున్నావు. కాబట్టి అట్టి దృశ్యచింతనను, విషయాభిలాషను వదలి సచ్చిదానందరూపుడగు పరమేశ్వరుని లెస్సగ ఆశ్రయింపుము!

కిం యానేన ధనేన వాజికరిభిః ప్రాప్తేన రాజ్యేన కిం
కిం వా పుత్ర కళత్ర మిత్రపశుభిర్దేహేన గేహేన కిం
జ్ఞాత్వైతత్క్షణభంగురం సపది హిత్వాజ్యం మనో దూరతః
స్వాత్మార్థం గురువాక్యతో భజమనః శ్రీపార్వతీవల్లభమ్.

ఓ మనస్సా! గొప్ప గొప్ప వాహనములు, ధనములు, అశ్వములు, గజములు...నీకు సంప్రాప్తించినప్పటికి వాని వలన నీకు దుఃఖరాహిత్యము కలుగునా? లేక రాజ్యములు లభించినప్పటికిని నీకు పరమశాంతి చేకూరునా? లేక పుత్ర, మిత్ర కళత్రాదులవలనగాని, గృహారామక్షేత్రాదులవలన గాని ఆత్యంతిక సుఖము లభించునా? జన్మరాహిత్యము సిద్ధించునా? మృత్యువును అవి తప్పించగలవా! లేవు. కాబట్టి ఇవియన్నియు క్షణభంగురములని తక్షణమే తెలిసికొని, వాని యెడల ఆశ వదలి ఆత్మోన్నతి నిమిత్తము సద్గురువు నాశ్రయించి, అతడు బోధించురీతి పార్వతీనాథుని అనవరతము భజింపుము!

(మోక్షమును కాంక్షించు మనుజుడు తన మనంబును యీ ప్రకారముగ సంబోధించి దృశ్యవస్తువుల అస్థిరత్వమును మరల మరల జ్ఞాపకము చేసికొనుచుండవలెను. దానిచే భోగాశ మించును. తృష్ణ సన్నగిల్లును. క్రోధము పలాయనమై పోవును. కామ మంతరించును. తత్ఫలితముగ జీవుని వేధించుచుండు రజోగుణ తమోగుణ పిశాచము తొలగిపోగలదు.)



శ్లో॥ చేతఃకాతే చికీర్షా మురమథన పదాంభోజ రాజన్మరందే
ష్వాకృష్యాకృష్య భూఽయోప్యహిత విషయతస్సమ్యగా
వేశితం చ
ధావం ధావం పరేషాం ధనభవన తటిల్లోచనా స్వప్యసక్తం
తచ్చాప్రాప్యాతురం త్వం కిమితి వివిధసే మాం వృథా
పాపపాత్రమ్.

ఓ మనస్సా! నీవు చేయుపని నాకేమియు నచ్చలేదు. మురారి అయిన శ్రీకృష్ణపరమాత్మయొక్క పాదారవిందములను నేను ఏకాగ్రముగ ధ్యానించుచుండగా నన్ను అచటి నుంచి లాగివైచి మాటిమాటికి బాహ్యవిషయములందు ప్రవర్తింప జేయుచున్నావు. ధనము, భవనములు మొదలైన దృశ్య వస్తువులందు ప్రవర్తింపజేయుచున్నావు. కావున ఇట్టి నీ దుష్ప్రివర్తనమును యికమీాదట కట్టిపెట్టి, నన్ను పాపపంకిలములో పడనీయక, నందనందనుని దివ్యపాదారవిందములందే సంలగ్నుడ నగునట్లు ఒనర్చుము!

ఓ మనస్సా! పూర్వ కర్మ ననుసరించి మనుష్యుడు జన్మించి తిరిగి అంత్యకాలమున మరణించుచున్నాడు. ఎందరో గొప్పవారు, సంపన్నులుకూడ పుట్టుచు చచ్చుచున్నారు. దేహము ధరించిన ప్రతివానికిని మృత్యువు అనివార్యమై యున్నది. ఇట్టి మృత్యుభూమియందు జన్మించి బ్రతికిన రెండు

నాళ్ళు 'నేను గొప్ప' అని జనులు విఱ్ఱవీగుచున్నారు. ఈ శరీరము శాశ్వతము అని తలంచుచు చివరికి అంతయును వదలిపెట్టి మృత్యుముఖమున బడుచున్నారు. మృతినొందినవాని కొఱకై మఱియొకడు దుఃఖించుచున్నాడు. తుదకు ఆ దుఃఖించినవాడు సహితము కొంతకాలమునకు మృత్యువుచే గ్రహింపబడుచున్నాడు. అజ్ఞాని ఆశాపాశముచే కట్టువడి లోభవశమున ఏమాత్రము ప్రశాంతిని బడయజాలక మరణమును పొందినవాడై వాసనలు క్షయ మొందని కారణమున మరల జన్మించుచున్నాడు. జీవుల కర్మానుసారము ఏది జరుగవలెనో అది జరిగియే తీరును. కాని అల్పబుద్ధులగు జనులు పదార్థముల వియోగముచే దుఃఖము నొందుచున్నారు. కర్మానుసారము సుఖదుఃఖములు సంభవించునపుడు వానిచే ఏమాత్రము చలింపక నుండవలెను, ఓ మనస్సా! వేదశాస్త్రపురాణాదులు ఏ మహనీయుడగు శ్రీరామచంద్రుని గుణగణములను వర్ణించుచున్నవో అట్టి రాముని స్మరించి, కీర్తించి జీవితమును ధన్యమొనర్చుకొనుము. దేహపోషణకై సామాన్యులగు మానవులను శ్లాఘింపకుము. పరాత్పరుడగు రామునే సతతము ఆశ్రయింపుము.



నిత్యం కింధావసి చలవిషయాననుభవితుం సుఖలేశాభాసాన్
ఉరుతరదుఃఖా నతిదుస్సాధూనత్యన్తాయాసాన్
అంహో మూలానుగ్ర భయంకర రౌరవాది నారకగతి హేతూన్
ఏతానపి పరిహర సీతాపతిమాశు పరిచరేశమ్.

భోచేతః శ్రీరామం భజశరణం
శ్రీరఘురామం భజ శరణం
శ్రితచిన్తామణిమతి కరుణాకర
మరిహరమురుతర శరకోదణ్డమ్ ॥భోచేతః

ఓ మనస్సా! అల్పసుఖమును, అధిక దుఃఖమును గలుగజేయునవియు, ఆభాస (కల్పిత) స్వరూపములును కష్టసాధ్యములును, దురన్తసంతాప జనకములును, పాపమే మూలముగ గలవియు, భయంకర రౌరవాది నరకములను గలుగజేయునవియునగు యీ చంచల విషయ భోగముల ననుభవించుటకై ఏల సదా పరుగిడుచున్నావు! వీనిని విడిచిపెట్టి భగవానుడగు శ్రీరామచంద్రుని శీఘ్రముగ సేవింపుము. ఆశ్రితులకు చింతామణివంటివారును, అతి కరుణామయులును, అరిసూదనులును కోదండధారియునగు శ్రీరామచంద్ర ప్రభువును వెంటనే ఆశ్రయింపుము.

మనో రామచంద్రే తవ ప్రీతి రస్తు
బలాద్ధృద్గతం దుఃఖజాలం నివార్యం
త్వయా దేహదుఃఖం సుఖత్వేన మాన్యం
రమస్వాత్మరూపే విచారేణ నిత్యమ్.

ఓ మనస్సా! సర్వకాలము శ్రీరాముని యందఖండ ప్రేమభావముచే నిండియుండి దుఃఖములను మఱచిపొమ్ము. దేహ దుఃఖములు కలిగినచో భగవంతునిపై దృష్టి నిలిపి దుఃఖములను సుఖరూపములుగ భావించుచు వివేకముచే ఆత్మస్వరూపమును చింతించుచుండుము.

1. ఒకాయన హరికథ ప్రారంభించబోతూ ముందుగా శ్రోతలందఱిచేత భగవన్నామస్మరణ చేయింపదలచి 'భక్త వరేణ్యులారా' మీరందఱు ఇపుడు గోవిందనామ స్మరణ చేయవలెను. నేను చెప్పబోయే ఈ నామాన్ని మీరంతా అనండి—'జయ్ రమారమణ గోవిందా గోవింద' అనెను. కాని సభికులలో ఒక్కడూ అనలేదు. అంతట భాగవతార్ గారు చీకాకుపడి 'ఓ జనులారా! మీరు గోవిందా అనక పోతే మీ పని ముందు ముందు ఏమౌతుందో నాకు చాల విచారంగా ఉన్నది' అన్నాడట. ఆ మాటలతో సభ్యులందరు గొల్లున నామస్మరణ చేయటం మొదలుపెట్టారట!



2. ఒకానొక శిష్యుడు తన గురువును ఈ ప్రకారంగా ప్రశ్నించాడు.

శిష్యుడు—గురుదేవా! ఈ ప్రపంచంలో పరమపూజ్యమైనదేది?

గురువు—పూజ్యం.

శి—పూజ్యమంటే ఏమిటో సెలవివ్వండి స్వామీ?

గు—పూజ్యమంటే సున్నా (దృశ్యములేని స్థితి. మనస్సు లయమై, దృశ్యమేమియు లేని ఆత్మస్థితియే లోకమున పరమపూజ్యమైన సర్వోన్నత స్థితియని తెలిసికో.

అది విని శిష్యుడు పరమానందపడి అట్టి పూజ్యస్థితికై యత్నాలు చేయటం మొదలుపెట్టాడు.

3. ఒక కవిశేఖరుడు కలికాలాన్ని ఈ క్రింది విధంగా వర్ణించాడు.

యత్ర భార్యాగిరో వేదాయత్రదేవో హి కాంచనమ్
యత్ర పూజా స్వదేహస్య తస్మై శ్రీ కలయే నమః.

ఎచట భార్యచెప్పినదే వేదవాక్యముగా పరిగణింపబడుచుండునో, ఎచట ధనమే దైవముగా ఆరాధింపబడుచుండునో, ఎచట స్థూలదేహమే సర్వస్వముగా తలంపబడి జనులచే గౌరవింపబడుచుండునో అట్టి కలికాలమునకు నమస్కారము!

4. పరమాత్మ ఒకసారి మాయతో ఇట్లన్నాడట—"ఓమాయా, నీవు నా ప్రక్కనుంటే నాకు చాల అప్రతిష్ఠగా ఉంది. కాబట్టి నన్నువదలి ఎక్కడికైనా వెళ్ళిపో!" ఆ మాటలు విని మాయ ఇట్లు జవాబిచ్చిందట—

'అట్లే పోతాను స్వామీ! అయితే మీరు లేనిచోటు ఒక్కడో చూపించండి మహాప్రభో!

(పాపియగు) జీవుడు—(చనిపోతూ) ఎవరు మీరు?

యముడు—యముణ్ణి.

జీ—ఎందుకొచ్చారు?

య—నీ ఆయువు మూడింది. నిన్ను తీసుకొని వెళ్ళటానికి వచ్చాను.

జీ—ఎక్కడికి.

య—నరకానికి.

జీ—నరకంలో తమకు ఆఫీసున్నదా?

య—ఉన్నది.

జీ—దాని హెడ్ గుమాస్తా ఎవరు?

య—చిత్రగుప్తుడు.

జీ—తమ ఆఫీసు ఫోన్ నెంబరెంత?

య—దానితో నీకేంపని?



జీ – అక్కడకు వెళ్ళిన తర్వాత ఫోన్‌లో మాఆవిడతో మాట్లాడాలి.

య–అదంతా వీలుపడదు. బయలుదేరిన తరువాత ఇక మీవాళ్ళతో నీకేమీ సంబంధం ఉండదు.

జీ – సరేగాని, మహాప్రభో! నరకంలో హోటళ్ళు ఉండవా?

య–ఉండవు.

జీ – అయితే ఇక్కడనుండి ఏవైనా తినేపదార్థాలు తీసుకొని వెళ్ళవచ్చునా?

య–ఒక్క పిసరకూడా తీసికొని వెళ్ళటానికి వీల్లేదు అన్నీ ఇక్కడ వదిలేసి రావల్సిందే.

జీ – యముడుగారూ! తమకేదైనా సమర్పించుకుంటాగాని శిక్ష కొంచెం తగ్గిస్తారా?

య–అటువంటి పద్ధతులు మాదగ్గర లేవు. మొత్తం శిక్ష అనుభవించాల్సిందే, తప్పదు. ఇక కదులు! సమయం అయింది. (అని యముడు పాపియగు ఆ జీవుని మెడలో పాశం బిగించి ఈడ్చుకొనిపోయెను.)

... ♦ ...

అఙ్గుల్యా కః కవాటం ప్రహరతి కుటిలే మాధవః కిం వసన్తో
నో చక్రి కిం కులోలో న హి ధరణిధరః కిం ద్విజిహ్వః ఫణీన్ద్రః
నాహం ఘోరాహిమర్ది కిమసి ఖగపతి ర్నో హరిః కిం కపీన్ద్రః
ఇత్యేవం గోపకన్యా ప్రతివచనజితః పాతువశ్చక్రపాణిః

శ్రీకృష్ణుడు ఒక గోపికయింటికిపోయి చేతితో తలుపు తట్టెను. అప్పుడు గోపిక లోపలినుండి ఇట్లడిగెను...

గోపిక–తలుపు తట్టువాడెవరు?

కృష్ణుడు:– మాధవుడు.

గో:– ఓహో! వసంతుడా? [మాధవ మనగా వసంతఋతువను వేరొక అర్థము కలదు]

కృ:– కాదు, చక్రి [చక్రము ధరించినవాడను]

గో:– ఓహో! కుమ్మరివాడా? [చక్రి అనగా కుమ్మరివాడను వేరొక అర్థము కలదు]

కృ:– కాదు, ధరణీధరుడు [భూమిని ధరించినవాడను]

గో:– ఓహో, ఆదిశేషుడా? [ధరణీధరుడనగా ఆదిశేషుడను వేరొక అర్థము కలదు]

కృ:– కాదు, ఘోరాహిమర్ది [భయంకరమగు కాళీయసర్పమును మర్దించినవాడను]

గో:– ఓహో, గరుత్మంతుడా? [ఘోరాహిమర్ది యనగా పక్షిరాజగు గరుత్మంతుడను వేరొక అర్థము కలదు]



కృ:– కాదు. హరి (విష్ణువును)

గో:– ఓహో! కపీంద్రుడా? (హరియనగా కపీంద్రుడను వేరొక అర్థము కలదు)

దానికి బదులు చెప్పక కృష్ణుడు ఊరకుండెను. అట్టి కృష్ణుడు జనులను బ్రోచుగాక! (అని ఒక కవీశ్వరుడు [లీలాశుకుడు] ప్రార్థన చేసెను)

## తస్మై శ్రీ గురవేనమః

యస్యాత్మ భూతస్య గురోః ప్రసాదా
దహం విముక్తోఽస్మి శరీరబన్ధాత్
సర్వోపదేష్టుః పురుషోత్తమస్య
తస్యాంఘ్రిపద్మం ప్రణతోఽస్మి నిత్యమ్.

ఆత్మ స్వరూపియగు ఏ మహాత్ముని అనుగ్రహముచే నేను దేహబంధము నుండి విడువడితినో, సర్వోపదేష్టయు, పురుషోత్తముఁడునగు అట్టి గురుదేవుని పాదకమలములకు నేను నిత్యము ప్రణమిల్లుచున్నాను.

యత్పాదరేణు కలిలం సలిలం నిపీయ
మూకోఽపి మూకయతి పండితమండలాని
సద్భాగ ధేయమమితి స్వపదప్రబోధం
నిర్ధూతమోహతిమిరం గురుమానతోఽస్మి.

ఏ మహనీయుని పాదోదకమును పానమొనర్చుటచే మూగవాడున్ను వాక్పటుత్వము గలవాడై పండిత సమూహములనుగూడ నిర్జింపగల్గునో, అట్టి సద్గుణసంపత్తియుతుడును, స్వాత్మపదమునుగూర్చి లెస్సగ ప్రబోధము సలుపువాడును, అజ్ఞానాంధకారమును ఎగురగొట్టెడివాడునగు గురుదేవునకు నమస్కరించుచున్నాను.

యస్య ప్రసాదాదహమేవ విష్ణు
ర్మయ్యేవ సర్వం పరికల్పితం చ
ఇత్థం విజానామి సదాత్మరూపం
తస్యాంఘ్రియుగ్మం ప్రణతోఽస్మి నిత్యమ్.

ఎవని అనుగ్రహమువలన "నేనే విష్ణువు"ను, నాయందే ఈ సమస్త ప్రపంచము కల్పింపబడియున్నది అను జ్ఞానము కలుగుచున్నదో, ఎవడు సర్వదా ఆత్మస్వరూపుడై వెలయుచున్నాడో అట్టి గురుదేవుని పాదపద్మములకు నిత్యము నమస్కరించుచున్నాను.



దృష్టాన్తో నైవ దృష్ట స్త్రిభువనజఠరే సద్గురోర్జ్ఞానదాతుః
స్పర్శశ్చేత్తత్ర కల్ప్యః స నయతి యదహో స్వర్ణ
తామశ్మసారమ్
న స్పర్శత్వం తథాపి శ్రితచరణయుగే సద్గురుః
స్వీయశిష్యే
స్వీయం సామ్యం విధత్తే భవతి నిరుపమస్తేన
వాఽలౌకికోఽపి.

ఈ ముల్లోకములందును సద్గురువువంటి జ్ఞానదాత మఱియొకడు లేనేలేడు. సద్గురువుతో పోల్చి చెప్పుటకు దృష్టాంతమెద్దియు కానవచ్చుటలేదు. ఒకవేళ సద్గురువు స్పర్శమణి (పాదరసమణి) వంటివాడని చెప్పుదమన్న అదియు సరియైనది కాదు. ఏలయనిన, స్పర్శమణి ఇనుపవస్తువులను బంగారుగ చేయగలదేకాని, తన రూపమైన స్పర్శమణిగ మార్చలేదు. సద్గురువో అట్లుకాదు. తన పాదపద్మములను ఆశ్రయించిన శిష్యుని తనతో సమానముగ చేయగలడు. 'తత్త్వమసి' 'అహం బ్రహ్మాస్మి' మున్నగు మహావాక్యముల ప్రబోధము ద్వారా జీవుని శివునిగను, శిష్యుని గురువుగను, మానవుని మాధవునిగను చేయగలడు. కావున సద్గురువుతో పోల్చదగిన దెద్దియు ఈ ప్రపంచమున లేదు. అతడు అనుపమ సామర్థ్య సంపన్నుడు, అలౌకిక ప్రజ్ఞాదురంధరుడు. అట్టి సద్గురుదేవునకు నమస్కారము!

(సద్గురువుయొక్క మహిమ పై వాక్యములచే తేటతెల్లమగుచున్నది. కావున గురుదేవులయందు వారి వాక్యములందు పరిపూర్ణ విశ్వాసముంచి, వారు బోధించినరీతి అనుష్ఠించి జన్మసాఫల్యత నొందవలెను.

---

సంసారారణ్య మధ్యే జననమృతిపదే దుర్గుణశ్వాపదైర్వ్యాకీర్ణే వ్యామోహభాజాం పరమ కరుణయా దివ్యవిజ్ఞానరూపం
మార్గం ప్రాపాదర్శినిత్యం విగతభవమృతిం యః ప్రశాన్తసః పరాత్మా
భాన్వ స్త్రంతం శరణ్యం మునివరమనిశం సద్గురుంభావయే౽హమ్.

దుర్గుణములను క్రూరజంతువులతో నిండి నిబిడీకృతమైనట్టి జననమరణరూపమైన 'ఈ సంసారమను భయంకరమగు అరణ్య మధ్యభాగమున' తగుల్కొని వ్యామోహాయుతులై నానాబాధలు పొందుచున్న జనులకు ఎవడు మిక్కిలి కరుణతో శాశ్వతమై, దివ్యాత్మ జ్ఞానరూపమై మృత్యురహితమైనట్టి మార్గమును జూపెనో, అట్టి ప్రశాన్తహృదయుడును, మహాత్ముడును, ఆత్మజ్ఞాన తేజోవిరాజితుడును, శరణ్యుడను, మునివర్యుడును అగు సద్గురువును నేను ఎల్లపుడును ధ్యానించుచున్నాను.



# నిత్యస్మరణీయము

భార్యాపుత్రాగృహాధనపశుక్షేత్రధాన్యాదిసంపత్
కర్ణేభూషా వివిధవసనం కంఠమాల్యాంగులీయం
నానావిద్యాకటితటలసత్స్వర్ణ సూత్రం చ గాత్రం
సర్వం వ్యర్థం మరణసమయే సాంబ ఏకస్సహాయః

భార్యా, బిడ్డలు, ఇండ్లు, ధనము, పశువులు, పొలములు ధాన్యము మొదలైన సంపదలు, చెవుల ఆభరణములు, పలువిధములైన వస్త్రములు, కంఠమందు ధరించు మాలలు, ఉంగరములు, వివిధ లౌకిక విద్యలు, బంగారు మొలత్రాడు, దేహము - ఇవియన్నియు మరణకాలమున ఏమాత్రము ఉపయోగింపవు. జీవుని అవి రక్షింపజాలవు. అత్తఱి సర్వేశ్వరు డొకడే సహాయము.

(కాబట్టి ముముక్షువులు కడుజాగరూకులై యుండి నశ్వరములగు బాహ్యపదార్థములను నమ్మకొనక తమ్ము సర్వకాల సర్వావస్థలయందును కాపాడి రక్షించు భగవంతునే నిరంతరము ఆశ్రయించి జీవితమును కడతేర్చుకొనవలెను. మహనీయులు వచించిన యిట్టి గంభీరవాక్యములను సాధకుడు తన కైనందిన జీవితమునందు సదా స్మృతిపథమున ఉంచుకొనుచు, నిత్యము స్మరించుచు జీవితమును సవ్యమైన మార్గమందు నడిపించుకొని పోవలెను.)

దారాపుత్రాననానాం పరిజనసహితో బంధువర్గః ప్రయోవా
మాతాభ్రాతా పితావా గురుజనసహితో భోగ ఐశ్వర్య యుక్తః
విద్యారూపం విమలనయనం యౌవనం మానగర్వం
సర్వం వ్యర్థం మరణసమయే సాంబ ఏకస్సహాయః

భార్య, కుమారులు, కుమార్తెలు, సేవకులు, బంధువులు, స్నేహితులు, తల్లి, తండ్రి, సోదరులు, పెద్దలు, భోగ భాగ్యములు, లౌకిక విద్యలు, సౌందర్యము, చక్కని నేత్రములు, యౌవనము అభిమానము, గర్వము - ఇవియన్నియు మరణకాలమున యెందుకును పనికిరావు. అప్పుడు భగవంతుడొక్కడే సహాయము.

(కావున యావజ్జీవితము పరమాత్మనే ఆశ్రయించి, భోగవిలాసములను నమ్ముకొనక, ప్రాపంచిక వైభవములు, పదార్థములు అనిత్యములని నమ్మి దేహముపై అహంభావము, దేహమునకు సంబంధించినవారిపై మమత్వమును వదలి, వివేక వైరాగ్యాది సద్గుణ ఆలంబనముద్వారా జీవితమును సద్వినియోగ పఱచుకొనవలెను)



## తస్మాత్ జాగ్రత! జాగ్రత!

న కశ్చిదిహ జానాతి కిం కస్య శ్వో భవిష్యతి
అతః శ్వః కరణీయాని కుర్యాదద్యైవ బుద్ధిమాన్

రేపు ఎవరికి ఏమి ఆపద సంభవించునో ఈ ప్రపంచమున ఎవరికిని తెలియదు. కాబట్టి రేపు చేయవలసిన పుణ్యకార్యమును బుద్ధిమంతుడగువాడు ఈ రోజుననే చేసివేయవలెను.

నిశ్శ్వాసే న హి విశ్వాసః కదా రుద్ధో భవిష్యతి
కీర్తనీయ మతో బాల్యాత్ హరేర్నామైవ కేవలమ్

ఉచ్ఛ్వాస, నిశ్శ్వాసములపై విశ్వాస ముంచదగదు. అనగా ఆయువు స్థిరమని నమ్మరాదు. శ్వాస ఎందుకు ఆగిపోవునో ఎవరికిని తెలియదు. కాబట్టి మనుజుడు బాల్యకాలము నుండియే కేవలము శ్రీహరియొక్క నామమును స్మరించుచు, భగవత్సంకీర్తనాతత్పరుడై పుణ్యమును, జ్ఞానమును సంపాదించి బంధవిముక్తుడు కావలెను.

(జీవితము క్షణికమైనది. ప్రాణ ప్రయాణ సమయమెప్పుడేతెంచునో, యెవరికిని తెలియదు. కాబట్టి ఆరోగ్యముగనున్నపుడే, జీవితము యొక్క ప్రారంభకాలము నుండియే, బాల్యాత్ప్రభృతియే భగవంతునాశ్రయించి, ఆ పరాత్పరుని

నామస్మరణ, ధ్యానాదులను గావించుచు కృతార్థుడు కావలయును.)

క్షణం చిత్తం క్షణం విత్తం
క్షణం జీవిత మావయోః
యమస్య కరుణా నాస్తి
ధర్మస్య త్వరితా గతిః

ఇప్పుడున్న చిత్తము మరుక్షణముండుటలేదు. ఇప్పుడున్న డబ్బు మరుక్షణ మేమవునో తెలియదు. జీవితమా క్షణ భంగురము. ఇప్పుడున్న ధర్మబుద్ధి మరుక్షణముండునో లేదో తెలియదు. ఇక యమధర్మరాజు తన కర్తవ్యమును ఖచ్చితముగ పరిపాలించియే తీరును. కాబట్టి పుణ్యకార్యములను, ధర్మ కార్యములను వాయిదా వేయక ఎప్పటికప్పుడే చేసివేయవలెను.

1. దేహాపత్యకలత్రాదిష్వాత్మసైన్యేష్వసత్స్వపి.
   తేషాం ప్రమత్తో నిధనం పశ్యన్నపి న పశ్యతి.

2. తస్మాద్భారత సర్వాత్మా భగవాన్ హరి రీశ్వరః
   శ్రోతవ్యః కీర్తితవ్యశ్చ స్మర్తవ్య శ్చేచ్ఛతా భయమ్.
   (భాగవతము)



తన దేహము, తన పుత్రుడు తన భార్య మున్నగు వారు వాస్తవముగ అసద్రూపులైనను వారియందు సత్యత్వ బుద్ధిగలిగి, వారు శాశ్వతులని తలంచి, వారియందు నిమగ్నుడై, మైమఱచి, మృత్యువును కంటెదుట చూచుచున్నను మనుజుడు అద్దానిని గమనించుటలేదు. కాబట్టి నిర్భయ స్థానమగు మోక్షము నభిలషించువాడు సర్వాత్మ స్వరూపుడును, సర్వేశ్వరుడును, భగవంతుడునగు శ్రీహరిని గూర్చి శ్రవణము చేయవలెను. అతనినే కీర్తించవలెను, అతనినే స్మరించవలెను (కావున, ఓ జీవుడా! జాగ్రత్త!! కాలమును వృథాచేయక హరిసంకీర్తనమును, హరినామ స్మరణమును గావించి ధన్యుడవగుము.)

... ♦ ...

ద్రవ్యముతో 'ఆరామము' కొనగలముకాని 'రాముని'
కొనలేము

ద్రవ్యముతో 'పడక' కొనగలముకాని 'నిద్ర' కొనలేము

ద్రవ్యముతో 'ఔషధము' కొనగలముకాని 'ఆయుస్సును'
కొనలేము

ద్రవ్యముతో 'భోగ్యావస్తువులను' కొనగలముగాని
'పరమార్థసుఖమును' కొనలేము

ద్రవ్యముతో 'పుస్తకమును' కొనగలము కాని 'విజ్ఞానమును' కొనలేము

ద్రవ్యముతో 'ఔషధమును' కొనగలము కాని 'ఆరోగ్యమును' కొనలేము

ద్రవ్యముతో 'ఏ వస్తువునైనా' కొనగలము కాని 'సద్గురువును' కొనలేము

ద్రవ్యముతో 'కంటిఅద్దమును' కొనగలము కాని 'చూపును' కొనలేము

ద్రవ్యముతో 'పదార్థములను' కొనగలము కాని 'మానవత్వమును' కొనలేము

ద్రవ్యముతో 'ప్రాపంచిక వస్తువును' కొనగలము కాని 'దైవమునుమాత్రము' కొనలేము.

(దైవము (ఆత్మ) నీయందేయున్నది. వెతికి తెలుసుకొనుము. బయటి పదార్థములచే దైవము అనుభూతము కాదు. నీ మనస్సును శుద్ధపఱచుకొని అట్టి నిర్మల చిత్తము ద్వారా లోనగల పరమాత్మను సాక్షాత్కరించుకొనుము.)

1. యావన్నాశ్రయతే రోగో యావన్నాక్రమతే జరా
యావన్న ధీర్విపర్యేతి యావన్మృత్యుం న పశ్యతి



2. తావదేవ నరః స్వస్థ సారగ్రహణతత్పరః
వివేకీ ప్రయతేతాశు భవబంధవిముక్తయే.

ఎంతవఱకు రోగములు మనుజుని ఆశ్రయింపకుండునో, ఎంతవఱకు ముసలితనము దాపురించకుండునో, ఎంతవఱకు బుద్ధి మలినము కాకుండునో, ఎంతవఱకు మరణము ఆసన్నము కాకుండునో, అంతవఱకు స్వస్థచిత్తుడగు మనుజుడు సారాసారములను చక్కగ వివేచించి, సారమగు ఆత్మను గ్రహించి, వివేకముకలవాడై సంసారబంధ విముక్తికొఱకు ప్రయత్నము చేయవలయును.

(ఏ సమయమున మనుజునకు ఏ ఆపత్తు దాపురించునో యెవరును చెప్పలేరు. కావున ఆపత్తులు తటస్థించక పూర్వమే మనుజుడు తాను వచ్చినపనిని పూర్తిచేసికొనవలెను. తన నిజ స్వరూపమగు ఆత్మను తెలిసికొనుటకే మానవజన్మ ఏర్పడినది. రోగాదులు సంభవించినపుడు ధ్యానము, విచారణ మున్నగునవి చేయుటకు, సాధన కొనసాగించుకొనుటకు వీలుపడదు కాబట్టి యెంత శీఘ్రముగ మానవుడు దైవకార్యము చేబట్టగలడో అంత ధన్యుడు కాగలడు. ఆలసింపరాదు. సోమరితనమునకు అవకాశమివ్వరాదు. మృత్యువు కాచుకొని యున్నది.

తస్మాత్ జాగ్రత్త! జాగ్రత్త!!

# గురు శిష్య సంవాదము

**శిష్యుడు:—** గురుదేవా! వెయ్యి నోళ్లుగల ఆదిశేషుడు మౌనంగా ఉంటే ఒక్క నోరుగల మనుష్యుడు నిరంతరము మాట్లాడుతూ ఉంటాడు. కారణ మేమి స్వామీ!

**గురువు:—** ఆదిశేషుడు తన నోటిపై అదుపుకలిగి యున్నాడు. అతనికి నాలుకపై పూర్తి సంయమం ఉన్నది. మానవుడు తన నోటిని విచ్చలవిడిగా వదిలి వేస్తున్నాడు. నాలుకపై అతనికి 'కంట్రోలు' తప్పిపోయింది. అందుచే పగ్గంలేని గుర్రాలవలె అది ఇష్టం వచ్చినట్లు చెలరేగుతున్నది. ఆదిశేషునివలె వాక్సంయమము కలవాడే ధన్యుడని తెలిసికో.

## 2

**శిష్యుడు:—** గురుదేవా! శవాన్ని చూస్తేచాలు, తాకితే చాలు, స్నానం చెయ్యమంటారే! అట్టి శవ రూపమైన శరీరంమీద జనానికి అంతవ్యామోహం దేనికండి?

**గురువు:—** అదే మాయ. అజ్ఞానికి లోనై మనుష్యుడు జడమైన శరీరాన్ని చైతన్యంగా భావిస్తూ దానిని



చూచి మురిసిపోతున్నాడు. అపవిత్రమైన దానిని పవిత్రంగా భావిస్తూ దానివెంట పరుగెత్తుచున్నాడు. రేపోమాపో పడిపోయే దాని శాశ్వతంగా తలుస్తూ వెంటబడు చున్నాడు. అనాత్మరూపమైనదానిని ఆత్మగా యెంచుకుంటూ పొద్దస్తమానం దానినే ఆరాధించుకుంటూ పోతున్నాడు. అట్లు చేయడం తగదు. మానవుని దుఃఖానికి మూలకారణం ఇదే. తనలో నిరంతరం వెలుగుతూ తన స్వరూపమే అయియున్న ఆత్మజ్యోతిని మఱచిపోవటం ఒక తప్పు. తనది కానిదై, తనను ఏనాటికైనా వదలి పోయేటటువంటి శరీరాన్ని తానేయని తలంచడం రెండవ తప్పు. ఆ శరీరానికి బయట ఉన్న వస్తువులపై మమకారం పెట్టుకోవటం మూడవ తప్పు. ఈ మూడు తప్పులవల్లనే జీవుడికి కొండంత సంసార దుఃఖం నెత్తిన వచ్చిపడింది. ఆ తప్పులను సవరించుకోవటమే మోక్షం.

## 3

**శిష్యుడు:—** మహాప్రభో! ఈ సృష్టి అంతా యెవనిచే చేయబడింది?

**గురువు:—** బ్రహ్మదేవునిచే.

శి :— అయితే స్వామీ! మానవుని సృష్టించేటప్పుడు బ్రహ్మదేవుడు తలకాయలో 2 చెవులు, 2 కండ్లు 2 ముక్కు రంధ్రములు, ఈ ప్రకారంగా అన్నీ రెండు రెండుగా పెట్టి నోరుమాత్రం ఒక్కటే పెట్టినాడేమి ?

గు :— అది యెంతో ఊహతో చేసినపని! దానిలో గొప్ప రహస్యమున్నది, నీకు తెలియదు.

శి :— దయచేసి తెలుప ప్రార్థన.

గు : అనేక జన్మల వాసనా ప్రాబల్యంచే పొరపాటు అలవాటుగా మారి మానవుడికి చెడ్డవాగుడు అభ్యాసమైపోయింది. మితభాషణ తప్పిపోయింది. ఒకనోరుంటేనే యెంతో వాగుడు వాగుతూ, అనవసర ప్రసంగాలు చేస్తూ యెదుటివాడికి తలకాయి నొప్పిగా పరిణమించి నందువల్ల యిక రెండునోర్లు పెడితే యెక్కడ కొంపలు ముంచి రణగొణధ్వని చేస్తూ బయలుదేరి లోకోపకారం బదులు లోకాపకారం చేస్తాడేమో అను తలంపుతో బ్రహ్మదేవుడు మానవునికి ఒకే నోరు పెట్టియుండవచ్చును.

ఇంకను ఒక నోరుంటేనే రోజుకు నాలుగైదుసార్లు భోంచేస్తూ, జిహ్వాపై నిగ్రహంతప్పి మనుజుడు విచ్చలవిడిగా ప్రవర్తిస్తున్నాడు గదా! ఇక రెండునోర్లు పెడితే వేరే



చెప్పాలా! ఇదంతా ముందుగా యోచించే బ్రహ్మదేవుడు మానవుడికి ముఖంలో అన్ని అవయవాలు రెండు రెండు పెట్టి నోరు మాత్రము ఒక్కటే ఏర్పాటు చేసినాడు.

దీన్నిబట్టి నేర్చుకోవలసింది ఏమిటంటే రెండు చెవులున్నవి కాబట్టి యెక్కువగా భగవత్కథాశ్రవణం చేస్తూ ఒక్క నోరున్నది కాబట్టి మితంగా సంభాషిస్తూ, శక్తిని కూడబెట్టుకొని ఆ శక్తిని భగవద్ధ్యానమందు ఉపయోగించి జన్మసార్థకం పొందాలి!

శి : మహాప్రభో! ఇంతవఱకు యెక్కడా వినని క్రొత్త విషయాన్ని తమరు తెలియజేసారు. తమకు కృతజ్ఞతలు! ఇకమీదట నేనుకూడా తమ ఆదేశప్రకారం మితాహారం, మితభాషణ అనుసరిస్తా!

## 4

శిష్యుడు : మహాప్రభో! రాత్రి నాకొక ధర్మసందేహం పుట్టుకొచ్చినది. దానిని తొలగింప ప్రార్థన.

గు : అట్లే, దానిని తెలియజెప్పు.

శి ॥ స్వామీ! శాస్త్రిలలో యెక్కడచూచినా మానవుడు తక్కిన అన్నిప్రాణులకంటె గొప్పవాడని

కనిపిస్తూంది. కాని యెనభై నాలుగు లక్షల జీవ రాసులలో మానవునికంటె యెన్నియో శక్తులు అధికముగ ఆయా ప్రాణులు కలిగియుంటున్నవి. ఎట్లాగంటే—

| | | |
|---|---|---|
| ఆకారములో బలములో మానవునికంటె | | ఏనుగు గొప్పది |
| పరాక్రమములో | " | సింహము గొప్పది |
| దీర్ఘ దర్శన శక్తిలో | " | గ్రద్ద గొప్పది |
| విశ్వాసములో | " | కుక్క గొప్పది |
| ఉషఃకాలమున నిద్రలేచుటలో | " | కోడి గొప్పది |
| పరోపకారమున | " | గోవు గొప్పది |

పైగా రూపము చూచినచో, అన్ని జీవరాసులకు దేహము చక్కని రంగులతో సుందరముగ నలంకరింపబడి యున్నది. మానవుని దేహము సాదాగా ఒకే రంగులో ఉన్నది. మఱియు ఏ జంతువు చచ్చినా దాని దేహమునకు అపుడు కొంతైనా విలువయున్నది. చచ్చిన పిదవ మానవుని దేహమునకు మాత్రము కొంచమైనను విలువలేదు. గోవు తుచ్ఛమైన గడ్డి తిని సారమైన క్షీరము ఇతరుల కిస్తున్నది. మానవుడు సారమైన భోజనము తినుటయేకాని యితరుల కుపకారమేమియు చేయుటలేదు. ఇట్టి స్థితిలో మహాప్రభో సమస్త జీవరాసులకంటె మానవులకేల శ్రేష్ఠత్వము చెప్పబడినది ?



గు : నాయనా! నీవు చెప్పినదంతయు పరమ సత్యము. అన్ని విషయాలలో మానవునికంటె తక్కినజీవరాసులే గొప్పవి. కాని ఒక్కదానిలోమాత్రము మానవునికే ఆధిక్యత కలదు.

శి : దేనిలో స్వామీ ?

గు : పుట్టుకతో వచ్చిన బుద్ధులను, సంస్కారములను చచ్చే వరకు ఏ జంతువు మార్చుకోలేదు. మానవుడు మాత్రము మార్చుకోగలడు. ఇదే అతని గొప్పతనానికి కారణం.

శి : మహాప్రభో! ఈ విషయాన్ని కొంచెం విడదీసిచెప్పండి!

గు : ఇప్పుడు యెవడైనా ఒకడు చెడ్డ సంస్కారంతో, చెడ్డ అలవాటుతో పుట్టాడు అనుకో. వాడు పెద్దల సహవాసంతో, స్వప్రయత్నంతో దాన్ని మంచి సంస్కారంగా, మంచి అలవాటుగా కొంతకాలానికి మార్చుకో గలడు.

శి : ఒకవేళ అట్లా మార్చుకోకపోతే !

గు : అపుడు మనుష్యులు జంతువులకంటె హీనులని భేరీ వాయించి చెప్పవచ్చు. కాబట్టి మానవత్వాన్ని సార్థకపరచుకోవాలంటే చక్కని శీలాన్ని, చక్కని దైవసంస్కారాన్ని ప్రయత్నపూర్వకంగా అలవాటు చేసుకోవాలి. తెలిసిందా ?

శి : బ్రహ్మాండంగా తెలిసింది.

# జిహ్వే! వినుము

1. శ్రీకృష్ణ రాధావర గోకులేశ
గోపాల గోవర్ధన నాథ విష్ణో
జిహ్వే పిబ స్వామృత మే తదేవ
గోవింద దామోదర మాధవేతి.

ఓ నాలుకా! నీవు శ్రీకృష్ణా, రాధారమణా, గోకులేశా, గోపాలా, గోవర్ధనా,, నాథా, విష్ణూ, గోవిందా, దామోదరా, మాధవా యని ఉచ్చరింపుము' అట్టి భగవన్నామామృతమును పానము చేయుము!

2 శ్రీనాథ విశ్వేశ్వర విశ్వమూర్తే
శ్రీదేవకీనందన దైత్యశత్రో
జిహ్వే పిబ స్వామృత మే తదేవ
గోవింద దామోదర మాధవేతి.

ఓ నాలుకా! నీవు శ్రీనాథా, విశ్వేశ్వరా, విశ్వమూర్తీ, దేవకీనందనా, దైత్యశత్రూ, గోవిందా, దామోదరా మాధవా యని ఉచ్చరింపుము. అట్టి భగన్నామామృతమును పానము చేయుము.



3. గోపీపతే కంసరిపో ముకుంద
లక్ష్మీపతే కేశవ వాసుదేవ
జిహ్వే పిబ స్వామృత మేతదేవ
గోవింద దామోదర మాధవేతి.

ఓ నాలుకా! నీవు గోపీనాథా, కంసారీ, ముకుందా, లక్ష్మీపతీ, కేశవా, వాసుదేవా, గోవిందా, దామోదరా, మాధవా యని ఉచ్చరింపుము. అట్టి భగవన్నామామృతమును పానము చేయుము.

4. గోపీజనాహ్లాదకర వ్రజేశ
గోచారణారణ్యకృత ప్రవేశ
జిహ్వే పిబ స్వామృతమేతదేవ
గోవింద దామోదర మాధవేతి.

ఓ నాలుకా! నీవు గోపీజనాహ్లాదకరా, వ్రజేశా, గోపికలకు ఆనందమును గలుగజేయువాడా, గోవులను మేపుటకు అరణ్యమును ప్రవేశించినవాడా, వ్రజరాజా, గోవిందా, దామోదరా, మాధవా యని ఉచ్చరింపుము. అట్టి భగవన్నామామృతమును పానము చేయుము.

5. ప్రాణేశ విశ్వంభర కైటభారే
వైకుంఠ నారాయణ చక్రపాణే

జిహ్వే పిబ స్వామృత మేతదేవ
గోవింద దామోదర మాధవేతి.

ఓ నాలుకా! నీవు ప్రాణేశ్వరా, విశ్వంభరా, కైటభారీ, వైకుంఠా, నారాయణా, చక్రపాణీ, గోవిందా, దామోదరా, మాధవా అని ఉచ్చరింపుము. అట్టి భగవన్నామామృతమును పానము చేయుము.

6. హరే మురారే మధుసూదనాద్య
శ్రీరామ సీతావర రావణారే
గోవింద దామోదర మాధవేతి
జిహ్వే పిబ స్వామృత మేతదేవ

ఓ నాలుకా! నీవు హరీ, మురారీ, మధుసూదనా, శ్రీరామా, సీతాపతీ, రావణారీ, గోవిందా, దామోదరా, మాధవా అని ఉచ్చరింపుము. అట్టి భగవన్నామామృతమును పానము చేయుము.

7. శ్రీ యాదవేంద్రాదిధరాంబుటక్ష
గోగోప గోప సుఖదానదక్ష
జిహ్వే పిబ స్వామృత మేతదేవ
గోవింద దామోదర మాధవేతి.



ఓ నాలుకా! నీవు శ్రీయాదవేంద్రా, గిరిధరా, అంబుజాక్షా, గోగోపగోపీ సుఖప్రదా, గోవిందా, దామోదరా, మాధవా అని ఉచ్చరింపుము. అట్టి భగవన్నామామృతమును నిరంతరము పానము చేయుము.

8. దరాభరోత్తారణ గోపవేష
విహారలీలాత్మక బంధు శేష
జిహ్వే పిబ స్వామృత మే తదేవ
గోవింద దామోదర మాధవేతి

ఓ నాలుకా! భూభారమును తొలగించుటకు సుందర గోప వేషమును ధరించినవారును, ఆనందమయలీలను గావించుటకై ఆదిశేషుని బంధువుగ నొనర్చుకొనినవారునగు ఆ కృష్ణ పరమాత్మను నీవు 'గోవిందా! దామోదరా! మాధవా!' అను నామములచే ఉచ్చరింపుము. అట్టి భగవన్నామామృతమును పానము చేయుము.

9. బకీ బకాఘాసుర ధేనుకారే
కేశీ తృణావర్తవిఘాత దక్ష
జిహ్వే పిబ స్వామృత మే తదేవ
గోవింద దామోదర మాధవేతి.

ఓ నాలుకా! పూతన, బకాసురుడు, అఘాసురుడు, ధేనుకాసురుడు మొదలగు రాక్షసులకు శత్రువైనవాడును, కేశితృణావర్తులను సంహరించినవారునునగు శ్రీకృష్ణ పరమాత్మను నీవు 'గోవిందా! దామోదరా! మాధవా!' అను నామములను ఉచ్చరింపుము. అట్టి భగవన్నామామృతమును పానము చేయుము.

10. శ్రీ జానకీజీవన రామచంద్ర
నిశాచరారే భరతాగ్రజేశ
జిహ్వే పిబ స్వామృత మే తదేవ
గోవింద దామోదర మాధవేతి.

ఓ నాలుకా! నీవు 'జానకీ జీవనుడవగు ఓ రామచంద్రా! రాక్షసాంతకా! భరతాగ్రజా! పరమేశ్వరా! గోవిందా! దామోదరా! మాధవా!' అని ఉచ్చరింపుము. అట్టి భగవన్నామామృతమును నిరంతరం పానము చేయుము.

11. నారాయణానంత హరే నృసింహ
ప్రహ్లాద బాధాహర హే కృపాలో
జిహ్వే పిబ స్వామృత మే తదేవ
గోవింద దామోదర మాధవేతి.



ఓ నాలుకా! నీవు 'నారాయణా! అనంతా! హరీ నృసింహా! ప్రహ్లాద బాధాహరా! కృపాళూ! గోవిందా! దామోదరా! మాధవా!' అని ఉచ్చరింపుము. అట్టి భగవన్నామామృతమును నిరంతరము పానము చేయుము.

12. లీలామనుష్యాకృతి రామరూప
ప్రతాపదాసీకృతసర్వభూప
జిహ్వే పిబ స్వామృత మే తదేవ
గోవింద దామోదర మాధవేతి.

ఓ నాలుకా! లీలగ మనుష్యరూపమును ధరించినవాడును, తన బలపరాక్రమములచే సమస్తరాజులను దాసులుగ జేసికొనువారును, శ్రీరామస్వరూపులునునగు శ్రీకృష్ణమూర్తిని గోవిందా! దామోదరా! మాధవా! అనునామములచే ఉచ్చరింపుము. అట్టి భగవన్నామామృతమును చేయుము.

13. శ్రీకృష్ణ గోవింద హరే మురారే
హే నాథ నారాయణ వాసుదేవ
జిహ్వే పిబ స్వామృత మేతదేవ
గోవింద దామోదర మాధవేతి.

ఓ నాలుకా! నీవు శ్రీకృష్ణా! గోవిందా! హరీ! మురారీ! నాథా, నారాయణా! వాసుదేవా! దామోదరా! మాధవా! అని ఉచ్చరింపుము. అట్టి భగవన్నామామృతమును పానము చేయుము.

14. వక్తుం సమర్థోఽపి న వక్తి కశ్చి
దహెూ జనానాం వ్యసనాభిముఖ్యం.
జిహ్వే పిబ స్వామృత మేతదేవ
గోవింద దామోదర మాధవేతి.

ఆహా! మనుష్యులెంత విషయలోలురు! ఒక్కొక్కరు ఉచ్చరింప, సమర్థులయ్యు భగవన్నామమును ఉచ్చరింపకున్నారే! కాని ఓ నాలుకా! నీవుమాత్రము గోవిందా! దామోదరా! మాధవా అని ఉచ్చరింపుము. అట్టి భగవన్నామామృతమును పానము చేయుము.

# సదుపదేశములు

## బుద్ధదేవుడు చెప్పెను-

1. జనులారా! పంచశీలముల నలవఱచుకొనుడు-అవి యేవి అనగా-

i. జీవహింస చేయరాదు.

ii. దొంగతనము చేయరాదు.

iii. వ్యభిచారము చేయరాదు.

iv. అసత్యము పలుకరాదు.

v. మత్తుపదార్థములను సేవింపరాదు.

2. అష్టాంగ మార్గము జేబట్టుడు – (అష్టాంగములు ఏవి యనగా)

i. సమ్యగ్ దృష్టి-
(విషయమును ఉన్నదున్నట్లుగా తెలిసికొనుట)

ii. సమ్యక్ సంకల్పము-
(ఉన్నత భావములు గల్గియుండుట)

iii. సమ్యగ్వాక్కు-
(సత్యమును సౌమ్యముగ వచించుట)

iv. సమ్యక్కర్మ-
(ధార్మిక పవిత్రకర్మల నాచరించుట)

v. సమ్యగాజీమువ-
(యావజ్జీవితము సచ్ఛీలము గల్గియుండుట)



vi. సమ్యగ్వ్యాయామము-
(శరీర వ్యాయామము, యమనియ మాది మానసిక వ్యాయామము గల్గియుండుట)

vii. సమ్యక్స్మృతి-
(తీక్షణబుద్ధితో గూడియుండుట)

viii. సమ్యక్ సమాధి-
(జీవిత లక్ష్యములగు ధర్మములయొక్క తాత్త్విక విషయముల యొక్క మనన, నిదిద్యాసనములను గావించుట)

3. ముసలితనము, రోగము, మరణము—అను నీ భయంకరములైన జీవితపరిణామములను గూర్చి ఆలోచించి వాని నుండి తప్పించుకొను మార్గమును వెతికికొనుము. విషయ భోగములయెడల వైరాగ్యమును గలిగియుండుము. పవిత్రాచరణ ద్వారా ధ్యాననిష్ఠ ద్వారా నిర్వాణ పదవిని, పరమ శాంతిని ఈ జీవితమునందే పడయుము.

4. ఇంద్రియ సుఖలోలత్వము మానవుని యధోగతికి త్రోసివేయును. అట్టి ప్రయత్నము మిగుల నీచమును, తుచ్ఛమును అయియున్నది.

5. i. దుఃఖము.

ii. దుఃఖకారము.

iii. దుఃఖోపశమనమునకు మార్గము.

iv. దుఃఖనిరోధము.

అను నీ ఆర్యసత్యముల నాలుగింటిని తెలిసికొనువాడు సమ్యగ్జ్ఞానమున నడుచును.

6. నీ బాధకు గారణమేమియైనప్పటికి నీవు మాత్రము యితరులకు బాధను కలుగ జేయకుము.

7. ధర్మమార్గము ననుసరింపుము. నీ సోదరుల యెడల దయజూపుచు వారి యాపదలను, దుఃఖమును పోగొట్టుము.

8 ప్రాణులయెడల దయజూపక వానిని హింసించుచు, బాధించుచునుండువాడు బహిష్కరింపబడిన అస్పృశ్యుడని తెలిసికొనవలెను.

9. సమస్తప్రాణికోట్ల యెడల దయ, కరుణ కలిగి యుండుటయే నిజమైన ధర్మము, ఇదియే నిజమైన మతము.

10. ద్వేషముచే ద్వేషమెన్నటికిని శమింపదు. ప్రేమ చేతనే ద్వేషము నశించును. ఇదియే సనాతనధర్మసూత్రము.

11. దుష్టసంకల్పములు, దుష్టగుణములు ఉదయించకుండులాగున ముందుగనే జాగ్రత్తబడుము. ఒకవేళ పొరపాటున అవి ఉదయించినచో వెంటనే వానిని పారద్రోలుము. ఉత్తమగుణములు, అభివృద్ధినొందునట్లు చూడుము.



12. మితభోజనము, ఏకాంతవాసము, ధ్యానము—వీని నవలంభించుము. సమయమును వ్యర్థము చేయరాదు. సత్య, ధర్మముల నాశ్రయించుటద్వారా జీవితమును సదుపయోగ మొనర్చి జన్మసార్థకత నొందవలయును.

---

# శ్రీరామచంద్రుడు చెప్పెను -

ఆయువు చెట్టుయొక్క చిగుళ్ళ చివర వ్రేలాడు జల బిందువువలె క్షణభంగురమైనది. అది అకాలముననే యీ శరీరమును విడిచి పోవుచున్నది.

గాలిని పట్టుకొనవచ్చును. ఆకాశమును నరకవచ్చును. తరంగములను గ్రుచ్చవచ్చును. కాని ఆయువును స్థిరముగ నిలుపుట కేయుపాయమున్న లేదు.

తప్పక పొందదగినట్టి పరమశాంతిని, సమమైన స్థితిని బొందినవాడు మరల నెన్నటికిని దుఃఖము నొందడు. అట్టివాని జీవితమే జీవితము.

రక్తమాంసమయమైనదియు, కేవలము నాశమేస్వభావముగా గలదియునగు యీ శరీరముయొక్క బాహ్యాభ్యంతరములను విమర్శించి చూచి, ఇందు రమ్యత్వమేమి కలదో వచింపుడు ? (ఏమియు లేదని భావము.)

కేవలము దహనము కొఱకు యోగ్యములైనట్టి శరీరములను కట్టెలనేకము లీ సంసారమను సముద్రమున కొట్టుకొని పోవుచున్నవి. అందొకానొక కట్టె మనుజుడని చెప్పబడుచున్నది.

విషము విషము కాదు, (దృశ్య) విషయములే విషమని చెప్పబడినది. ఏలయనిన, విషము ఒక దేహమునే నశింపజేయును. విషయములో, అజ్ఞాన వాసనాదుల ద్వారా అనేక జన్మలందును మృత్యువును గలుగజేయును.

## దత్తాత్రేయులు చెప్పిరి -

1. ఈశ్వరానుగ్రహమువలననే జనులకు అద్వైతానుభవము కలుగును. అది లేనిచో కలుగదు.

2. నీవు వాస్తవముగ పుట్టనూ లేదు, చావనూ చావవు; నీ కెన్నడు దేహమున్ను లేదు. సచ్చిదానంద నిత్య



నిరతిశయ బ్రహ్మస్వరూపుడవే నీవు. శ్రుతివాక్యమును నిరంతరము స్మరణచేయుచు మహాధైర్యయుతుడవై మెలగుము.

3. ఓవత్సా ! ఎందులకేడ్చెదవు ? ఊరకుండుము; నీకు జన్మము లేదు, మృత్యువు లేదు, చిత్తము లేదు, బంధము లేదు, నామము లేదు, రూపము లేదు, నీవు పరిశుద్ధుడవగు ప్రత్యగాత్మయే కాని అన్యము కాదు.

4. ఓ జీవుడా ! ఎందులకు భ్రమపడి పిశాచమువలె ఊరక తిరిగెదవు ? నిన్ను ఆత్మకు అభిన్నునిగ నెరుగుము. రాగద్వేషాలను వదలివేయుము. అనంతసుఖమును బడయుము.

6. సాకారమైనదియంతయు (దృశ్యము) అసత్యమనియు నిరాకారమైనది (దృక్స్వరూప పరమాత్మ) సత్యమనియు నమ్మి, అట్టి నిరాకార, నిర్గుణ, హృదయవస్థ పరంజ్యోతిరూప ఆత్మ నాశ్రయించి జీవన్ముక్తుడవు కమ్ము.

6. ఈ దేహాదిదృశ్యజాతమంతయు అసత్యమని, మిథ్యయని జీవుడెపుడెరుగునో అపుడే దానియెడల విరక్తి కలిగి బ్రహ్మమును [ఆత్మను] లెస్సగ తెలిసికొనగల్గుచున్నాడు.

## మహమ్మద్ ప్రవక్త చెప్పెను-

1. సంపూర్ణముగా భగవంతునికి ఆత్మార్పణము చేయువాడెవడో అతడే ఇతరులకు మేలుచేసినవాడగును. అట్టివానికి భయము లేదు, దుఃఖము లేదు.

2. మనుష్యుల దగ్గఱ నున్నది శాశ్వతము కాదు. భగవంతుని దగ్గఱ నున్నది శాశ్వతము. భగవంతుని నమ్మిన వారికి కీడు లేదు. వారిని ఆతడు రక్షించును

3. ఎవడు భగవద్విశ్వాసమును చెడగొట్టుకొనునో ఆతడు తనకే అపకారము చేసికొనినవాడగును. విశ్వసించిన వాడు గొప్ప ఫలములను బొందును. ఆతడు పెద్ద నిధిని సంపాదించుకొనినట్లే యగును.

* * *

## రమణ మహర్షులవారు చెప్పిరి-

1. పరిపూర్ణమును బొందగోరువారు "నేనెవడను" అను విచారణచేసి తన్నుతా నెఱుఁగుట అత్యావశ్యకము.

2. మనస్సునందు తలంపులు పుట్టినపుడు జాగ్రత్తగా ఒక్కొక్క తలంపునుగూర్చి 'ఇది యెవరికి కలిగినది?' అని



విచారించినచో, 'నాకు'ని తోచును. 'నేనెవడ' నని ప్రశ్నించినచో మనస్సు తను పుట్టినచోటునకు (ఆత్మయొద్దకు) మరలును, అత్తఱి ఆ తలంపుకూడ అణగిపోవును. ఈ ప్రకారము చేయుచు రాగా మనస్సునకు తన జన్మస్థానమందు (ఆత్మయందు) నిలకడ జెందు శక్తి అధికమగును.

3. నియమములన్నిటిలో మిత, సాత్త్వికాహార నియమము గొప్పది. దానిచే మనస్సుయొక్క సత్త్వగుణము పెంపొంది ఆత్మవిచారణకు సహాయపడును.

4. ఒకడు యెంత పాపి అయినను 'నేను పాపినే, ఎట్లు కడతేరగలను!' అని వెక్కి వెక్కి ఏడ్చుచుండక 'నేను పాపిని' అను తలుపును పారద్రోలి స్వస్వరూప (ఆత్మ) ధ్యానమందు దృఢముగ పట్టుదల గలవాడై యున్నచో, అతడు నిశ్చయముగ కడతేఱగలడు.

5. మనస్సునందు విషయవాసనలుయెంతవఱకుండునో, అంతవఱకు 'నేనెవడను' అను విచారణయు అవసరము. తలంపులు తోచినను వాని నన్నిటిని అప్పటికప్పుడే విచారణచే అవి పుట్టినచోటనే నశింపజేయవలెను.

6. ఆత్మసుఖ మొకటియే సత్యము. ప్రపంచ వస్తువులందు వాస్తవముగ సుఖమనునది లేదు. కోరికలు నెరవేరు

నవుడు మనస్సు యథాస్థానమునకు (ఆత్మయొద్దకు) మరలినదై ఆత్మసుఖమునే అనుభవించుచుండగా అవివేకముచే మనుజుడు ఆ సుఖము బయటి విషయముల నుండి కలుగుచున్నదని భ్రమించుచున్నాడు.

## స్వామి వివేకానంద చెప్పెను

1. పర్వత సమానములగు మహావిఘ్నములు అడ్డు తగిలినను వానిని దాటివేయుదమను దృఢసంకల్పము గలిగి యుండవలెను.

2. మీలోని దైవత్వమును ముందు ప్రదర్శింపుడు. అపుడు సమస్తము అనుకూలమై వర్తించును.

3. మొదట మనము దైవస్థితికి రావలెను. ఆ పిమ్మట యితరులు దైవస్థితి నొందుటకు తోడ్పడవలెను.

4. మన శ్రుతిస్మృతులందు అభీః (భయరహితుడు) అను విశేషణము భగవంతునిగూర్చి వాడబడినది. జన్మ సాఫల్యము నొందుటకు మనముగూడ అట్టి భయరహితులము కావలెను.



5. నిరాశా నిస్పృహలకు తావొసంగక ప్రతివస్తువు నందును, ప్రతి సంఘటనమందును గల గుణమును, అనుకూల్యమును చూడ యత్నింపుము. ఒక చోట చతికిలబడి మనశ్శరీరములందుగల లోపము లన్నిటిని జ్ఞప్తిని తెచ్చుకొని యేడ్చుచుండుటవలన నేమైన ఫలము గలుగునా? ప్రతికూల వాతావరణమును లొంగదీసి విజయము సాధించు ధీరోద్యమమే మన కార్యోన్నతిని చేకూర్చగలదు.

6. ఇనుప కండరములు, ఉక్కు నరములు పిడుగులతో చేయబడిన మనస్సు—ఇదియే నాకు కావలసినది.

7. ఎట్టి తీవ్రపరీక్షలకైన సిద్ధపడి, సత్యమును వీడక సత్యమును సేవించెదరేని, మీకొక దివ్యశక్తి చేకూరునని దృఢముగా నమ్ముడు.

8. ఏ మానవుడును, ఏ జాతియు పరులను ద్వేషించి మనజాలదు. అసూయను, అహంభావమును విడనాడుడు.

9. తన ధర్మము ననువర్తించు ప్రతి వ్యక్తియు మహనీయుడే. ఎవడు జీవారాధకుడో అతడే శివారాధకుడు.

10. సముద్రమునే లక్షింపుము! అలను లక్షింపకుము; చీమకును దేవతకును భేదము నెంచకుము!

11. శివుని సేవింపగోరువాడు ముందు అతని బిడ్డలను సేవింపవలయును. స్వార్థరాహిత్యమే మతధర్మములకు గీటురాయి.

12. లెమ్ము, ధైర్యవంతుడవై, బలవంతుడవై నిలువుము! కావలసిన బలమంతయు, సహాయమంతయు నీయందే కలదు.

13. బాధ్యతనంతను నీ మీదనే పెట్టుకొనుము! మఱియు నీ విధికి నీవే కారణభూతుడవని యెఱుంగుము! నీ భవిష్యత్తును నీవే నిర్మించుకొనుము!

14. బీదలయందును, దుర్బలుయందును, వ్యాధిగ్రస్తులయందును శివుని జూడగల్గువాడే వాస్తవముగ శివుని పూజించినవాడగును.

15. ఉపనిషత్తులనుండి బాంబువలె వినిర్గతమై అజ్ఞాన జనసందోహ మధ్యమునపడి వారి యజ్ఞానమును ప్రేల్చివేయునట్టి పదమేదైన యుండినచో అది నిర్భయత్వమే అయియున్నది.

16. నిర్భయత్వ మతమే యిపుడు చాటదగిన ప్రకైక మతము. భయమే దుఃఖమును గలుగుజేయును. భయమే చావును తెచ్చును.



17. భయమే దోషములను సృజించును. ఈ భయము దేనివలన కలుగుచున్నది? మన స్వరూపమును మనము మఱచుటవలననే.

---

# కబీరుదాసు చెప్పెను -

1. బాహ్యపదార్థములకై జనులు పరితపించుచున్నారు గాని తమ తమ మనోమందిరములలో విరాజల్లుచుండు పరమాత్మయొక్క దర్శనమునకై పరితపించుట లేదు భగవత్ప్రాప్తికై తహ తహ పడువాడే ఈ లోకమున ధన్యుడు.

2. బరువంతయు మోసికొని ప్రక్కనే ప్రభువు నిలబడియుండగా వెఱ్ఱిజీవుడా! ఇక ఏల దుఃఖించెదవు? ఆ జగత్కర్త సర్వసమర్థుడు సుమా!

3. మనస్సు లీనమై శరీరస్మృతిలేని నిద్రలో గూడ కాపాడు జీవుని సంరక్షించు ప్రభువును వదలి, మధ్య మధ్య మోసము చేయు మనస్సును, దేహమును ఎందుకు నమ్మెదవు?

4. విషము భుజించిన పిదప జీవుని చంపును. విషయములు దర్శన మాత్రము చేతనే జీవుని బాధించును.

5. మనస్సు చచ్చినను, మాయ మరణించినను సంశయములు కూలినను, శరీరములు రాలిపోయినను అవినాశి యగు ఆత్మ యెన్నడును నశింపదు.

6. నరుడు నారాయణుడే సుమా, కావున నే దేహమే ఆత్మయను విపరీతభావమును వదలివేయుము. తెలివి తేటలు ఒకింత ఉపయోగించి వాస్తవమును గ్రహింపుము. దేహము ఈనాడుండి రేపోమాపో పోవునదే యని మఱువకుము. అట్లు గ్రహించి శాశ్వత పరమాత్మయందే దృష్టికలిగి యుండుము.

7. రేవు, మావు అని నమ్మియుండుట మహాప్రమాదము. పావురమును డేగ పొంచియుండునట్లు ప్రాణిని మృత్యువు పొంచియున్నది. ఏక్షణములో మీద విరుచుకు పడునో!

8. నాయనా! తరతరాలు సుఖించవలెనని పెద్ద పెద్ద భవనములు కట్టుకొన్నావు! అయినా నీవనుభవించేది తుదకు మూడున్నరమూర స్థలముమాత్రమే యని గుర్తుంచుకొనుము.

9. జనులారా? చాలకాలము లోకవిషయములను చెప్పటలో వినుటలో వృథా అయిపోయింది. ఇకమీదనైనా పరమాత్మని నామమును చెప్పండి, వినండి!



10. తిరుగలిలో ప్రక్క ప్రక్కన పడుగింజలన్నీ పండి పిండి అయిపోవును. మధ్యగల కొయ్యను ఆశ్రయించుకొనినవి మాత్రము నలిగిపోవు కావున ఓ జీవులారా! ప్రపంచమను తిరుగలిలో పడికూడా చెక్కుచెదరకుండా ఉండవలెనంటే ఈశ్వరుని పట్టువదలవద్దు.

11. ప్రాణులారా! మేలుకొనుడు. ఈ ప్రపంచమొక దీర్ఘస్వప్నము. రామనామము నిపుడే ప్రారంభించి ధన్యులు కండు.

12. ఈ శరీర మొక పచ్చికుండ, దీనిని నమ్మి విఱ్ఱవీగకుము. దైవమంత్రము చే దీనిని పరితప్త మొనర్చి జన్మరాహిత్యమును బొందుము.

13. నాయనా! ఈ లోకమునకు నీవు దిగివచ్చినపుడు అందరును నవ్విరి. నీవు మాత్రము ఏడ్చితివి. అయినదేమో అయినది. ఇకముందు మాత్రము అందరిచేత నవ్వించుకొను అట్టి హీనగతిని తెచ్చుకొనకుము, (జన్మరాహిత్యమునకై యత్నింపుము.)

14. మోక్షధామమునకు మేము ప్రయాణమైపోవుచున్నాము. రాదలంచినవారు మా వెంట రావచ్చును. అయితే

ఆరంభమున ప్రయాణము కొంతకష్టముగా తోచినను తుదకు అపరిమితసుఖము కలుగగలదు.

15. అణకువలోనే గొప్పతనమున్నది. అహంకారముచే, ఆటోపములచే ప్రభువు దూరమైపోవును. చీమ చిన్నదైనను చక్కెర తినును. ఏనుగు ఎంత పెద్దదైనను దాని నెత్తిన దుమ్మే.

16. ఓ జీవులారా! నేను ప్రతిజ్ఞ చేసి జెప్పుచున్నాను, వినుడు! సర్వేశ్వరుని భజనలోను, సజ్జనుల సాంగత్యములోను తప్ప నిజమైన సుఖము కంచుకాగడములతో వెతకినప్పటికి ముల్లోకములందెచటను లేదు.

17. లలాటలిఖితము తుడిచివేసినచో పోవునది కాదు. ఎందులకు అవస్థపడెదవు? గురువును శరణుజొచ్చి హరిని భజింపుము. కుమార్గములను వదలి దయాధర్మములను పాలింపుము.

18. సమస్తశాస్త్రార్థవిచారము ఒక్కవాక్యములో చెప్పివేసెదను– రాత్రింబగళ్ళు రాముని సేవింపుము. విషయవికారములను త్యజించివేయుము.

* * *



# సమర్థరామదాసు చెప్పెను

1. తాను పాతిపెట్టిన ధనమును మరచి అటునిటు వేసాలి తిరుగువానివలె అజ్ఞాని భగవంతుని తలలో ఉంచుకొనియే ఎక్కడెక్కడనో వెదకుచున్నాడు.

2. మానవులారా! ప్రపంచమను వ్యాపారవీధి తెఱువబడియున్నది. దీనియందు విహరించి భగవంతుడను లాభమును పొందుడు.

3. మరణమును స్మరణమునందుంచుకొని హరిభక్తితత్పరుడవు కమ్ము.

4. నారాయణుడు సర్వవిశ్వవ్యాప్తుడై యున్నాడు. అతనిని నీవారాధించవలె. విశ్వప్రేమ నారాయణ భక్తియని గ్రహించుము.

5. సర్వకాల సర్వావస్థలందును భగవంతుని భజించుము. భజన సాధనము. అభ్యాసమువలననే పరమార్థము లభించును.

6. అంతఃకరణములో శ్రీమన్నారాయణుడు నివసించియున్నవారికి ఆనందలక్ష్మి కేమి కొదువ?

7. బాహ్యపరిశుద్ధినే యెరుగని మురికితనపు సోమరికి వేదశాస్త్రపురాణాలు ఏమి ఉపకరించును? మొదట బాహ్య శౌచము, పిదప దైవవిచారణ పూనవలె.

...♦...

## రమణమహర్షి చెప్పెను-

1. తొలుత నీవెవరవో! నీవెక్కడ ఉన్నావో తెలిసికొనుము. పిమ్మట దేవుడెవరో, ఎక్కడనున్నారో నీకే తెలియగలదు

2. నేను అను తలంపు లేచుటయే జన్మము. అదిపోయి తాను ఆత్మగా నిలుచుటయే జన్మరాహిత్యము.

3. బహిర్ముఖుడై యున్నంతకాలము ఆత్మజ్ఞానము ఎవరికిని లభ్యముకాదు. అంతర్ముఖుడైనప్పుడే ఆత్మసాధకుని తనలోనికి లాగుకొనును.

4. నేను (అహంకారము) అనునది పుట్టినచోటు తెలిసికొనుటయే నిజమైన పుట్టినరోజు పండుగ చేసికొనుటయగును.



5. నేను (అహంకారము) ఎక్కడ పుట్టుచున్నదో చూడుము. అక్కడే (ఆత్మయందే) మనస్సు లయము కాగలదు. అదియే జ్ఞానము.

6. మోక్షమనగా వ్యక్తిత్వము తొలగిపోవుటకాదు. పరమాత్మను తానుగా, స్వస్వరూపముగా అనుభవించుటయే యగును.

## గాంధిజీ చెప్పెను-

1. భగవంతుడు వర్ణించి చెప్పుటకు వీలులేనివాడు. భగవద్విషయమైన అనుభూతి అందరును పొందుచున్నను ఆ భగవంతునిగూర్చి జనులు తెలిసికొనజాలకున్నారు.

2. జీవితమునకు ఆధారభూతుడు పరమాత్మ. అంతియే కాదు, అతను వీనియన్నింటికిని అతీతుడైకూడ వెలుగుచున్నాడు.

3. భగవంతుడు వాక్కునకు, తర్కమునకు అందని వాడు. అతడు పరమపావనమూర్తి, నమ్మినవారికందఱికిని అతడు లభించును. ఈ ప్రపంచమున ఏదియును వాస్తవముగ లేదు. ఆతడొక్కడే యున్నాడు.

4. నాకు సత్యమే భగవంతుడు.

5. మనచుట్టును ఉన్న ప్రతివస్తువు ప్రతిరోజు మార్పు చెందుచున్నప్పటికి అన్నిటిచాటున ఎన్నడును మార్పుచెందని ఒకానొక చైతన్యశక్తికలదు. అదియే దేవుడు.

6. భగవదిచ్ఛ లేనిదే ఒక్క గడ్డిపోచయైనను కదల జాలదని సత్యమును నేను పూర్తిగ విశ్వసించుదును.

7. భగవన్నియమములు శాశ్వతమైనవి. మార్పు లేనివి. భగవంతుని నుండి విడదీయరానివి అయియున్నవి.

8. నా లోపల నేను భగవానుని అనుభూతిని పొందని వాడు ప్రతిరోజు దుఃఖమును, వైరాశ్యమును అపారముగ జూతును. అంతియేకాదు వెఱ్ఱివానిగా నగుదును.

9. శరీరమునకు ఆహారమువలె, ఆత్మకు ప్రార్థన ఆవశ్యకము.

10. రామనామమందలి మహాశక్తిముందు అణ్వాస్త్రములు కూడ నిష్ప్రయోజనమగును. అఖిలబాధలను రామనామము నివారించును. రామనామము మానవుడు పొందదగిన మహాభాగ్యము. నిరుత్సాహము చెందక పట్టుదలతో ప్రతిదినము రామనామము జపము చేయువలయును.



3. సత్సంగము, సత్ప్రవర్తన-వీనిని మించిన మతము (Religion-) లోకములో మరేదియునులేదు.

4. నాదృష్టిలో ధర్మముతో సంబంధములేని రాజకీయములు ఉరికికూపములే యగును. రాజకీయములనుధర్మము నుండి యెన్నడును విడదీయజాలము.

5. నిర్భయత్వము ఆధ్యాత్మికత్వమునకు ముఖ్యలక్షణము. పిరికిపందలెన్నటికిని నీతివంతులుగ నుండజాలరు. పూర్ణమైన నిర్భయత్వము పరమాత్మను తెలిసికొనువానికి మాత్రమే లభించును.

6. అహింస, సత్యములనెడి రెండున్ను నాకు రెండు ఊపిరితిత్తులవంటివి. వీనిని విడిచి నేను జీవించజాలను.

7. దేవునకు భయపడువానికి మానవభయ ముండదు.

8. దేవుడు సత్యస్వరూపి. తన ప్రేమవలననే అతడు నాస్తికుని కూడ బ్రతికించుచున్నాడు.

9. ఏ ప్రభువు లక్షలకొలది శరణాగతులకు-సహాయ మొనరించెనో అతనినే నీవు మరచెదవా?

10. భగవంతుని న్యాయమును అనుమానించిన వ్యక్తి హృదయము వికసింపనేరదు.

11. సమస్త ప్రాణుల హృదయములందుగల పరమాత్మనే నేను ఎరుగుదును. ఇతర దేవుళ్ళను ఎరుగను.

12. దేవుడు వెలుగే కాని చీకటి కాదు. ప్రేమయే కాని తిరస్కారము కాదు. సత్యమే కాని అసత్యము కాదు.

13. దేవుడు ఎవరిని రక్షించగోరునో వారికి ఎవ్వరును హాని కలిగించలేరు.

14. మీరు ఆయుధములను వదలి ఈశ్వరుడే తోడని తలచి బయలుదేరుడు. మీకు ఎట్టి హానియు కలుగదు.

15. మనుష్యుని యందు గల ఆధ్యాత్మిక బలహీనతను భగవంతుడు నాశనము చేయును. పైతాను అధికము చేయును.

16. మనకు రాత్రికలదుగాని దేవునకు రాత్రిలేదు.

17. తనను చిన్నవానిగా తలంచువానికే దేవుడు సహాయము చేయును.

18. దేవుడు తనకు తోడుగానున్నాడని తలంచువాడు ఎన్నటికిని అపజయము పొందడు.



19. దేవుడు మనలను రక్షించునంతవరకు బలవంతుడైన శత్రువైనను మనలను చంపలేడు.

20. పూజించు విధానమును, జపించు మంత్రమును ఈశ్వరుడు పరిశీలించడు. మన మనస్సును మాత్రమే పరిశీలించును.

21. ఎవడు సత్యము నెరిగి మనోవాక్కాయ కర్మలచే దానిని ఆచరించునో ఆతడే పరమేశ్వరుని గుర్తించగలడు.

22. అశుద్ధ శరీరబుద్ధులతో మనము దేవుని ఆశీర్వాదములను పొందలేము.

23. బుద్ధిమంతునకు, మూర్ఖునకు, పాపికి, పుణ్యాత్మునకు కూడ ఒకడే దేవుడు.

24. మనుష్యుడు ప్రయత్నము చేసి ఫలితమును దేవునిపై వదలిపెట్టవలెను.

25. దేవుడు కాశీలో లేడు. మక్కాలో లేడు. అతడు ఇంటింటా వ్యాపించియున్నాడు. ప్రతి హృదయమునందును ఉన్నాడు.

26. దేవునిచే నిర్ణయింపబడిన నియమములను పాలించుటయే జపము.

27. దేవుడు రక్షించుటకు ఇష్టపడనిచో ధనము మనలను రక్షించదు. తల్లిదండ్రులు రక్షించరు. పెద్ద డాక్టర్లు కూడా రక్షించలేరు.

28. శరీరము అశాశ్వతము, కాని ఆత్మ శాశ్వతము.

29. మతము లన్నిటికి గమ్యము ఒకటే కాని చేరు మార్గములు మాత్రము వేరువేరుగా నుండును. మనుష్యులెందరు కలరో అన్ని మతములు కలవు.

30. మతమును మార్చుకొనుటకంటె మరణమే మేలని నా అభిప్రాయము.

33. తెలిసికొన్న వానికి జననము, మరణము రెండును సమానములే.

* * *

## ఏసుక్రీస్తు చెప్పెను -

1. పవిత్రహృదయులు ధన్యులు. ఏలయన వారికి భగవత్సాక్షాత్కారము కలిగి తీరును.

2. నీవు హృదయపూర్వకముగా దేవుని ప్రేమింపుము.



3. నీవు నిన్నెట్లు ప్రేమించుకొందునో, నీ పొరుగు వానిని కూడ అట్లే ప్రేమించవలసినది.

4. ధనవంతునకు (భోగశీలునకు) భగవద్రాజ్యమున ప్రవేశమొందుటకంటె ఒంటెకు సూదిరంధ్రమున ప్రవేశించుట మిగుల సుకరము.

5. నీవు దానమిచ్చునపుడు నీ కుడిచేయి చేసిన దానిని ఎడమ చేతికి తెలియనీయకుము. నీవు చేయు దానము అంతరంగమున నుండవలెను.

6. మానవుడు జగత్తునంతటిని సంపాదించినప్పటికిని తన ఆత్మను కోల్పోవునేని ఏమి లాభము!

7. మొదట నీకంటిలోని పొరలు తొలగించుకొనుము. తరువాత నీ సోదరుని కంటిలోని నలుసును తీసివేయుటకు ప్రయత్నించవచ్చును.

8. మొట్టమొదట భగవంతుని ఆశ్రయింపుము. ఆపిదప అన్నియు నీకడ వచ్చి చేరును.

9. భయపడకుడు. దేవునియందు పూర్తి నమ్మక ముంచుకొనుడు.

10. ఓ తండ్రీ! నన్ను బాధించువారిని మన్నింపుము వెలయన వారు తామేమి చేయుచున్నదియు తామే యెఱుంగరు.

(Father! forgive them, for they know not what they do!)

11. మిమ్ము ద్వేషించువారికి మేలుచేయుడు! శపించు వారిని దీవించుడు! నిందించువారి క్షేమముకొఱకు దేవుని ప్రార్థించుడు. శత్రువులను ప్రేమించుడు!

12. మిమ్ములను ఇతరులు ఏప్రకారము చూడవలెనని మీరభిలషించుదురో, ఆప్రకారము మీరితరులను చూడుడు.

13. ప్రపంచవస్తువులన్నింటికంటెను దేవుని ఎక్కువ ప్రేమతో జూచువాడే ఆతనిని పొందుటకు అర్హుడు.

14 భగవంతునియందుపరిపూర్ణమైనభక్తివిశ్వాసములు కల మానవునకు అసాధ్యమగు కార్యమొకటియు నుండదు.

15. భూలోకమంతయు గెలిచి రాజ్యాభిషిక్తుడైనను తన ఆత్మ సంరక్షణ (శీలసంపాదన) జేసికొనని మానవుని జీవితము నిష్ప్రయోజనమే యగును.



16. తనయందు దోషముంచుకొనియితరుల దోషముల నెంచుట తన కంటియందు దూలముంచుకొని యితరుల కంటి లోని నలుసును తీసికొనుడని వారికి చెప్పినట్లుండును ఇతరుల దోషములను ఎంచుటకు ముందు తనయందే దోషమును లేకుండ చేసికొనవలెను.

## స్వామి రామతీర్థచెప్పెను-

1. బ్రహ్మానందం నీలోవుంటే భిక్షగాడిలాగ, దరిద్రుడు లాగ భిక్షమెత్తుకుంటూ దైన్యముపడడము దేనికి? నీ సత్యాత్మను గ్రహించు. నీవు దివ్యుడవని తెలుసుకో, ఆనంద సముద్రములో ఓలలాడు!

2. ఈ అనంత దేహాల్లో అంతర్గతమై భాసించే ఆత్మ సూర్యులకు సూర్యుడు, వెలుగులో వెలుగు, సర్వకాలము ప్రకాశించే జ్యోతి, సర్వావస్థలలో శాశ్వతమై, నిత్యమై ప్రకాశించే ఆత్మభానుడు. అదే మీరు! అదే మీరు!!

3. ఆత్మే సర్వమని తెలుసుకోండి. స్వార్థాహంకృతికి అతీతులు కాండి. అపుడే పరిపూర్ణమైన ఆనందం. అపుడేమీరు సర్వ జగదైక్యం పొందుతారు.

4. 'ఈ శరీరానికన్నా, ఈ మనస్సుకన్నా నేను వేరే' నను సత్యాన్ని నీవెపుడు గ్రహిస్తావో అపుడు అన్ని ఆందోళనలు భయములు వికావికలవుతవి. దుఃఖము నశిస్తుంది.

5. ప్రపంచ పరిస్థితుల వల్ల, కర్మలవల్ల, వ్యాపారముల వల్ల, ద్వంద్వాలవల్ల చలించిన నీవు ఏకాంతంగా ఆత్మధ్యానం చేసుకో, అపుడు శాంతి ఆనందము కలుగుతవి.

6. ఒక్కనిముషము వాంఛాదూరుడువు కమ్ము. రాగ ద్వేషసంగాది విహీనుడవు కమ్ము. ఓం, ఓం, అని గానము చేయి. అపుడు నీ వ్యక్తిత్వం సర్వము తేజోమూర్తి అవుతుంది. పరిపూర్ణ ప్రశాంతి, స్వస్థత కలుగుతవి.

7, ఓ జీవుడా! నీవు వాస్తవముగ సచ్చిదానందపర బ్రహ్మవు. నీ నిజస్వరూపమును తెలిసికొనుము. దానినే ధ్యానించుము. ఆత్మానుభూతిని బడసినచో సమస్త శోకభయ కష్టములు పలాయనము చిత్తగించును.

8. ధార్మిక జీవితమును, త్యాగసాధనను మొట్టమొదట నీ గృహమునందే ప్రారంభించుము. త్యాగము, వైరాగ్య భావము లేనిచో శాంతి ఒకింతైనను లభించ నేరదని ముమ్మాటికి నమ్ముము.



9. సముద్రమునుండి ఒక నీటిబొట్టును విడదీసినచో అది మురిగి, చెడి, నశించిపోవుచున్నది. అట్లే 'నేను దేశకాలాదులచే పరిమితమైన దేహాది ఖండపదార్థమును' అని తలంచువాడు అశాంతిని, దుఃఖమును పొందును.

10. ఎక్కడ నీ స్వస్వరూపమైన ఆత్మతప్ప రెండవది కనబడదో, వినబడదో, తెలియబడదో అదియే పరిపూర్ణస్థితి. యత్న పూర్వకముగ అద్దానిని సాధింపుము.

## బుద్ధదేవుడు చెప్పెను—

1. వేళ్ళు నరుకక పై చెట్టునుమాత్రము నరికి వేసినచో అది మరల చిగిర్చి వృద్ధినొందును. లోపల దాగియున్న తృష్ణను, ఆశను సమూలముగ తొలగించనిచో దుఃఖము మాటిమాటికి ఉద్భవించగలదు.

2. ఎవరికి వారే ప్రయత్నం చేసికొనవలెను. పెద్దలు మార్గమును మాత్రము చూపుదురు. వారుపదేశించు మార్గమును అనుసరించి శ్రవణ మనన నిధిధ్యానములను గావించి క్రమముగ మారుని (మాయయొక్క) బంధనములనుండి విముక్తిని బడయువలయును.

3. పూర్తిగా దూషింపబడువాడు ఇంతవరకు జన్మించ లేదు, ఇప్పుడు జన్మించియుండలేదు, ఇక మీదట జన్మింప బోడు. కావున దూషణ భూషణములకు జంకక ముందునకు సాగిపొమ్ము.

4. ఆరోగ్యమే ఉత్తమ లాభము. సంతుష్టియే మహా సంపద; నిర్వాణమే పరమానందము.

5. సత్యముపై నిండు విశ్వాసముకలిగి, ధర్మము నాశ్ర యించుకొని యుండువారు ఎచటికి వెళ్ళినను ప్రతి చోట గౌరవింపబడగలరు.

6. ధర్మప్రవృత్తిగలవానిని దూషించువాడు ఆకసము వంక జూచి ఆకసముపై ఉమ్మివేయువానివంటివాడు. ఆయుమ్మి ఆకసమునకు మాలిన్యము నొసగుటకు బదులు క్రిందకువచ్చి ఉమ్మివేయు నతనినే మలినపఱచును.

... ♦ ...

## విదురుడు చెప్పెను-

1. క్షమకు మించిన హితకారియైన గుణము లేదు.

2. నిరంతరోత్సాహము ఎల్లసంపదలకును మూలము. దానివలన శుభము, లాభము కలుగును. ఉత్సాహవంతుడు అనంత సుఖము ననుభవించును.



3. లోకహితాత్మకములగు కార్యముల కొఱకై మను జుడు తన జీవితమును వినియోగించవలెను.

4. సమస్తప్రాణికోట్లయెడల దయ, ప్రేమ కలిగి యుండుట, ఎవరియెడలను అసూయ లేకుండుట, ఓర్పు, ధైర్యము కలిగియుండుట, అను ఈ గుణములు ఆయుర్వర్ధకము లని పెద్దలు నుడువుదురు.

5. ఇంద్రియములను జయించువారు మృత్యువునుగూడ జయించుదురు. ఇంద్రియములకు లోబడువారు దేవతలైనను వినాశమునే పొందుదురు.

6. గర్వించినవారితో, మూర్ఖులతో, కోపిష్ఠులతో, ధర్మవర్జితులతో బుద్ధిమంతుడెన్నడును చెలిమి చేయరాదు.

7. శ్రద్ధలేనివానికిచేయు హితబోధ వ్యర్థము. ఇంద్రియ నిగ్రహము లేనివాని చదువును వ్యర్థమే యగును.

8. పొరపాటున ఏదైన పాపకార్యము చేసినచో, వానిని గూర్చి బాగుగ విమర్శించుకొని మరల ఆ తప్పిదమును జీవిత మున ఎన్నడును చేయక యుండవలెను. అట్లుకాక, చేసిన పాపమునే మరల చేయుచుండువాడు తప్పక వినాశము నొందును.

# మహర్షి మలయాళస్వాములవారు చెప్పిరి

1, భగవంతుడొసంగిన జీవిత కాలమును ఒక్కక్షణమైనను వ్యర్థపఱచక జాగ్రతగలిగి (దైవకార్యములందు) ఉపయోగపఱచుచుండిన మాత్రమే ఈ జన్మలోనే తరించి ఆత్మశాంతిని, దైవప్రాప్తిని మనుజుడు పొందగల్గును.

2. సర్వప్రాణికోట్ల హృదయములో వెలుగుచుండు ఆత్మను, (దైవమును) తన ఆత్మను ఒక్కటిగా కనుగొనుటయే సనాతన ధర్మమగును.

3. దృశ్యవిషయసుఖము వైపునకు పరుగిడు మనస్సు దృక్కగు ఆత్మయందెన్నటికిని లయింపజాలదు, సుఖింపజాలదు.

4. విరక్తి లేనివారియొక్క యోగాద్యనుష్ఠానములన్నియు చవిటిభూమిలో చేసిన కృషివలె వ్యర్థములగును.

5. భగవంతుని మీద భక్తిగలగినవారు చాలమంది యుండవచ్చునుగాని భగవంతుని దయను సంపాదించినవారు అరుదుగా నుందురు. భగవత్ప్రోక్తములగు సద్గుణముల నాచరణయందుంచుకొనువారే అట్టిదయకు పాత్రులగుదురు.

6. మానవసేవచేయుట మనుజునకు శ్రేష్ఠధర్మము. అయితే మానవసేవచేయుటకు ముందుగా మానవసేవ [స్వచిత్తనైర్మల్యసాధన] చేయవలయును. అట్లైనమాత్రమే సేవ చక్కగ చేయగల్గును.



# శివానంద సరస్వతీ స్వాములవారు చెప్పిరి-

1. భగవంతుడు దయామయుడు. అతనిలో నీవు లీనమైపోవలెనన్న నీవుకూడ అట్టి దయను సంపాదించవలెను.

2. గురుసేవ గొప్ప పవిత్రతను చేకూర్చును. గురుకటాక్షము ఆత్మసిద్ధి కవసరము. ఈశ్వరునిపై నీకెంత భక్తియుండునో అంత భక్తి గురువుపై గూడ కలిగియుండుము.

3. మానవజీవితము ఒక అమూల్యమైన ఆస్తి దైవసాక్షాత్కారమును సాధించుటకే దానిని వినియోగించుము.

4. వేకువజాముననే లేచి ధ్యానముచేయుము. మరియు క్రమబద్ధమైన (ధర్మబద్ధమైన) జీవితమును గడుపుము.

5. నిరాశ పొందకుము, అధైర్యమును విడిచిపెట్టుము. జీవిత సంగ్రామములో ధైర్యముగా నిలచి పోరాడుము. వివేకము. సమబుద్ధియను ఆయుధములను ధరించి యుద్ధమొనర్చుము.

6. నిష్కామ కర్మములకు, ఆధ్యాత్మిక సాధనలకు నీ జీవితమును అంకిత మొనర్చుము. నీ జీవితమును చూచిన వారియందు గొప్ప పరమార్థభావములు పుట్టుకొని రావలెను.

7. ఒక మంచిపని చేయవలెననుకొనినచో దానిని మరుసటి రోజునకు వాయిదా వేయకుము. దానిని ఆనాడే తత్క్షణము చేసివేయుము. ఏలయనిన, రేపటివరకు నీవు బ్రతికి యుందువను పూచీ యెక్కడున్నది.

## విద్యాప్రకాశానందగిరి స్వాములవారు చెప్పిరి-

1. అంగడిలో ఏదైన వస్తువును కొనదలంచినచో ముందుగా దాని మూల్యమును చెల్లించవలెను. మూల్యమును అభిలషించువాడు ముందుగా విషయసుఖ త్యాగమను మూల్యమును చెల్లింపవలెను. అల్పసుఖమును త్యజించనిచో అధిక సుఖము లభించదు.

2. ఒకే కుర్చీలో ఇరువురు కూర్చునజాలరు. ముందుగా కూర్చొనియున్నవాడు లేచిననే మఱియొకడు కూర్చొనుటకు అవకాశముండును. అట్లే మనుజుని యంతఃకరణమును బహుజన్మార్జిత కామక్రోధాద్యసురసంపద కాపురముచేయుచున్నది. దానిని ఆ చోటినుండి లేపిననే దైవసంపద ప్రవేశించుటకు



వీలుండును. కావున ప్రయత్నపూర్వకముగ దానిని వెడలగొట్టవలెను.

3. నీటిని యెక్కడ వదిలినను క్రిందకు పోవును. నీటిది అధోదృష్టి. నిప్పు యెక్కడ వెలిగించినను పైకిపోవును. నిప్పది ఊర్ధ్వదృష్టి. అగ్నివలె ఊర్ధ్వదృష్టియే కలిగియుండుము గాని జలమువలె అధోదృష్టి గలిగియుండకుము.

4. సాధకుడు ప్రారంభమున చిత్తమును ప్రార్థనా, నామస్మరణాదులచే పరమార్థరంగమున ఒకింతపైని లేపి; ఆ పిదప తత్త్వవిచారణచే ఊర్ధ్వముగ గొనిపోవలెను.

5. మనస్సు రాగాది కషాయయుతమై మలినముగానున్నచో దైవమునందుగాని, దైవవాక్కునందుగాని అభిరుచి గలుగదు. కావున విషయభోగములందు విరక్తి కలిగియుండవలెను.

6. బ్రహ్మజ్ఞాన సాధమునకు వైరాగ్యము పునాదివంటిది. పునాది గట్టిగ లేనిచో యెంత పెద్ద భవనమయినను అచిరకాలములో కూలిపోవునట్లు విషయభోగములందు విరక్తి సంపూర్ణముగ లేనిచో తత్త్వజ్ఞానము నిలువదు. కావున సాధకుడు సంపూర్ణ విషయ విరక్తి కలిగియుండవలెను.

7. దైవము

—— అను భిన్నము (fraction) లో క్రింది సంఖ్య
మాయ

యగు మాయ అధికమగుకొలది పై సంఖ్యయగు దైవత్వము తగ్గుచుండును మాయాగుణములు, ఆశా పిశాచము, కామ క్రోధాదులు, జీవునియందు యెంతెంత అధికమగుచుండునో ఆతనియందున్న దైవత్వము, అంతంత సన్నగిలిపోవుచుండును. అవి యెంతెంత తగ్గుచుండునో దైవత్వము ఆతనియందంత ప్రబలుచుండును. ఏనాడు మాయాగుణములు సంపూర్ణముగ తొలగిపోవునో, అప్పుడు కైవల్యము మాత్రము శేషించును.

8. బిడ్డ ఊయలయందు పరుండి ఏడ్చినచో తల్లి అన్ని పనులు వదలుకొని అచటికి పరుగెత్తుకొనివచ్చి అతని యోగ క్షేమములు విచారించునట్లు, భక్తుని మొరను భగవంతుడు ఆలకించుచునే యుండును. కావున దృష్టిని ప్రాపంచిక సుఖములనుండి మరల్చి దైవమునందు నిలిపి ఆ దైవము కొరకై పరితపించుడు.

9. దేవుడున్నాడా? ఉన్నచో మాకు కనిపించుటలేదే? అని యనకుడు. కనుపించని వస్తువే లేదనుట సిద్ధాంతమైనచో వాయువు కన్నులకు కనుపించునా? ఆకాశము కనిపించునా? తన కన్ను తనకు కనిపించునా? పగలు నక్షత్రములు కనుపించునా? లేదు. అంతమాత్రముచేత అవేవియు లేవన వచ్చునా? కాదు. పాలలోని వెన్న స్థూలనేత్రమునకు కాన



రాదు. కాని వివేకముతో తెలిసికొనవచ్చును. ప్రయత్నముతో ప్రత్యక్షముగ చూడవచ్చును. సాధనచేసినచో ప్రత్యక్షముగ భగవదనుభూతిని పొందవచ్చును.

10. ఈ ప్రపంచమునగల ప్రతివస్తువున్ను పరిణామశీలమైనది. ఈ నాడు రమణీయముగనున్న పుష్పమాల రేపటికి వాడిపోవుచున్నది. ఆ మరునాటికి కుళ్ళిపోవుచున్నది. నేడెంతయో రమణీయముగనున్న సౌధములు, నగరములు, కొంతకాలమునకు శిథిలములై కేవల స్మృతి మాత్రముతో శేషించుచున్నవి. ఇప్పుడిచటనున్న అణువు రేపు సూర్యుని లోనికి పోవచ్చును. సూర్యునిలోని అణువు రేపు యిచ్చటికి రావచ్చును. ప్రతి ఏడు సంవత్సరములకు యీ శరీరములోని అణువులన్నియు పోయి క్రొత్త అణువులు చేరునని విజ్ఞాన శాస్త్ర సిద్ధాంతము. ఈ ప్రకారముగ దృశ్యమంతయు పరిణామశీలమై యున్నవి. కాని యివన్నియు మారుచున్నను నశించుచున్నను ఏ పరిణామం లేనిదై, అవినాశియై, వీని కన్నింటికిని ఆధారమైనట్టి వస్తువొకటి కలదు. అదియే దైవము. అట్టి దైవమును ప్రతివారును తమలో దర్శించవలెను.

11. మానవజన్మము సార్థకము కావలెననిన ప్రజ్ఞాన రూప బ్రహ్మమును అనుభూతము చేసికొనవలెను.

12. ప్రతిదినము ఉదయము 4 గం॥ లకు నిద్ర లేవవలెను. అది బ్రహ్మ ముహూర్తము. భగవద్ధ్యానమునకు అత్యంత అనుకూలమైన సమయము.

13. రాత్రి పరుండబోవునపుడును, ఉదయము నిద్ర లేచునపుడును నీవు చేసిన తప్పులనుగూర్చి దీర్ఘాలోచనచేసి పశ్చాత్తాపపడి, ఇకమీద అవి చేయకుండులాగున దృఢ నిశ్చయము చేసికొనవలెను. అట్టి చిత్తస్థైర్యమును ఒసంగు లాగున భగవంతుని వినమ్రుడై ప్రార్థించవలెను.

14. నియమము తప్పక ప్రతిదినము కొంతసేపు భగవద్ధ్యానము చేయవలెను. దైవచింతన లేకుండ భోజనము చేయరాదను దృఢవ్రతమును కలిగియుండవలెను.

15. ప్రతిరోజు శ్రీభగవద్గీతయందలి ఒక్క అధ్యాయమును పారాయణము చేసి, దాని తాత్పర్యమును మననము చేయవలెను. మఱియు ఒక జపమాలగైకొని 108 పర్యాయములు గాని అంతకెక్కువగాని ఏదైన దివ్యమంత్రమును జపించవలెను.

16. వారములో ఒక్కరోజుగాని, లేక రోజులో కొన్నిగంటలు గాని మౌనము శీలించవలెను.

# విజ్ఞానతరంగములు

1. ఒకరు : స్వామీ ! అంటరానితనం ఘోరంకాదా ?

శ్రీ రమణ మహర్షి : అవును, ఘోరమే. ఈ దేహామే అంటరానిది. దీనిని ప్రతివారు నేను, నేను అనుచు మోసుకు తిరుగుతున్నా ఈ అంటరానితనాన్ని గురించి ఎవరికీ పట్టలేదు.

2) A weak mind is like a microscope which magnifies trifling things, but cannot receive great ones.

దుర్బల మనస్సు భూతద్దమువంటిది. భూతద్దము చిన్న చిన్న వస్తువుల పెద్దవిగ జూపునేకాని పెద్ద వస్తువులను గ్రహింపజాలదు. అట్లే దుర్బలచిత్తమున్ను. (దుర్బలచిత్తము ఇతరుల స్వల్పదోషమును లెక్క-చేయక, గంభీర భారములకు స్థానమొసంగక యుండును )

3. గృహ పరిచారకులకు బహిరంగ వస్తువులే తెలియునుగాని పెట్టెలోని రహస్య వస్తువులు తెలియవు. యజమానికి బాహ్యావస్తువులు, రహస్య వస్తువులు కూడా తెలియును. జ్ఞానికి బాహ్యావస్తువులతో పాటు అంతర వస్తువు అనగా పరమాత్మ కూడా తెలియును.

## క్షణకాలములో ముక్తి

యది సర్వం పరిత్యజ్య తిష్ఠస్యుత్క్రాన్త వాసనః
అమునైవ నిమేషేణ తన్ముక్తోఽసి సంశయః.



సమస్తసంకల్పములను పరిత్యజించి వాసనారహితుడవై యున్నచో యీ నిమిషమందే నీవు ముక్తుడవు కాగలవు. ఇందేలాంటి సంశయమున్ను లేదు. శ్రీ వసిష్ఠ మహర్షి శ్రీరామచంద్రునకు బోధించిన దివ్యవాక్యములివి. తదనుసారము జనులు వాసనారాహిత్యమునకై యత్నించి పరమానందమును బడయుదురు గాక !

...♦...

## బుద్ధదేవుని 4 షరతులు

న భవేన్మరణాయ జీవితం మే
విహరేత్ స్వాస్థ్యమిదం చ మే న రోగః
న చ యౌవన మాక్షిపేజ్జరా మే
న చ సంపత్తిమిమాం హరేద్విపత్తిః.

తండ్రియగు శుద్ధోదనుడు అరణ్యమున ధ్యాననిష్ఠ నలుపుకొనుచున్న తన కుమారుడైన బుద్ధుని స్వీయనగరమునకు తిరిగి రావలసినదిగా కోరుచు దూతను పంపగా బుద్ధుడు ఆ ప్రకారము తాను తిరిగి వచ్చుటకు నాలుగు షరతులను కోరెను. దూతద్వారా అతడు తన తండ్రికి ఈ ప్రకారముగ ప్రత్యుత్తరమును పంపెను. "నాన్నగారూ ! రాజ్యమునకు తిరిగి వచ్చుటకు నాకెట్టి అభ్యంతరమున్ను లేదు. అయితే నాలుగు

షరతులను ముందుగా మీరు పాలించవలెను. అట్లు పాలించి నచో ఇప్పుడే బయలుదేరి వచ్చెదను" ఆ షరతు లేవియనగా—

1. నా జీవితము యెప్పుడును అంతము కాగూడదు. అనగా నేనెపుడును మరణించగూడదు. ఆ ప్రకారము మీరు చేయగలరా ?

2. నాకు యెల్లపుడు పూర్ణారోగ్యము కలిగియుండవలెను. రోగము ఏ కోశమందును కలుగకూడదు. అట్లు మీరు చేయగలరా ?

3. నాకు సర్వకాలమందును యౌవనమే ఉండవలెను. వార్థక్యము నాకెపుడును దాపురించరాదు; ఆ విధముగ మీరు చేయగలరా ?

4. నాకు యెల్లప్పుడు సంపదలే కలుగుచుండవలెను. ఆపత్తులు నా దరిదాపునకు కూడ రాగూడదు. ఆ ప్రకారముగ మీరు ఒనర్పగలరా ?

తండ్రియగు శుద్ధోదనుడు దూతద్వారా తనయుని ఆ అసాధ్యపు షరతులను విని "బాబో! ఈ షరతులను నేను పాలించలేను" అని చెప్పివైచెను. అంతటితో బుద్ధుని రాజ్య తిరోగమన ప్రసక్తి సమసిపోయెను.



# శుక రంభా సంవాదము

రంభ:— శుకులవారూ! యౌవనకాలమున విషయభోగముల ననుభవించక కాలము గడుపువాని జీవితము నిరర్థకము. మీ యౌవనమును వృథా చేయకుడు. నాయొక్క శరీర సౌందర్యమును వీక్షింపుడు.

శుకుడు:— బహుచక్కగ వీక్షించినాను మల మూత్ర భూయిష్టమైన యీ తోలుబొమ్మనుచూచి పామరులు భ్రమించెదరే కాని విజ్ఞులు కాదు.

రంభ:— మనుష్యుల శరీరము దుర్గంధయుతమై యుండునేకాని మాబోటి దేవతల శరీరము కాదు. నేను దేవతా స్త్రీని, నా శరీరము సుగంధమయమై ఘుమఘుమ లాడుచున్నది చూడుడు. (అని చెప్పి తన పొట్ట చీల్చి చూపెను. రంభయొక్క శరీరమంతయు పరిమళ ద్రవ్యములచే మిక్కుటముగ శోభించుచుండెను. శుకుడు దానిని గాంచి యిట్లు పలికెను.)

శుకుడు:— అమ్మా! దుర్గంధ శరీరమున జన్మించినపుడే ఏదియో కొంత వైరాగ్యము నాకు కలిగినది. ఇక సుగంధపరిపూరితమగు నీ కడుపున పుట్టినచో నాకు యెంతటి వైరాగ్యము కలుగునో!

(శుకును రంభను మాతృభావనతో పరికించెను. రంభ నిరుత్తరరాలై శుకునియొద్ద తన ఆటలు సాగలేదని గ్రహించి తత్క్షణము వెడలిపోయెను.)

* * *

## మంగళ హారతి

ఓం మంగళం ఓంకార మంగళం

ఓం నమశ్శివాయ మంగళమ్

న మంగళం నకార మంగళం
నాదబిందు కళాతీత దేవమంగళమ్

మ మంగళం మకార మంగళం
మహాదేవ దయాసింధు ఈశ మంగళమ్

శి మంగళం శికార మంగళమ్
సిద్ధ బుద్ధ ముక్త రూప ఆత్మ మంగళమ్

వా మంగళం వకార మంగళం
వాదభేదరహిత పరబ్రహ్మ మంగళమ్

య మంగళం యకార మంగళం
యథాతత్త్వ పరిజ్ఞాన వేద్య మంగళమ్.



## అణ్వస్త్రాన్ని మించిన ఆత్మశక్తి

పండిట్ జవహర్‌లాల్ నెహ్రూగారు ఒకనాడు ఆచార్య వినోబాభావేగారిని సందర్శించి వారిని గురించి తన మిత్రునితో యీ క్రింది అభిప్రాయములను వెలిబుచ్చిరి.

"నేటి ఉదయం నేను ఆయనవద్ద సెలవు తీసికొనడానికి వెళ్ళాను. మానవుని ఆత్మశక్తి యెంత శక్తివంతమైనదో నాకపుడు తెలియవచ్చింది. ఆయనను చూడగానే యాటం బాంబులకన్నా శక్తివంతమైన ఆత్మబలంగల గాంధి మహాత్ముడు నాకు జ్ఞాపకం వచ్చారు.

పాదయాత్ర జరుపుచున్న ఆచార్యవినోబా భావేను నేను దర్శించాను. మన చర్మచక్షువులకు అగోచరంగా మహత్తరమైన మార్పును దేశంలో తీసుకువచ్చే ఆత్మశక్తి ఆయనలోనాకు దృగ్గోచరమైంది. ఈ ఆత్మశక్తి ఉత్తమత్వానికి చిహ్నమని వర్ణించి చెప్పగలను. ఇది బాహ్యమైన నాగరికతకంటె గొప్పదని నా మనస్సుకు గోచరమౌతున్నది."

## PLEASE NOTE

1. That you are in reality the immortal Atman not the ephemeral mundane form.
2. That all sensual pleasures are nothing when compared with the bliss of meditation.
3. That all names and forms in the world are unreal like the water in a mirage or the blueness in the sky.
4. That an impure intellect can never understand nor realise the dynamic power of God.
5. That one minute spent without the remembrance of God is a terrible loss (a loss worth of crores of rupees) to the human being.
6. That the God of Death is awaiting to snatch away the mortal frame as such one should hurry up in his acquirement of spiritual powers.

## సోదరా!

1. నీవు వాస్తవముగ శాశ్వతమగు ఆత్మవే కాని నశ్వరమగు ప్రాపంచిక దేహము కానియు.



2. భగవద్ధ్యానమందలి దివ్యమగు ఆనందముతో పోల్చి చూచిన విషయానందములన్నియు అల్పములనియు.

3. ప్రపంచమందలి నామరూపములన్నియు ఎండమావులవలెను, ఆకాశమందలి నీలత్వమువలెను మిథ్యాభూతములే యనియు,

4. అపవిత్రమగు మనస్సు భగవంతునియొక్క అద్భుతశక్తిని ఎఱుంగ జాలదనియు, అనుభవ మొనర్చుకొన జాలదనియు.

5. దైవ విస్మృతియందు ఒక్కక్షణకాలమైన గడచినచో కోట్లకొలది ద్రవ్యము మనుజునకు నష్టమైనట్లేయనియు,

6. మృత్యుదేవత జీవుని భౌతిక దేహమును కబళించి వేయుటకై పొంచియున్నది కావున అధ్యాత్మ సాధనలను త్వరతర్వగా ఆచరించి బ్రహ్మానుభూతిని శీఘ్రముగ బడయవలయుననియు – జ్ఞాపకముంచుకొనుము!!

---

## ఆఱువేగములు

వాచో వేగం మనసః క్రోధవేగం
జిహ్వావేగ ముదరోపస్థవేగమ్
ఏతాన్ వేగాన్ యోవిషహేత ధీర
స్సర్వామపీమాం పృథివీం స శాస్యాత్

1. వాక్కు యొక్క వేగము 2. మనస్సుయొక్క వేగము 3. క్రోధముయొక్క వేగము 4. నాలుకయొక్క వేగము 5. ఉదరము (పొట్ట) యొక్క వేగము 6. జననేంద్రియముయొక్క వేగము అను ఈ ఆఱు వేగములను అరికట్టగలవాడు సమస్త ప్రపంచము శాసింపగలిగియుండును.

అనగా 1. వాక్సంయమము గలిగియుండుట, వదరుబోతు తనము, చెడువాగుడు లేకుండుట, మితభాషణము, సౌమ్యభాషణము గలిగియుండుట, వ్యర్థప్రలాపములు లేక అవసరమైనపుడు మాత్రము పలుకుచుండుట, పరులకు ఉద్వేగము కలుగకుండులాగున హితముగ మాట్లాడుట-ఇదియే వాక్కుయొక్క వేగమును అరికట్టుట యగును.

2. మనస్సునందు ఏ విధమైన చెడుతలంపులు లేక, దృశ్యవిషయములపై అద్దానిని పరుగిడనీయక ఆత్మయందు స్థాపించుట మనోవేగమును అరికట్టుట యగును.

3. జిహ్వాచాపల్యము లేక, రుచులు కోరక-దొరకిన దానితో సంతృప్తిపడుట నాలుకయొక్క వేగమును అరికట్టుట యగును.

4. ఎక్కువ తినవలెనను అపేక్షలేక, ఆకలి తీర్చుకొనుటకు మాత్రము ఒకింత ఆహారమును సేవించుచు నుండుట ఉదరవేగమును అరికట్టటయగును.



5. వివేకముచే కామవికారములను నిగ్రహింపగల్గువాడు మహత్తర ఆధ్యాత్మిక శక్తిసమన్వితుడై, మానవ శిరోమణియై విలసిల్లగలడు.

---

# శవాకారము-శివాకారము

శవాకారం యావద్భజతి మనుజస్తావదశుచిః
పరేభ్యః స్యాత్ క్లేశో జననమరణవ్యాధి నిలయః
యదాత్మానం శుద్ధం కలయతి శివాకారమచలం
తదా తేభ్యోముక్తో భవతి హి తదాహ శ్రుతిరపి.

ఈ శరీరమందు శవము, శివము రెండును కలవు. దేహము, ఇంద్రియములు, మనస్సు బుద్ధి అహంకారము-ఇత్యాది దృశ్యరూప ఉపాధి జడమైనది కాబట్టి శవాకారమని చెప్పబడినది. వీన్నియన్నిటిని ప్రకాశింపజేయుచు సాక్షిరూపమున వెలుగుచున్నట్టి అంతర్జ్యోతిరూప ఆత్మ శివాకారమనబడును. మనుజుడెంతవరకు దేహాభిమానము కలిగి శవాకారమగు జడమైన ఉపాధితో తాదాత్మ్యము నొందుచు అదియే తానని భావించుచుండునో అంతవఱకు జననమరణ రూపక్లేశముల ననుభవించుచుండును. అంతవఱకును అపవిత్రుడై మైలగును. ఎపుడు తాను దేహముకంటె విలక్షణమైనట్టి శివా

కారమగు ఆత్మయని భావించునో అపుడే బంధరాహిత్యమును, కైవల్యమును, దుఃఖశాంతిని బొందును, శ్రుతులీసత్యమునే ఉద్ఘోషించుచున్నవి. కావున జనులు దేహభ్రాంతిని త్యజించి నిజస్వరూపమగు ఆత్మను తెలిసికొనినవారై బంధ విముక్తులగుదురు గాక!

...♦...

## పంచసూనములు—వానిప్రాయశ్చిత్తములు

1. ధాన్యమును ఉత్పత్తి చేయునపుడు: సంభవించు ప్రాణిహింస,

—దీనికి ప్రాయశ్చిత్తము బ్రహ్మయజ్ఞము అనగా వేదాధ్యయనాదులను చేయుట.

2. విసరునపుడు సంభవించు ప్రాణిహింస,

—దీనికి ప్రాయశ్చిత్తము పితృయజ్ఞము. అనగా పితృదేవతలను తర్పణాదులచే తృప్తిపఱచుట.

3. కట్టెలను నరకునపుడు, వాటిచే వంట వండునపుడు సంభవించు ప్రాణిహింస,

—దీనికి ప్రాయశ్చిత్తము దేవయజ్ఞము. అనగా హోమము మున్నగునవి చేయుట.



4. జలము తెచ్చునపుడు, కాచునపుడు సంభవించు ప్రాణిహింస.

—దీనికి ప్రాయశ్చిత్తము భూతయజ్ఞము—ప్రాణులకు అన్నాదుల నొసంగుట.

5. ఊడ్చునపుడు సంభవించు ప్రాణిహింస,

—దీనికి ప్రాయశ్చిత్తము మనుష్య యజ్ఞము. అనగా అతిథులను, బ్రహ్మనిష్ఠులను, దీనులను భోజనాదులచే తృప్తిపఱచుట.

## కలికల్మష నాశన మహామంత్రము

### కలిసంతరణోపనిషత్తు

కలిసంతరణోపనిషత్తునందు బ్రహ్మదేవుడు నారదునకు కలికాల దోషములను నిర్మూలించుటకు చక్కని మంత్రమును ఉపదేశించెను. ఆ మంత్రమునే కలికల్మషనాశన మహామంత్రం అని చెప్పుదురు. అది యేదియనిన —

ఓమ్ హరేరామ హరేరామ రామరామ హరేహరే
హరేకృష్ణ హరేకృష్ణ కృష్ణకృష్ణ హరేహరే

ఈ మహామంత్రము పదునాఱక్షరములతో గూడియున్నది. దీనినే షోడశాక్షరీ మహామంత్ర మనియు అందురు. ఇద్దానిని భక్తిపూర్వకముగ జపించువారికి పాపక్షయమై మహత్తర శ్రేయము కలుగగలదు. దీనిని మించిన ఉపాయము ఏ వేద మందును లేదు. ఈ రహస్యమునే యీ క్రింది ఉపనిషత్ శ్లోకము నిరూపించుచున్నది.

ఇతి షోడశకం నామ్నాం కలికల్మష నాశనమ్
నాతః పరతరోపాయః సర్వవేదేషు దృశ్యతే.

కాబట్టి ముముక్షువులు శ్రద్ధాపూర్వకముగ పైన తెలిపిన మహామంత్రమును జపించుచు, తదర్థమును మననము చేయుచు, సచ్చిదానందస్వరూపులగు శ్రీరామచంద్రునియెడల శ్రీకృష్ణ మూర్తి యెడల అనన్య భక్తి కలవారై భగవత్కృపకు పాత్రులై తరించుదురు గాక!



# గొప్ప అవకాశము

శ్లో॥ సృష్ట్వా పురాణి వివిధాన్యజ ఆత్మశక్త్యా
వృక్షాన్సరీసృప పశూన్ ఖగదంశమత్స్యాన్।
తైస్తైరతుష్టహృదయః పురుషం విధాయ
బ్రహ్మావలోకధిషణం ముదమాప దేవః.

తా॥ పూర్వము బ్రహ్మదేవుడు తన ఆత్మశక్తిచే మొట్టమొదట చెట్లను, నేలమీద ప్రాకునట్టి సరీసృపములను మృగములను, పక్షులను, దోమలు మున్నగు వానిని, చేపలను సృష్టించెను. కాని ఇన్నిటిని సృష్టించినప్పటికిని అతనికి సంతుష్టి కలుగలేదు! అపుడు తుట్టతుదకు మనుష్యుని సృష్టించి పరమానందమును పొందెను. బ్రహ్మసాక్షాత్కారమును బడయగల స్తోమత మనుష్యునకు కలదు. అట్టి అపూర్వశక్తి సామర్థ్యములు కల మానవుని సృష్టించినపుడు బ్రహ్మదేవునకు పరమసంతుష్టి, ఆనందము కలిగెను.

తరించుటకు మానవజన్మ గొప్ప అవకాశము. ఇతర జన్మలెన్నియో కలవు కాని ఆయా జన్మలందు ప్రాణులకు ఆత్మ యెవరో, ఈ జగత్తేమియో, తరించుటకు మార్గమేదియో తెలియదు. ఎంతయో పుణ్యముండినగాని యిట్టి శ్రేష్ఠతమగు మానవజన్మ లభించదు. బ్రహ్మసాక్షాత్కారమునకు వలసిన

సాధనసంపత్తి, విచారణా శక్తి, ఆలోచనా సామర్థ్యము మానవునకు కలదు. కనుకనే ఇట్టి ప్రాణులను సృష్టించినపుడు వారికి సంతుష్టి కలిగెను. కాబట్టి యిట్టి అపూర్వ సదవకాశము గల ఉత్కృష్ట మానవజన్మను వృథాగా గడిపివేయక, స్వస్వరూపాత్మ సాక్షాత్కారమునకై వినియోగించి జీవుడు జన్మసార్థకత నొందుగాక !

## లోకం తీరు

అద్యాష్టమీతి నవమీతి చతుర్దశీతి
జ్యోతిష్కవాచోపవసన్తి భక్త్యా
శ్రుతేస్త్వహో తత్త్వమసీతి వాక్యం
న విశ్వసన్త్యర్భుత మేత దేవ.

'ఈ రోజు అష్టమి, ఈ రోజు నవమి, ఈ రోజు చతుర్దశి' అని—ఈ ప్రకారముగ జ్యోతిష్కుడు చెప్పు వాక్యముపై శ్రద్ధయుంచి మనుజుడు భక్తితో ఉపవాసాదులను చేయుచున్నాడు, కాని శ్రుతిభగవతి తత్త్వమసి—'ఆ పరమాత్మయే నీవు అయియున్నావు' అని ముక్తకంఠముతో ఘోషించుచున్నను, జనులు ఆ వాక్యమును విశ్వసించుటలేదు. ఆహా ! ఎంత ఆశ్చర్యము !

(శ్రుతివాక్యమునందు పరిపూర్ణ విశ్వాసముంచి తాను వాస్తవముగ బ్రహ్మస్వరూపుడేయని నమ్మి పరిశుద్ధుడై మెలగవలెను.)



## చోరశిఖామణులు

యావద్భ్రియేత జఠరం తావత్స్వత్వం హి దేహినాం
అధికం యోఽభిమన్యేత సస్తేనో దండమర్హతి
(భాగవతము)

పొట్ట ఎంత పట్టునో, అంత పదార్థముపై మాత్రమే ఈ ప్రపంచములో జనులకు హక్కు కలదు. అంతకు మించి దృశ్యపదార్థములపై యెవడు మమత్వము, అభిమానము కలిగియుండునో అతడు దొంగయే యగును. అట్టివాడు శిక్షకు పాత్రుడగును.

శ్రుతిస్మృతిన్యాయశతైర్నిషిద్ధే
దృశ్యేఽత్ర యఃస్వాత్మమతిం కరోతి
ఉపైతి దుఃఖోపరి దుఃఖజాతం
నిషిద్ధకర్మా స మలిమ్లుచో యథా
(వివేకచూడామణి)

ఎవడు తన ఆత్మస్థితిని మఱచి వేదశాస్త్రాదులచే అసత్యములని నిషేధింపబడిన ఈ దేహాది దృశ్యపదార్థములందు 'నేను,నాది' అనుభావము కలిగియుండునో అతడు దొంగయే యగును. మఱియు దొంగతనము మొదలగు చెడ్డపనులు

చేయు దొంగవలె ఒకటి తరువాత మఱియొకటిగా అనేక దుఃఖములను అతడు అనుభవించగలడు.

ఇష్టాన్ భోగాన్హి వో దేవా దాస్యన్తే యజ్ఞభావితాః
తైర్దత్తానప్రదాయైభ్యో యో భుంక్తే స్తేన ఏవ సః
(భగవద్గీత)

మనుజుడు చేయు సత్కార్యములచే సంతోషించి దేవతలు వారికి ఇష్టములైన పదార్థముల నిచ్చుదురు. అట్లు వారిచే ఈయబడిన ఆ పదార్థములను తిరిగి ఆయా దేవతలకు సమర్పింపకయే ఎవడనుభవించునో అతడు దొంగయేయగును.

...♦...

# 18 పురాణములు

శ్రీ వ్యాసభగవానుడు ప్రజోపయోగము కొరకు 18 పురాణములను రచించిరి. వాని పేర్లు అన్నియు సులభముగా జ్ఞప్తియందుండుటకై ఈ క్రింది శ్లోకము ఉపకరించగలదు.

మద్వయం భద్వయం చైవ బ్రత్రయం వచతుష్టయమ్
అనాపలింగకూస్కాని పురాణాని పృథక్ పృథక్.



మకారములు ప్రారంభమగు పురాణములు 2–మత్స్యపురాణము

| | | | |
|---|---|---|---|
| | | మార్కండేయ | " |
| భకారముతో | " | 2–భాగవత | " |
| | " | భవిష్యోత్తర | " |
| బ్రకారముతో | " | 3–బ్రహ్మ | " |
| | " | బ్రహ్మాండ | " |
| | " | బ్రహ్మవైవర్త | " |
| వకారముతో | " | 4–వైష్ణవ | " |
| | " | వరాహ | " |
| | " | వాయు | " |
| | " | వామన | " |
| అకారముతో | " | అగ్ని | " |
| నాకారముతో | " | నారద | " |
| పకారముతో | " | పద్మ | " |
| లకారముతో | " | లింగ | " |
| గకారముతో | " | గరుడ | " |
| కకారముతో | " | కూర్మ | " |
| సకారముతో | " | స్కాంద | " |

మొత్తము 18 పురాణములు

# సర్వధర్మసారసంగ్రహము

శ్రూయతాం ధర్మసర్వసం శ్రుత్వాచైవావధార్యతామ్
ఆత్మనః ప్రతికూలాని పరేషాం న సమాచరేత్,

జనులారా! ధర్మము యొక్క సర్వస్వమును వినుడు! వినిన పిదప దానిని చక్కగ ఆచరించుడు. అది యేదనగా—తనకు ప్రతికూలమైన దానిని ఇతరులకు చేయరాదు. 'నన్ను ఎవరును హింసించరాదు, నాకెవరును అపకారము చేయరాదు'— అని ప్రతివారును తలంచుచుందురు. అట్లే ఇతరులను తాను యెప్పటికిని హింసించరాదు. యెవరికిని అపకారము చేయరాదు.

మఱియు తానేది తనకు కావలెనని అభిలషించుచుండునో దానిని ఇతరులకు ప్రసాదించవలెను, ఆకలి కలిగినపుడు తనకు అన్నము కావలెనని కోరుచుండును అట్లే ఆకలితో అలమటించుచున్న ఇతరులకు అన్నదానము చేయవలెను. చలితో బాధ పడుచున్నపుడు తనకు దుప్పటి కావలెనని కోరుచుండును. అట్లే చలితో నానావస్థలు పడుచుండు బీదవారికి వస్త్రదానము చేయవలెను.

ఇదియే సర్వధర్మసారము. దీనిని ఆచరణయందుంచినచో మానవుడు కడ తేరిపోవును. దైవకృపకు పాత్రుడు కాగల్గును.



# మృత్యుంజయ మహామంత్రము

(సాధకులు మృత్యుంజయమహామంత్రమును అర్థముతో కూడ తెలిసికొని జపించుచుండుట శ్రేయస్కరము. కావున ఆ మంత్రము, మంత్రార్థము ఇచట తెలుపబడుచున్నవి).

ఓమ్ త్ర్యంబకం యజమహే సుగన్ధిం పుష్టివర్ధనమ్
ఉర్వారుకమివ బన్ధనాన్మృత్యోర్ముక్షీయ మాऽమృతాత్.

తా॥ సుగంధయుక్తుడును, సమస్త జీవులను లెస్సగ పోషించువాడునునగు త్రినేత్రుడైన పరమశివుని మేమారాధించుచున్నాము. దోసతీగెనుండి దోంకాయను త్రుంచివేయునట్లు, మోక్షప్రాప్తి కొఱకై ఆ పరమాత్మ మమ్ములను మృత్యువు నుండి విడుదల చేయుగాక !

వ్యాఖ్య :- ఈ మహామంత్రము అతిపవిత్రమైనది. దీనిని భక్తిపూర్వకముగ జపించువారికి ఏ విధమైన ప్రమాదములు: ఆపత్తులు కలుగకుండుటయే కాక, భగవత్కటాక్షణముచే మరణరహితమగు కైవల్యపదవియు సంప్రాప్తించును. ఆరోగ్యము, ఐశ్వర్యము, శాంను మున్నగునవియు లభించును. కావున ముముక్షువులీ మహామంత్రమును శ్రద్ధాభక్తులతో జపించుట ఉత్తమము,

జీవితము క్లిష్టమై ప్రమాదభరితమై యున్నది. ఏ క్షణా మున ఆపత్తు కలుగునో యెవరును చెప్పలేరు. పాముకాటు, మోటారు ప్రమాదము, అగ్ని ప్రమాదము, బండి ప్రమాదము, జలప్రమాదము-ఇంకను ఇట్టివేయగు మహాప్రమాదములనుండి ఈ మంత్రముయొక్క శక్తి కాపాడగలదు. పెక్కు వ్యాధులున్న ఈ మంత్రజపమువలన తొలగిపోగలవు.

ఇది మోక్షమంత్రముకూడను, ఇది పరమశివుని మంత్రము. దీర్ఘాయువును, శాంతిని, ఐశ్వర్యమును, ఆరోగ్యమునే కాక మోక్షమునుగూడ ఇది ప్రసాదించగలదు. ప్రతి వారు తమతమ జన్మదినమందును, తదితరదినములందును దీనిని అర్థసహితముగ బాగుగ జపించవలయును. దానిచే అనిర్వచనీయమగు పరమలాభమును వారు పొందగలరు.

---



# వేదఘోష

1\. జన్మాన్తర శతాభ్యస్తా మిథ్యా సంసారవాసనా
సా చిరాభ్యాసయోగేన వినా నక్షీయతే క్వచిత్.
(ముక్తికోపనిషత్తు)

ఈ ప్రపంచమును గూర్చిన సంస్కారము (వాసన) ఇప్పటిది కాదు. ఎన్నియో వందలకొలది పూర్వజన్మలయందు బాగుగ అభ్యసింపబడియున్నది. ఈ నామరూపాత్మకమగు జగత్తు వాస్తవముగ అసత్యమైయున్నప్పటికిని బహుకాలము అది సత్యమను భావన రూఢిపడి యుండుటవలన సత్యముగా తోచుచున్నది. కావున జగత్తు అనిత్యము అని చిరకాలము భావన చేయుచు రాగా అభ్యాసవశముచే ప్రపంచ సత్యత్వ వాసన క్షయించి పోగలదు. ఆ ప్రకారముగ అభ్యాసము చేయకున్నచో బహుజన్మార్జితమగు ఆ ప్రపంచ వాసన జీవున కెన్నటికిని తొలగనేరదు.

2, దేహాభిమానే గలితే విజ్ఞాతే పరమాత్మని
యత్ర యత్ర మనోయాతి తత్ర తత్ర పరామృతమ్.
(సరస్వతీ రహస్యోపనిషత్)

దేహాభిమానము నశింప, పరమాత్మ తెలియబడ ఇక మనస్సు యెక్కడెక్కడ వాలునో అక్కడక్కడ సాక్షాత్

అమృతస్వరూపమగు పరమాత్మయే గోచరించుచుండును. తాను పంచభూతాత్మకమగు దేహము కాదు. సచ్చిదానందమగు ఆత్మయే అని ఎపుడు జీవుడు అనుభూతము చేసికొనునో అత్తఱి సర్వత్ర పరమాత్మయొక్క సాన్నిధ్యమే అతనికి అనుభవమునకు వచ్చుచుండును. కాబట్టి అట్టి జీవన్ముక్తునకు మనస్సు యెక్కడ వాలునో అక్కడ అమరస్వరూపమగు పరమాత్మయే అనుభూతమగుచుండును.

3. సలిలే సైన్ధవం యద్వత్సామ్యం భవతి యోగతః
తథాత్మ మనసోరైక్యం సమాధిరభిధీయతే.

(సౌభాగ్యలక్ష్మ్యుపనిషత్)

నీటియందు ఉప్పు పడినచో ఆ ఉప్పు నీటిలో కలిసిపోవుచున్నది. నీటి రూపమే అగుచున్నది. అట్లే మనస్సు ఆత్మయందు లయించి ఆత్మరూపమే యగుట ఏది కలదో అదియే సమాధి స్థితి అని చెప్పబడుచున్నది. నది తన పుట్టిల్లు అగు సముద్రమును జేరి సముద్రరూపమే యగుచున్నది అట్లా మనస్సు తాను ఏ పరమాత్మ నుండి ఆవిర్భవించినదో ఆ పరమాత్మను జేరి అందు లయించి ఆ పరమాత్మతో ఏకమైపోవుచున్నది. ఆత్మ, మనస్సులయొక్క అట్టి ఐక్యమే తురీయ స్థితి. లేక సమాధి స్థితి లేక కైవల్యస్థితి అని పేర్కొనబడుచున్నది.



4. యదా సర్వే ప్రముచ్యన్తే కామాయేఽస్య హృదిస్థితాః
అథ మర్త్యోఽమృతో భవత్యత్ర బ్రహ్మ సమశ్నుతే.

(శాట్యాయనీయోపనిషత్)

ఎపుడు మనుజుడు తన హృదయమందలి కోరికలన్నిటిని లెస్సగ విడిచిపెట్టునో, అపుడిచటనే అతడు మోక్షమును పొందివేయుచున్నాడు. ఇచటనే అతడు బ్రహ్మమును బడయుచున్నాడు. బ్రహ్మము మరణరహితమైనది. శాశ్వతమైనది. అట్టి అమృతరూప పరబ్రహ్మమును జీవుడే ప్రకారము పొందగలడు? తన యందలి కోరికలన్నిటిని పరిపూర్ణముగా త్యజించివేయుటచే. కావున ముముక్షువగువాడు తన చిత్తమును బాగుగ పరిశోధించి వివేక, వైరాగ్యముల సహాయముచే కోరికలను నిశ్శేషముగా పరిత్యజించవలెను. ఏ క్షణమున జీవుడీ ప్రకారముగ నొనర్చునో ఆ క్షణముననే అచ్చోటనే అతడు బంధవిముక్తుడై అమృతస్వరూపమగు పరబ్రహ్మమును పొందుచున్నాడు. అదియే కైవల్యస్థితి.

# కృష్ణార్పణం

రత్నాకరస్తవ గృహం గృహిణీ చ పద్మా
కిం దేయమస్తి భవతే జగదీశ్వరాయ
అభీరవామనయనాహృతమానసాయ
దత్తం మనో యదుపతే కృపయా గృహాణ.

యదునాథా! కృష్ణా! నేను నీ కేమి సమర్పింతును? నీకు యివ్వదగిన వస్తువు నాయొద్ద ఏమి కలదు? నీ ఇల్లు రత్నములకు నిలయమైన సముద్రము. (నివాసము క్షీర సాగరము). నీ భార్య (సంపదలకు నిలయమైన) లక్ష్మి జగత్తునకంతటికిని నీవు ఈశ్వరుడవు (ప్రభుడవు). అయినను నీ మనస్సును గోపికా స్త్రీలు అపహరించియున్నారు కాబట్టి ఆ మనస్సులేని కొఱతను తీర్చుటకై నా మనస్సును నీకు సమర్పించుచున్నాను. దయతో స్వీకరింపుము.

(భక్తుడు తన చిత్తమును భగవంతునకు నివేదనచేయుచున్నాడను విషయము ఇచట చమత్కారముగ వర్ణింపబడినది. సర్వేశ్వరునకు సమర్పింపదగిన వస్తువులన్నిటిలోను మనస్సే ప్రధానమైనది. తన మనస్సును తన హృదయమును ఆ పరాత్పరుని పాదారవిందములందు సమర్పించగలవాడు ధన్యుడు, కృతకృత్యుడు. ఇంతకు మించి ఈ ప్రపంచమున జీవుడు చేయనగినది ఏదియునులేదు. హృదయసమర్పణమే గొప్ప సమర్పణ మనస్త్యాగము గొప్ప త్యాగము.)


# శ్రీ శుకబ్రహ్మాశ్రమ గ్రంథములు

## 1. గీతా మకరందము

(రచయిత: శ్రీ విద్యాప్రకాశానందగిరి స్వాములవారు)

రాయల్ సైజు 1100 పేజీలు గల మహాగ్రంథము

ఇందు శ్రీ భగవద్గీత మూలశ్లోకములు, ప్రతి శ్లోకమునకు అవతారిక, ప్రతిపదార్థము, తాత్పర్యము, వ్యాఖ్యానము ప్రశ్నోత్తరములు కలవు. ఇంకను గీతను గూర్చిన అనేక వివరములు గ్రంథాదియందు పొందుపఱుపబడినవి. ఇవిగాక గీతాతత్త్వమును సుబోధకమొనర్పగల దాదాపు నూఱు పేజీలు గల గొప్ప ఉపోద్ఘాతమున్ను ప్రారంభమున గలదు గీతాభిలాషులకు చాల ఆవశ్యకమైన గ్రంథము.

పూర్తి క్యాలికో బైండు — వెల : రు. 40-00

## 2. GITAMAKARANDA

(In English)

Price Rs. 40 - 00